తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM ఖమ్మం : fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

30-1-2024 మంగళవారం సంపుటి : 29 సంచిక : 360, పేజీలు : 8+16 వెల : 6.50






**SHOWROOMS: TELANGANA: KHAMMAM:** RENAULT Khammam Mob: +91 8527234093. **SATHUPALLY:** RENAULT Sathupally Mob: +91 8130499615. **KOTHAGUDEM:** RENAULT Kothagudem Mob: +91 7428439271. **MAHABUBABAD:** RENAULT Mahabubabad Mob: +91 9311341235.



అయోధ్యలో బాల రాముని దర్శనం కోసం తల్లిదండ్రులను కావడిపై మోసుకెళ్తున్న కుమారులు

# పిటిషన్లలో కులం, మతం ఇక ఆపండి

>> ఉంది. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ హిమాకోహ్లీ, జస్టిస్ అహ్సనుద్దీన్ అమ్మద్ డివిజన్ బెంచ్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. ఒక వైవాహిక వివాదానికి సంబంధించిన కేసును రాజస్థాన్ ఫ్యామిలీ కోర్టు నుంచి పంజాబ్ కోర్టుకు బదిలీ చేయాలని బాధిత మహిళ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారిస్తున్న సందర్భంగా పిటిషనర్, ప్రతివాది పేర్లతో పాటు వారి కులం, మతం వివరాలను ప్రస్తావించడం జస్టిస్ హిమాకోహ్లీ గమనించారు. తన అభ్యంతరాన్ని ధర్మాసనంలో ఉన్న మరో న్యాయమూర్తి జస్టిస్ అహ్సనుద్దీన్ అమ్మద్ దృష్టికి తెచ్చారు. ఇద్దరు న్యాయమూర్తులు ఏకీభవించి పిటిషన్లలో కులం, మతం పేర్లు ఎందుకు ప్రస్తావించారో చెప్పాలని పిటిషనర్ తరపు న్యాయవాదిని ప్రశ్నించారు. రిజిస్ట్రీ పరంగా ఇబ్బందులు ఎదురవుతాయని భావించి ఉన్నది ఉన్నట్లుగానే రాశామని తెలిపారు. దీంతో ఆగ్రహానికి గురైన ధర్మాసనం ఇకపై పిటిషన్లు, సూట్లు ఇతర కేసుల్లో కులాలు, మతాలకు సంబంధించిన పేర్లను రాయవద్దని సూచించింది. అంతేగాక అన్ని రాష్ట్రాల హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్స్‌కు ఆదేశాలు జారీ చేయాలని సుప్రీంకోర్టు రిజిస్ట్రీని ఆదేశించింది.

# పిసిసికి అందిన 'అర్హుల' జాబితా

>> నాయకులు టికెట్లకోసం ఆశిస్తుండటంతో వారి పేర్లు కూడా పంపారు. నల్లగొండ నియోజకవర్గంకు జానారెడ్డి కుమారుడిపేరుతోపాటు ముగ్గురు బొత్సాపేకుల పేర్లుకూడా పంపాయని తెలిసింది. భువనగిరి నియోజకవర్గంలో టికెట్లు ఆశించే రేవంత్‌రెడ్డి అనుచరులు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అనుచరుల జాబితాను టిపిసిసి ఎన్నికల కమిటీకి పంపారు. ఉదయ్‌పూర్ డిక్లరేషన్‌కు అనుగుణంగా పార్లమెంట్‌కు రెండేసి అసెంబ్లీ టికెట్లు ఇవ్వని కారణంగా ఈ సారి జనరల్ స్థానాలలో బీసీలకు అత్యధిక సీట్లు లేదా కనీసం సగం సీట్లైయినా ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీలో వెనుకబడిన తరగతులవారు గొంతు పెంచుతున్నారు. జనరల్ కేటగిరీ లోక్‌సభాస్థానం నుంచి టికెట్టు ఆశించే వారి సంఖ్య సగటున ఐదుగురు వున్నారు. అయితే ఇందులో ప్రతి నియోజకవర్గంలో సగటున ఒక బీసి అభ్యర్థి టికెట్టు ఆశించడం గమనార్హం. మంగళవారం ప్రదేశ్ ఎన్నికల కమిటీ ఆ జాబితాతో సమావేశమై అఖిల భారత కాంగ్రెస్ కమిటీకి జాబితాను నివేదిస్తుంది. లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటన మార్చి రెండో వారంలోగా వెలువడే అవకాశాలు వుండటంతో అఖిల భారత కాంగ్రెస్ గెలుపు గుర్రాలను బరిలో నిలిపేందుకు కసరత్తును ప్రారంభించింది. లోక్‌సభ షెడ్యూల్ ఒకవేళ ఫిబ్రవరి నెలలో వచ్చినా సిద్ధంగా ఉండేలా సిఎం జాబితాను సిద్ధం చేసుకుంటున్నారు. డిసిసి పంపిన జాబితాలోని పేర్లపై కూడా సర్వే చేయించాలని జాబితాను నిర్ణయించింది. సామాజిక సమీకరణాలు దృష్టిలో పెట్టుకొని జాబితాను రూపొందించాలని సీనియర్ నాయకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## గృహ నిర్మాణంపై సిఎం రేవంత్ సమీక్ష

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి29:** గృహ నిర్మాణ శాఖపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం సాయంత్రం సమీక్ష చేశారు. రెవెన్యూ,హౌజింగ్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఈ సమీక్షకు హాజరయ్యారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రాజ్యసభ బరిలో సోనియా?

## తెలంగాణ కాంగ్రెస్ కీలక నిర్ణయం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 29:** రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన వేళ కాంగ్రెస్ పెద్దలు కీలక నిర్ణయాలు తీసుకోవాలని భావిస్తున్నారు. తెలంగాణ నుంచి సోనియాగాంధీకి రాజ్యసభ సీటు ప్రతిపాదన చేయబోతున్నట్లు సమాచారం. లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సోనియా విముఖ చూపిస్తే రాజ్యసభ సీటు ఇవ్వాలని భావిస్తున్నారు. ప్రస్తుతం తెలంగాణలో ఖాళీ కాబోతున్న మూడు రాజ్యసభ స్థానాల్లో కాంగ్రెస్‌కు రెండు, బీఆర్ఎస్‌కు ఒక స్థానం వచ్చే అవకాశం ఉంది. ఒకవేళ క్రాస్ ఓటింగ్ పెరిగితే కాంగ్రెస్‌కు మూడు సీట్లు కూడా కాంగ్రెస్‌కే దక్కవచ్చని అంచనా వేస్తున్నారు. ఇటీవల పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సిఎం రేవంత్‌రెడ్డిని కలవడంతో ఈ అనుమానాలు వస్తున్నాయి. ప్రస్తుతం ఉన్న సీట్ల ప్రకారం కాంగ్రెస్‌కు వచ్చే రెండు స్థానాల్లో ఏఐసిసికి ఒకటి, రాష్ట్ర నేతలకు మరోస్థానం వచ్చే అవకాశం ఉంది.ఏఐసిసి కోటాలో సోనియాగాంధీకి తెలంగాణ నుంచి రాజ్యసభ సీటు ఇవ్వాలని రాష్ట్ర కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు. రెండో సీటు కోసం భారీగా ఆశావహులు ప్రయత్నిస్తున్నారు. చిన్నారెడ్డి,రేణుకా చౌదరి,వంశీచంద్‌రెడ్డి పేర్లు రేసులో ఉన్నాయి. అయితే తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీకి ప్రత్యేక గుర్తింపు ఇవ్వాలనే యోచనలో కాంగ్రెస్ ఉంది. ఫిబ్రవరి 27 రాజ్యసభ ఎన్నికలు జరగనున్నాయి. అదే రోజున ఫలితాలు వెల్లడిస్తారు. రాజ్యసభ ఎన్నికలకు సంబంధించి అభ్యర్థుల పేర్లపై కాంగ్రెస్‌లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీని తెలంగాణ దేవతలాగా కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. ఈ క్రమంలో కచ్చితంగా తెలంగాణ నుంచి సోనియాగాంధీకి ప్రాతినిధ్యం ఉండాలని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు. అందులో భాగంగానే ఖమ్మం లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేయించాలని ఇప్పటికే కాంగ్రెస్ పొలిటికల్ ఎఫైర్స్ కమిటీలో కూడా ఏకగ్రీవ తీర్మానం చేశారు. అయితే ఆరోగ్య పరిస్థితుల కారణంగా ఒకవేళ ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయలేకపోతే కనుక కచ్చితంగా రాజ్యసభ ఎన్నికల్లో సోనియా గాంధీ పేరును తెలంగాణ నుంచి ప్రతిపాదించాలని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు.

# ఫిబ్రవరి 27న పోలింగ్

>> నామినేషన్‌పత్రాల ఉపసం హరణకు ఫిబ్రవరి 20వ తేదీని చివరితేదీ అని పేర్కొంది. చివరికి వచ్చేనెల 27వ తేదీ పోలింగ్ జరుగుతుంది. ఆరోజు ఉదయం తొమ్మిది గంటలనుంచి సాయంత్రం నాలుగు గంటలవరకూ జరుగుతుంది. ఓటింగ్ పూర్తయిన వెంటనే అదేరోజు లెక్కింపు పూర్తిచేసి ఫలితాలు వెల్లడిస్తారు. ఇక ఈఎన్నికలు జరగనున్న రాష్ట్రా ల్లో ఎకునకవస్థానాలున్న రాష్ట్రంగా పదిస్థానాలతో ఉత్తరప్రదేవ్ తొలిస్థానంలో ఉంది. బీహార్‌లో ఆరు,మహారాష్ట్రలో ఆరు, పశ్చిమబెంగాల్‌లో ఐదు,మధ్యప్రదేశ్ ఐదు, గుజరాత్ నాలుగు, కర్ణాటక నాలుగు ఒడిశామూడు, రాజస్థాన్ మూడు, తెలంగాణ మూడు, ఎపిలోమూడుస్థానాలకు ఎన్నికలు నిర్వహిస్తారు. హర్యానా, ఛత్తీస్‌గఢ్, హిమాచల్‌ప్రదేశ్ ఉత్తరాఖండ్‌లో ఒక్కోరాజ్యసభ స్థానానికి పోలింగ్ జరగనుంది. దేశవ్యాప్తంగా 15 రాష్ట్రాలకు చెందిన 56 మంది రాజ్యసభ సభ్యుల పదవీకాలం ఏప్రిల్ 2వ తేదీతో ముగుస్తుంది. వీటిని భర్తీచేసేందుకే ఇపుడు ఎన్నికలు నిర్వహిస్తున్నారు.తెలుగురాష్ట్రాల్లో వద్దిరాజు రవిచంద్ర, బడుగుల లింగయ్య యాదవ్, జోగినపల్లి సంతోష్‌ల పదవీకాలం ముగుస్తుంది. ఎపినుంచి సీఎం రమేష్, కనకమేడల రవీంద్రకుమార్, వేమిరెడినడప్రభాకర్‌రెడ్డిలపదవీకాలం ముగియనుంది. దీనితో ఆయా స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు.

**కాంగ్రెస్, బీఆర్ఎస్‌లలో మొదలైన రాజకీయ వేడి...**

కాగా తెలంగాణలో రాజ్యసభఎన్నికల వేళ రాజకీయం రసకందాయంలో పడనున్నది. ఏకగ్రీవాలకు ఎటువంటి అవకాశాలు లేకపోవడంతో ఇప్పటినుంచే రాజకీయ వేడి మొదలైంది. పోటీ అనివార్యం కావడంతో అసెంబ్లీలో పార్టీల బలాబలాల ఆధారంగా హీట్ పెరుగుతోంది. ఈ ఎన్నికల్లో ఎంఐఎం, బీజేపీలు కీలకంగా మారే అవకాశాలున్నాయి. ఒక్కో అభ్యర్థి గెలుపుకు దాదాపు 40మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం కానుంది. అయితే శాసనసభలో కాంగ్రెస్‌కు మిత్రపక్షంతో కలిపి 65 మంది సభ్యులున్నారు. బీఆర్ఎస్‌కు 39, బీజేపీకి 8, ఎంఐఎంకు 7 మంది సభ్యులున్నారు. బీఆర్ఎస్ ఒక సభ్యుడు గెలవాలంటే తమతోపాటు ఇంకో సభ్యుడి ఓటు అవసరం. ఎంఐఎంపై వారికి ఆశలున్నాయి. కాంగ్రెస్ రెండు స్థానాల్లో గెలుపొందాలంటే ప్రస్తుత 65 సభ్యుల బలానికి తోడు బరో 15 మంది సభ్యుల మద్దతు అవసరం కానుంది. ఈ సమయంలో కాంగ్రెస్‌కు బీజేపీ, ఎంఐఎం మద్దతుపై ఉత్కంఠ నెలకొంది. ఒకవేళ ఎంఐఎం 7గురు సభ్యులు మద్దతిచ్చినా 72మందే కానున్నారు. దీంతో అనేక అంచనాలు, ఉత్కంఠ నెలకొంటోంది.

**సీఎం రేవంత్‌రెడ్డితో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల భేటీ వెనక రహస్యమిదేనా...**

బీఆర్ఎస్‌కు చెందిన సభ్యులు కొందరు వరుసగా సీఎం రేవంత్‌రెడ్డిని కలుస్తుండటం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఇది తాజా పరిణామాల నేపథ్యంలో రాజకీయ చర్చకు దారితీస్తోంది. అయితే ఎమ్మెల్యేలు తాము కాంగ్రెస్‌లో చేరేది లేదని తెగేసి చెప్పారు. కానీ క్రాస్ ఓటింగ్‌కు అవకాశాలు లేకపోలేదని బీఆర్ఎస్ ఆందోళనలో ఉన్నట్లు తాజా పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. దీంతో కాంగ్రెస్ రెండో ప్రాధాన్యతా ఓటుతో బైటపడొచ్చని చెబుతున్నారు. కాగా రాష్ట్రంలో ఖాళీ అవుతున్న మూడు రాజ్యసభ సీట్లకు హేమాహేమీలు పోటీ పడుతున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌నుంచి సీనియర్లు పలువరు ఆయా పార్టీల పెద్దలతో సంప్రదదింపులు ప్రారంభించారు. కాంగ్రెస్ నుంచి సీనియర్ నేతలు జానారెడ్డి, చివంరి నిమిషంలో టికెట్ చేజారిన మాజజీ మంత్రి చిన్నారెడ్డిల పేర్లు ప్రముఖంగా వినిపిస్తుండగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందదిన మాజజీ ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి కూడా ఆశిస్తున్నారు. ఆయనకు కల్వకుర్తి టికెట్‌ను అధిష్టానం కేటటాయించలేదు. దీంతో రాజ్యసభ ఇవ్వాలని ఆయన కోరుతున్నారు. అంతేకాకుండా వీరితోపాటు ఖమ్మం జిల్లాకు చెందదిన సీనియర్ నేత రేణుకాచౌదరి కూడా రాజ్యసభ సీటుకు పట్టుపడుతున్నారని సమాచారం. ఎల్బీనగర్‌నుంచి పోటీచేసి ఓటమిపాలైన మధుయాష్కీగౌడ్, బీసీ కోటాలో వీహెచ్, అద్దంకి దయాకర్ తదితరులు రేసులో ఉన్నారు. ఇక బీఆర్ఎస్ నుంచి మాజీ మంత్రులు నిరంజన్‌రెడి, ఎర్రబెల్లి దయాకర్ రావు, రాజయ్యలు పోటీ పడుతుం డగా కవితకు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని విశ్లేషిస్తున్నారు.

# సాగునీటి పథకాలు వడివడిగా పూర్తి

>> జి. మధుసుధన్‌రెడ్డి , పరిణికరెడ్డి ,ఏఐసిసి కార్యదర్శి మాజీ వంశీచంద్‌రెడ్డిలతో మంత్రి సమావేశమైనారు. ఈ సందర్భగా పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులపై వారు మంత్రికి వివరించారు. నారాయణపూర్-కొండగల్ ఎత్తిపోతల పథకం ప్రాధాన్యత క్రమంలో తీసుకొని నిర్మించాలని వారు కోరారు. ఈ సందర్భగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ 2012 ఫిబ్రరిలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రలో 133.86కోట్ల రూపాయలతో నారాయణపేట-కొండగల్ లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణంకు పరిపాలన పరమైన మంజూరు లభించందని గుర్తుచేశారు. రెండు దశలలో నిర్మాణం చేసి మూడు నియోజకవర్గాలకు తాగుసాగు నీటి అవసరాలు తీర్చాలనే సంకల్పంతో ఉన్న ఈ ప్రాజెక్టును దశాబ్దకాలం నిర్లక్ష్యం చేశారని ఆవేదన చెందారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2014మే 23న మక్తల్,నారాయణపేట, కొడంగల్ నియోజకవర్గాలకు నీటి వసతి కల్పించేందుకు డిటేల్డ్ ప్రాజెక్టు రిపోర్టు తయారీ కోసం జివో 69 జారీ చేశారు. అయినా కూడా వాటిని గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంతో ఇప్పటికి అక్కడ దుర్భిక్షపరిస్థితులు ఉన్నాయి అని ఆయన అన్నారు. పాలమూరు రంగారెడ్డి జిల్లాలో కొత్త ఆయకట్టు తీసుకొని వచ్చేలా తర్వలోనే సాగునీటి ఇంజనీర్లతో సమావేశమై ఆయా ప్రాజెక్టులను ప్రాధాన్యతకు అనుగుణంగా పూర్తి చేస్తామని తెలిపారు. సంగంబండకు రూ.9 కోట్లు మంజూరు చేయాలేనే ప్రతిపాదనను ఆయన సమ్మతించారు. కోయల్‌సాగర్ పెండింగ్ పనులు తర్వలో పూర్తి చేస్తామని తెలిపారు. సంగంబండ పునరావసప్యాకేజిలు త్వరలోనే మంజూరు చేద్దామని తెలిపారు.పది గ్రామాలకు లబ్ది కలుగుతుందని తెలిపారు.దేవరకద్ర ఎమ్మెల్యే ప్రతిపాదన అత్యవసరమైనదని ఆయన అభిప్రాయపడ్డారు.పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తే భారీ ఆయకట్టును సృష్టించవచ్చని ఆయన తెలిపారు.

# ఇక డిజిటల్ హెల్త్‌కార్డులు

>> మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ ఏర్పాటు చేసేందుకు పరిశీలన జరపాలని అధికారులకు సీఎం సూచించారు. బీబీనగర్ ఎయిమ్స్‌లో పూర్తిస్థాయిలో వైద్యసేవలు అందుబాటులోకి తీసుకురావాలని సీఎం ఆదేశించారు. దాంతో ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల ప్రజలకు ప్రయోగజనం కలుగుతుందన్నారు. ఎయిమ్స్‌లో పూర్తిస్థాయి వైద్య సేవల కోసం అవసరమైతే తానే స్వకంగా కేంద్రమంత్రిని కలిసి వివరిస్తానని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు స్పష్టం చేశారు. ఉస్మానియా మెడికల్ కాలేజీకి సంబంధించి ఉస్మానియా హెరిటేజ్ భవనానికి సంబంధించి కోర్టులో ఉన్నందున.. కోర్టు సూచనల మేరకు ఎలా ముందుకు వెళ్లాలో నిర్ణయం తీసుకుందామని సీఎం అన్నారు. మెడికల్ కాలేజీలతో అనుసంధానంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రుల్లో హౌస్‌కీపింగ్ మెయింటెనెన్స్ నిర్వహణ బాధ్యతలను పెద్ద ఫార్మా కంపెనీలు, తమ సీఎస్ఆర్ నిధులను ఉపయోగించి హౌస్‌కీపింగ్ సేవలను మెరుగుపర్చాలన్నారు. ఉస్మానియా, గాంధీ ఆసుపత్రుల్లో ఏదో ఒక ఆసుపత్రిలో దీనిని పైల్ ప్రాజెక్టుగా ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ అమలుతీరు, నిధులకు సంబంధించి సీఎం అధికారులతో చర్చించారు. ప్రతినెలా ప్రభుత్వ ఆసుపత్రులకు ఆరోగ్యశ్రీ బిల్లులను ప్రతి 3 నెలలకు ఒకసారి విడుదల చేసలా ఒప్పందం కుదుర్చుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలతో అనుసంధానంగా ఉన్న టీచింగ్ హాస్పిటల్స్, ప్రభుత్వ హాస్పిటల్స్‌కి పెండింగ్‌లో ఉన్న రూ. 270 కోట్ల ఆరోగ్యశ్రీ బిల్లులు వెంటనే విడుదల చేయాలన్నారు. జూనియర్ డాక్టర్స్, ఆశ వర్కర్స్, స్టాఫ్ నర్సుల జీతాలు ప్రతి నెలా క్రమంతప్పకుండా అందించేలా చూడాలని సీఎం అధికారులను ఆదేశించారు. 108, 102 సేవల పనితీరును ముఖ్యమంత్రి ఆరా తీశారు. మెరుగైన సేవలు అందించేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

# జిల్లాల పునరేకీకరణకు కమిషన్

>> 3నుంచి 4 లక్షల జనాభా ఉంటే మరో జిల్లాలో కోటికినపైగా జనాభా ఉంది. హైదరాబాద్ జిల్లాలో 15 నియోజకవర్గాలుంటే ఇంకొన్నిచోట్ల ఒకటిరెండే ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి రెండోవారంలో ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశాలలో మరోసారి జిల్లాల డీలిమిటేషన్ కోసం రిటైర్డ్ హైకోర్టు జడ్జి లేదంటే సుప్రీంకోర్టు జడ్జి, రెవెన్యూ శాఖలోని రిటైర్డ్ అధికారులతో కమిషన్ వేయాలని నిర్ణయించారు. మండలాలు, రెవెన్యూ డివిజన్లు, జిల్లాల విభజనపై కమిషన్‌ను ప్రకటించేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఈ కమిషన్ 119 నియోజకవర్గాలలో పర్యటించి అక్కడి క్షేత్రస్థాయి పరిస్థితులు, సమస్యలు, ఇబ్బందులను గుర్తించి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్నది.

## ఉద్యోగం నుంచి శివబాలకృష్ణ తొలగింపు?

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి29:** అక్రమాస్తుల కేసులో రిమాండ్‌లో ఉన్న హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ(హెచ్ఎండిఏ) మాజీ డైరెక్టర్ శివ బాలకృష్ణను సర్వీసు నుంచి తొలగించే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. శివ బాలకృష్ణను సర్వీస్ నుంచి తొలగించే అంశంపై మున్సిపల్ అధికారులు న్యాయపరమైన సలహాలు తీసుకుంటున్నట్లు సమాచారం.



సోమవారం బీహార్‌లోని కిషన్‌గంజ్‌లో కొనసాగిన రాహుల్ భారత్ న్యాయ్ యాత్ర దృశ్యం

## వారం - వర్జ్యం

తేది : 30-01-2024,మంగళవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
చవితి ఉ.8.55, ఉత్తర రా.08.05
వ.ఉ.07.33-09.21, దు.ఉ.9.04-9.49
2) రా.10.41-11.26, శ్రావణ కార్తె
శుభసమయం ఉ.7.30-8.10
రాహుకాలం-మ.3.00-4.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** వృత్తి, ఉద్యోగ వ్యాపారములలో గల సమస్యలు కొంతవరకు పరిష్కారమవుతాయి.

**వృషభం :** శత్రువులను బాధించడానికి పరోక్షంగా మీ పరపతిని ఉపయోగిస్తారు.

**మిథునం :** సెల్ఫ్‌డ్రైవింగ్‌కు దూరంగా ఉండడం చెప్పదగినది. ధనం అధికంగా ఖర్చు చేస్తారు.

**కర్కాటకం :** స్నేహితుల లోపాలను సరిదిద్దుతారు. వ్యక్తిగత విషయాలకు ప్రాముఖ్యతనిస్తారు.

**సింహం :** కుటుంబ అవసరాలను దృష్టిలో ఉంచుకొని కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

**కన్య :** అధికంగా లాభం వచ్చే స్వల్పకాలిక వ్యాపారాలలో ధనాన్ని మదుపు చేస్తారు. రుణాలు చేస్తారు

**తుల :** అనుకూలమైన వాతావరణం నూతనోత్సాహాన్ని ఇస్తుంది. సంఘ సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు.

**వృశ్చికం :** కుటుంబంలో ఐకమత్యత మానసిక ప్రశాంతతను ఇస్తుంది. శుభకార్యాల ప్రస్తావన వుంటుంది.

**ధనుస్సు :** యోగాభ్యాసం ప్రకృతి వైద్యం ప్రత్యేకంగా ఆకర్షిస్తాయి. వ్యాపారంలో లాభాలు పొందుతారు.

**మకరం :** వ్యాపారంలో రొటేషన్ లాభాలు బాగుంటాయి. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**కుంభం :** ప్రజాసంబంధాలను బలపరచుకోవడానికి మరింత శ్రమిస్తారు. వస్తు లాభాలు.

**మీనం :** బంధువుల ద్వారా ధన, ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. దైవదర్శనం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కో౦. హైదరాబాద్

# ఎన్నికలకు సిద్ధంకండి

>> అనుభవాలను ఉపయోగించుకోవాలని సూచించారు. పొరపాట్లు లేకుండా ఎన్నికల నిర్వహణలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. డేటా ఎంట్రీ, స్ట్రాంగ్‌రూమ్‌లనుండి ఈవీఎంలు, వీవీప్యాట్ల తరలింపు, ఎన్నికలు పూర్తయిన తర్వాత వాటిని భద్రపర్చడం, ఎంసిసి రిపోర్టింగ్, వెబ్‌కాస్టింగ్ వంటి అంశాల్లో శిక్షణకు ప్రత్యేక శ్రద్ద వహించాలన్నారు. ఎన్నికల నిర్వహణ విజయవంతంలో కీలక పాత్ర పోషించేది క్షేత్రస్థాయి సిబ్బందేనని, కిందిస్థాయిలో సబార్డినేట్ సిబ్బందిని అన్ని రకాలుగా సన్నద్ధం చేయాలని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల సక్రమ నిర్వహణకు, ప్రతీ పనిని సజావుగా గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అదనపు సీఈవో, జాయింట్ సీఈవోలు కూడా తమ సలహాలు, సూచనలు ట్రైనర్లకు అందించారు. రాష్ట్రవ్యాప్తంగా కోట్లాదిమంది ఓటర్లతో అతి పెద్ద ఎన్నికల నిర్వహణకు ముందుగా శారీరకంగా, మానసికంగా సంసిద్దులై ఉండాలన్నారు. విధినిర్వహణలో ఎవరికివారు తమ ప్రాముఖ్యత తెలుసుకొని మెసులుకోవాలన్నారు.

# ఎసిబి పిటిషన్

>> ఎసిబి అధికారులు నాంపల్లి ఎసిబి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. గత బుధవారం నాడు ఆదాయానికి మించి ఆస్తులు కలిగిన కే సులో శివబాలకృష్ణను ఎసిబి అధికా రులు 22 గంటల పాటు విచారించిన తరువాత అరెస్టు చేయడం తెలిసిందే. అనంతరం ఆయనను రిమాండుకు తరలించడం విదితమే. ఈ కేసులో శివబాలకృష్ణ తమ విచారణకు సహకరించనందున కస్టడీకి ఇవ్వాలని కోర్టును కోరతామని ఇంతకు ముందే చెప్పిన ఎసిబి అధికారులు ఇందుకు అనుగుణంగా సోమవారం ఉదయం నాంపల్లిలోని ఎసిబి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా శివబాలకృష్ణ అక్రమాలతో పాటు అతను సంపాదించిన అక్రమాస్తులకు సంబంధించిన వివరాలు, అతని ఇంట్లో, బంధువులు, సన్నిహితుల ఇంట్లో పట్టుబడ్డ నగదు, నగలు, స్థిర,చరాస్తుల వివరాలను ఎసిబి అధికారులు కోర్టుకు సమర్పించారు. ఈ కేసులో అనేక విషయాలు వెలుగు చూడాల్సి వుందని, ఈ క్రమంలో శివబాలకృష్ణను కనీసం పది రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని ఎసిబి అధికారులు న్యాయమూర్తిని కోరారు. ఎసిబి పిటిషన్‌ను కోర్టు విచారణకు స్వీకరించి, విచారణను వాయిదా వేసింది.

మరోవైపు తనను ఎసిబి అధికారులు అన్యాయంగా అరెస్టు చేశారని, తనకు వెంటనే బెయిల్ మంజూరు చేయాలని శివబాలకృష్ణ తన న్యాయవాది ద్వారా ఎసిబి కోర్టు లో మరో పిటిషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా శివబాలకృష్ణ తరపు న్యాయవాది తన వాదనలను వినిపిస్తూ తన క్లయింట్ వద్ద లభించిన ఆస్తులన్నీ సక్రమ మార్గ ంలో సంపాదించినవేనని తెలిపారు. దీనికి సంబంధించి అన్ని లెక్కలు వున్నాయని, ఇందులో ఎలాంటి తేడాలు లేవని, అయితే ఎసిబి అధికారులు కావాలనే దీనిపై రాద్ధాంతం చేస్తున్నారని న్యాయవాది తెలిపారు. బాలకృష్ణ ప్రతీయేటా ఆదాయపుపన్ను చెల్లిస్తున్నారని, ఆస్తులకు సంబంధించి అన్ని వివరాలు ప్రభుత్వానికి తెలుసునని న్యాయవాది కోర్టుకు విన్నవించారు. ఈ పిటిషన్‌పైనా కోర్టువిచారణను వాయిదా వేసింది.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:29/01/24

DAY - SINGAM SERIES Dr No:224
1st Prize Rs.100000/- 195949
2nd Prize Rs.7000/- 87402
3rd Prize Rs.3500/-
07569 22269 48900 50155 50514
66134 68952 72403 75868 96348
4th Prize Rs.200/-
1441 1991 2231 4287 4562 6508 7476
7963 8145 9627
5th Prize Rs.100/-
0057 1478 3410 4601 4979 5016 7083
7929 8804 9581
6th Prize Rs.50/-
0137 2013 3753 4743 6062 7247 8754
0219 2146 3805 4758 6240 7378 8906
0258 2176 3828 4847 6283 7501 9087
0303 2322 3839 4894 6287 7568 9227
0434 2608 3896 4951 6463 7675 9360
0620 2689 3898 5008 6529 7734 9453
0686 3055 3992 5012 6562 7924 9800
0737 3086 4024 5091 6578 7975 9832
0772 3259 4057 5631 6635 8030 9883
1044 3382 4089 5641 6642 8111 9930
1381 3393 4307 5732 6729 8170
1412 3442 4407 5747 6773 8255
1512 3516 4484 5792 6857 8291
1633 3625 4552 5997 7161 8437
1750 3678 4663 6055 7183 8688

DAY - KUIL SERIES Dr No:224
1st Prize Rs.100000/- 568128
2nd Prize Rs.7000/- 22567
3rd Prize Rs.3500/-
07075 08486 13058 17597 34910
44835 46839 63524 73233 79805
4th Prize Rs.200/-
0130 2436 5072 5244 5690 7094 7726
8822 9058 9522
5th Prize Rs.100/-
0075 0771 3102 3106 4031 6062 6495
8082 8774 9525
6th Prize Rs.50/-
0026 1505 2419 3731 5889 7235 8689
0061 1644 2468 3784 6045 7439 8864
0173 1704 2478 3977 6063 7519 9238
0248 1710 2493 4222 6168 7525 9359
0366 1799 2520 4357 6227 7562 9479
0585 1801 2529 4506 6292 7613 9511
0746 1856 2603 4548 6511 7701 9534
0881 1917 2812 4928 6615 7975 9746
0931 1933 2828 5030 6626 8213 9912
0966 2059 3027 5232 6697 8223 9918
1088 2079 3144 5289 6864 8358
1132 2153 3422 5466 6980 8424
1215 2223 3474 5471 6981 8470
1283 2237 3570 5490 7109 8572
1362 2355 3665 5696 7174 8583

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:29/01/24

DAY - ROSA SERIES Dr No:224
1st Prize Rs.100000/- 853624
2nd Prize Rs.7000/- 32556
3rd Prize Rs.3500/-
16955 18745 25244 37434 46005
61531 71291 87583 92488 99033
4th Prize Rs.200/-
1080 1140 1288 1867 2142 2664 2928
4268 5978 6918
5th Prize Rs.100/-
0413 0451 0705 0707 1631 2164 4180
5200 6126 6683
6th Prize Rs.50/-
0145 1572 2595 4067 6197 7917 9306
0163 1665 2630 4116 6270 8004 9670
0376 1715 2729 4280 6358 8310 9713
0550 1824 2777 4439 6413 8331 9718
0551 1826 2868 4591 6552 8473 9751
0552 1846 2896 4680 6871 8482 9753
0586 1898 2943 5340 7201 8522 9805
0590 1910 3111 5342 7220 8581 9888
0737 1944 3408 5427 7329 8619 9958
1040 1946 3581 5475 7505 8650 9975
1046 1952 3818 5769 7577 8717
1116 2337 3855 5818 7612 8895
1417 2438 3859 6002 7673 9017
1420 2497 3922 6145 7685 9063
1511 2579 4016 6154 7863 9155

DAY - DEAR SERIES Dr No:224
1st Prize Rs.100000/- 235827
2nd Prize Rs.7000/- 29305
3rd Prize Rs.3500/-
09989 11586 14852 27427 33364
68713 74401 79308 81909 98091
4th Prize Rs.200/-
0379 4708 5423 6858 7802 8397 8422
9101 9401 9963
5th Prize Rs.100/-
1347 1404 1899 4705 4814 5144 6781
8442 8871 9508
6th Prize Rs.50/-
0140 1385 2762 4199 5599 7997 9227
0245 1593 2920 4206 5726 8010 9239
0319 1702 2968 4231 5894 8329 9388
0339 1855 3018 4264 5918 8350 9552
0358 1875 3092 4265 6069 8509 9621
0450 1947 3477 4308 6348 8525 9789
0454 1968 3639 4380 6450 8658 9858
0624 2037 3667 4689 6699 8730 9905
0961 2173 3669 4810 6933 8772 9980
1026 2271 3723 4881 7259 8908 9994
1069 2327 3734 4941 7494 9010
1111 2347 3794 5001 7554 9037
1146 2391 3923 5476 7748 9058
1288 2655 3969 5495 7798 9084
1314 2712 4000 5549 7924 9158

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:29/01/24

DAY - THANGAM SERIES Dr No:224
1st Prize Rs.100000/- 326104
2nd Prize Rs.7000/- 37283
3rd Prize Rs.3500/-
00309 02556 23239 24780 45340
46236 50462 62405 74610 78659
4th Prize Rs.200/-
0208 1360 2957 4084 4985 5698 5972
6470 7523 9053
5th Prize Rs.100/-
0328 1694 2700 2740 3354 4124 6062
7165 7356 9351
6th Prize Rs.50/-
0196 1791 3600 4848 5990 7491 8790
0212 1871 3607 4865 6058 7547 8828
0345 1877 3630 5008 6160 7600 8855
0649 1995 3747 5178 6367 7610 9104
0695 2138 3798 5202 6554 7704 9124
0783 2216 3948 5345 6665 7719 9216
0885 2252 4061 5403 6704 7745 9304
0916 2503 4122 5463 6817 7831 9353
1147 2644 4351 5540 7067 7834 9677
1148 2708 4464 5660 7092 7937 9714
1156 2788 4506 5684 7096 7984
1320 2804 4540 5819 7185 8145
1375 3200 4675 5863 7190 8281
1568 3298 4692 5932 7270 8416
1657 3598 4811 5941 7417 8749

DAY - VAIRAM SERIES Dr No:83
1st Prize Rs.50000/- 761582
2nd Prize Rs.7000/- 81566
3rd Prize Rs.3500/-
04462 10634 19827 43381 44637
49974 58260 61187 61724 84990
4th Prize Rs.200/-
0770 1398 2384 3075 3606 3608 3937
4614 6192 7360
5th Prize Rs.100/-
0398 1119 1814 2517 5442 7111 7180
7912 8869 9372
6th Prize Rs.50/-
0059 1196 3337 4967 6500 7777 9004
0164 1304 3406 5001 6554 8267 9085
0411 1544 3498 5319 6641 8280 9165
0598 1575 3634 5337 6662 8283 9208
0621 1791 3716 5363 6944 8330 9258
0650 1897 3981 5425 7114 8444 9403
0719 2174 4048 5478 7170 8551 9465
0735 2577 4292 5613 7207 8615 9614
0776 2714 4298 5771 7309 8644 9617
0809 2729 4409 5786 7337 8653 9636
0945 2825 4581 5847 7455 8721
0960 3011 4764 5869 7456 8745
1131 3031 4828 6044 7496 8871
1155 3051 4848 6070 7503 8917
1158 3293 4894 6395 7520 8960

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:29/01/24

DAY - NALLANERAM SERIES Dr No:224
1st Prize Rs.50000/- 415236
2nd Prize Rs.7000/- 71221
3rd Prize Rs.3500/-
06420 51358 57681 60391 60633
60792 61559 78577 80050 98258
4th Prize Rs.200/-
0382 0444 1811 2405 4694 5294 5808
7442 7731 9223
5th Prize Rs.100/-
0072 0381 2026 2502 2595 6573 7492
7923 9073 9889
6th Prize Rs.50/-
0112 1587 2500 4121 6304 7621 9236
0181 1603 2721 4405 6342 7733 9330
0342 1662 3028 4613 6555 7796 9399
0433 1807 3071 4727 6825 7811 9420
0592 1836 3205 4977 6847 7864 9479
0629 1910 3308 5232 6946 7988 9506
0641 1935 3422 5287 6951 8081 9538
0646 2009 3625 5479 6953 8173 9547
0757 2016 3789 5508 6973 8548 9747
0845 2048 3822 5582 7059 8596 9784
0906 2077 3911 5664 7128 8836
0917 2155 3955 5768 7248 8946
1118 2248 4009 5788 7426 8954
1542 2300 4043 6078 7435 8981
1585 2350 4102 6108 7613 9008

DAY - MANI SERIES Dr No:83
1st Prize Rs.50000/- 948222
2nd Prize Rs.7000/- 50841
3rd Prize Rs.3500/-
25595 28506 32540 44648 64509
66958 72042 82874 95917 97648
4th Prize Rs.200/-
0150 1237 1245 2049 2338 3331 6384
8368 9315 9982
5th Prize Rs.100/-
0015 2041 3193 3251 4364 4386 4688
6859 9431 9981
6th Prize Rs.50/-
0067 1702 3393 5046 6282 7953 9415
0301 1726 3554 5047 6442 7970 9418
0332 1777 3640 5198 6586 7989 9567
0428 1874 3704 5246 6702 8003 9580
0456 2014 3919 5265 6734 8129 9610
0961 2187 3922 5307 6804 8169 9649
1021 2230 4007 5349 6946 8327 9812
1036 2241 4016 5357 6962 8335 9905
1101 2355 4037 5379 7047 8526 9939
1182 2465 4067 5688 7055 8673 9966
1288 2891 4491 5764 7212 8699
1446 3126 4629 6053 7511 9114
1455 3256 4770 6118 7551 9189
1498 3344 4872 6127 7800 9203
1679 3359 4944 6280 7898 9240

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:29/01/24

DAY - KUMARAN SERIES Dr No:224
1st Prize Rs.50000/- 649430
2nd Prize Rs.7000/- 36908
3rd Prize Rs.3500/-
12347 22953 32971 34760 52507
58665 63374 79837 82925 92427
4th Prize Rs.200/-
0245 1004 1343 1847 2555 5989 6634
7614 8618 9811
5th Prize Rs.100/-
1812 2348 3733 4121 4504 7389 7779
8116 9007 9608
6th Prize Rs.50/-
0007 1870 3221 4555 5875 7499 8786
0085 1878 3406 4581 5996 7547 9065
0202 1940 3427 4670 6085 7736 9277
0390 1956 3501 4765 6325 7762 9428
0466 1998 3556 4860 6393 7821 9661
0689 2090 3685 4992 6452 7940 9719
0837 2167 3707 5411 6654 7978 9806
0893 2273 3807 5444 6723 8191 9957
1061 2421 3858 5557 6819 8226 9968
1242 2478 3897 5600 6885 8242 9994
1270 2559 3941 5625 6923 8249
1468 2905 4198 5628 6933 8357
1503 2961 4320 5634 6937 8482
1601 2970 4444 5734 7273 8493
1669 3186 4474 5767 7293 8580

DAY - VISHNU SERIES Dr No:224
1st Prize Rs.50000/- 338421
2nd Prize Rs.7000/- 67392
3rd Prize Rs.3500/-
12959 14298 22196 37152 74789
75792 76856 77174 79073 91463
4th Prize Rs.200/-
0087 0148 2334 2359 7576 7867 9115
9293 9397 9541
5th Prize Rs.100/-
0608 1724 2011 2337 2427 3447 4470
7180 8078 9172
6th Prize Rs.50/-
0143 1528 3218 5102 6508 7578 9245
0181 1669 3249 5280 6594 7685 9355
0218 1699 3402 5291 6644 7766 9491
0246 1732 3499 5393 6694 8054 9798
0355 1807 3709 5427 6698 8116 9880
0387 1880 3785 5493 6725 8145 9898
0455 2274 3795 5604 6843 8318 9936
0481 2325 4112 5676 7290 8393 9948
0622 2439 4235 5752 7319 8555 9963
1007 2591 4240 5800 7324 8629 9971
1119 2790 4349 6033 7373 8724
1196 2891 4533 6192 7449 8778
1200 2910 4849 6311 7458 9033
1340 2969 4905 6476 7465 9041
1509 3124 4974 6501 7569 9116

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:29/01/24

DAY - SWARNALAXMI SERIES Dr No:224
1st Prize Rs.50000/- 449749
2nd Prize Rs.7000/- 73316
3rd Prize Rs.3500/-
16166 27651 38240 49178 51404
62547 73728 84511 84734 95439
4th Prize Rs.200/-
0288 2473 2675 3309 3545 3722 4124
5563 5901 6103
5th Prize Rs.100/-
1510 1544 1889 2919 3616 3729 5596
7735 8955 8974
6th Prize Rs.50/-
0158 1880 3339 4853 6312 7824 9583
0208 1897 3399 4926 6372 8062 9587
0228 2118 3775 4960 6398 8158 9627
0280 2182 3837 5148 6493 8241 9674
0335 2185 3880 5151 6607 8422 9687
0449 2278 3921 5209 7000 8656 9691
0493 2691 3968 5274 7027 8854 9703
0767 2842 3979 5360 7272 8862 9741
0906 2871 4009 5696 7519 8881 9905
0975 3015 4045 5880 7636 8896 9950
1330 3060 4143 5908 7653 8905
1333 3091 4276 6053 7672 9004
1520 3134 4564 6109 7729 9064
1623 3135 4831 6163 7754 9103
1660 3203 4850 6275 7774 9357

DAY - LION SERIES Dr No:83
1st Prize Rs.50000/- 126123
2nd Prize Rs.7000/- 59813
3rd Prize Rs.3500/-
15235 15637 26415 37796 48632
59158 61159 72799 83389 94721
4th Prize Rs.200/-
0894 2754 4224 4980 5362 5874 8254
9274 9807 9830
5th Prize Rs.100/-
0374 2427 2638 3295 3949 4111 6024
6932 7101 7109
6th Prize Rs.50/-
0065 1283 2584 4802 6121 7572 9049
0313 1343 2766 4847 6160 7620 9171
0339 1430 2847 4964 6184 7702 9189
0366 1701 2884 5028 6211 7703 9247
0475 1721 2895 5041 6388 7975 9345
0477 1833 3003 5319 6422 8049 9405
0537 2020 3463 5385 6665 8200 9433
0624 2066 3558 5407 6750 8202 9538
0803 2179 3582 5585 6757 8209 9602
0992 2279 3605 5601 6760 8277 9856
1003 2365 3677 5633 6784 8333
1057 2394 4064 5749 6791 8437
1062 2414 4259 5855 7289 8600
1099 2509 4332 5957 7371 8726
1202 2543 4616 5990 7464 8996

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం : fb.com/vaartha
PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
30-1-2024 మంగళవారం సంపుటి : 29 సంచిక : 360, పేజీలు : 8+16 వెల : 6.50

చిన్నారులపై 96% పెరిగిన లైంగిక హింస కేసులు 5లో

రికార్డు స్థాయిలో బియ్యం సేకరణ 7లో



## మేడారంలో ఏర్పాట్లు ముమ్మరం

దేవతలు వచ్చే సమయంలో మూడంచెల భద్రత

పూజారులకు ఎండోమెంట్ నుండి గదులు కేటాయించాలి

మేడారం, ప్రభాతవార్త : మహాజాతర విజయవంతం చేయడానికి అందరూ సహకరించాలని ఐటిడిఏ పీవో అంకిత్ అన్నారు. ఐటిడిఏ క్యాంపు ఆఫీసు కార్యాలయంలో పూజారులు, యూత్ సభ్యులతో అవగాహన సదస్సును నిర్వహించారు. మొదటగా యూత్ సభ్యులు పూజార్లను వారిలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చిలకలగుట్ట నుండి సమ్మక్క, కన్నెపెల్లి నుండి సారలమ్మ వచ్చే సమయంలో మూడంచెల భద్రత కేటాయించాలని పూజార్ల సంఘం, అటు యూత్ సభ్యులు విన్నవించారు. అంతేకాకుండా కోటికి పైగా వచ్చిన భక్తులతో జాతర ప్రాంతం అంతా ఊపిరి మెసల్ని విధంగా గాలి ఆడకుండా ఉంటుంది. దేవతలు వస్తున్నారంటే సమ్మ క్క సారలమ్మ తల్లులను హైమస్ లైట్ల వెలుతూరులో చూడాలని భక్తులందరూ తమ స్థావరాలను విడిచి చిలకలగుట్టవైపు, కన్నెపెల్లివైపు రోడ్డు దగ్గరకు వస్తారు. ఈ సమయంలో పోలీ సులతో కూడిన బందోబస్తు వలయం, మూడెంచల భద్రత కావాలని, లేకపోతే దేవతల ఆగమనంకు ఆటంకం అవుతుందని అన్నారు. అదేవిధంగా గోవిందరా జులు, పగిడిద్దరాజులు, పూజార్లకు ఎండోమెంట్ నుండి గదులు కేటాయిం చాలని పూజార్లంతా పీవోను కోరారు. ఎండోమెంట్ ఈవో ద్వారా ఎవరికి వాళ్ళే గదులు కేటాయించడం మూలంగా విశ్రాంతి తీసుకునే విధంగా ఉంటుందన్నా రు. కొండాయి నుండి గోవిందరాజులును, పూనుకొండ్ల నుండి పగిడిద్దరాజును తీసుకువచ్చిన అనంతరం రోజంతా పూజారులు విశ్రాంతి తీసుకోవాల్సి ఉం టుంది. గదులు లేకపోవడంతో ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ఈ విషయాన్ని ఎండోమెంట్ ఈవో దృష్టికి తీసుకుని వెళ్ళారు. సారలమ్మ దేవతను సమ్మక్క దేవతను గమ్యస్థానాల నుండి గద్దెలకు వచ్చే సమయంలో డీఎస్పీ స్థాయి అనుభవం గల పోలీసు అధికారిని ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీని కోరారు. ఈ కార్యక్రమంలో పూజార్ల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు, పూజారులు మునేందర్, కొక్కెర కృష్ణయ్య, సిద్దబోయిన సురేందర్, సిద్దబోయిన వసంతరావు, కాక వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## 56 'పెద్దల' సీట్లకు ఫిబ్రవరి 27న పోలింగ్



రాజ్యసభ ఎన్నికల షెడ్యూలు విడుదల చేసిన ఇసి

రసకందాయంలో తెలంగాణ రాజకీయం

రెండు తెలుగు రాష్ట్రాలలో 6 స్థానాల్లో ఎన్నికలు

**న్యూఢిల్లీ / హైదరాబాద్, జనవరి 29:** దేశంలో లోక్‌సభ ఎన్నికలకు ముందురాజ్యసభ ఎన్నికలు జరగనున్నాయి. ఖాళీ అవుతున్న రాజ్యసభ స్థానాలను భర్తీచేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తుప్రారంభించింది. ఈ నేపథ్యంలోనే ఏప్రిల్‌తో గడువు ముగియనున్న రాజ్యసభ స్థానాలకు ఎన్నికల షెడ్యూలును విడుదల చేసింది. 15 రాష్ట్రాల్లో ఖాళీ అవుతున్న 56స్థానాలకు సంబంధించి ఎన్నికల తేదీలను ప్రకటించింది. వచ్చేనెల 27వ తేదీ పోలింగ్ జరుగుతుంది. ఈ షెడ్యూలులో తెలుగు రాష్ట్రాల్లో మొత్తం ఆరుస్థానాలకు కూడా ఎన్నికలు జరగనున్నాయి. తెలంగాణనుంచి మూడు, ఆంధ్రప్రదేశ్‌నుంచి మూడుస్థానాలున్నాయి. ఏప్రిల్ నెలతో రాజ్యసభలో 56 స్థానాలు ఖాళీ కాబోతున్నాయి. కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం షెడ్యూలు విడుదలచేసింది. ఫిబ్రవరి 27వ తేదీ 56 స్థానాలకు పోలింగ్‌జరుగుతుందని ఇందుకోసం వచ్చేనెల 8వ తేదీ నోటిఫికేషన్ జారీచేస్తుంది. 15వ తేదీవరకూ నామినేషన్ల దాఖలుఏకు చివరి తేదీ అని ఈసీ వెల్లడించింది. వచ్చేనెల 16వ తేదీ నామినేషన్ల పరిశీలన జరగనుండగా ≫2

## రాజ్యసభ బరిలో సోనియా?

తెలంగాణ కాంగ్రెస్ కీలక నిర్ణయం 2లో



## పిటిషన్లలో కులం, మతం ఇక ఆపండి

హైకోర్టులకు 'సుప్రీం' ఆదేశం

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** దేశంలోని అత్యున్నత న్యాయస్థానం ఇటీవల సంచలన ఉత్తర్వులు జారీ చేసింది. న్యాయస్థానాల్లో దాఖలు చేస్తున్న పిటిషన్లలో కులం, మతం వివరాలను ప్రస్తావించడం పట్ల అసహనం వ్యక్తం చేసింది. పిటిషన్లలో వాటి ప్రస్తావనను కోరటం నిలిపివేయాలని రాష్ట్రాల హైకోర్టులకు ఆదేశాలు జారీ చేసి కొత్త ఒరవడిని సృష్టించింది. ఈ ఆదేశాలతో కులం, మతం పేర జరుగుతున్న అరాచకాలకు కొంతైనా బ్రేక్ పడే అవకాశం ≫2

## ఇక డిజిటల్ హెల్త్‌కార్డులు

ప్రొఫైల్ కార్డులతో ఆరోగ్యశ్రీ అనుసంధానం

తెల్లకార్డు నిబంధన సడలించే అవకాశం

బీబీనగర్ ఎయిమ్స్ పూర్తి సేవలందించేందుకు కృషి

ఆసుపత్రుల్లో సిబ్బందికి నిర్ణీత తేదీల్లో జీతాలు

వైద్య ఆరోగ్యశాఖ సమీక్షలో సిఎం రేవంత్



సోమవారం హైదరాబాద్‌లో వైద్యారోగ్యశాఖ సమీక్షలో సిఎం రేవంత్, మంత్రి రాజనర్సింహ

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి డిజిటల్ హెల్త్ ప్రొఫైల్‌ను సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని.. డిజిటల్ ప్రొఫైల్ కార్డును ఒక యూనిక్ నంబర్‌తో అనుసంధానం చేయాలని సూచించారు. ఇలా చేయడం వల్ల అత్యవసర పరిస్థితుల్లో సరైన వైద్యం అందించే వీలుంటుందని సీఎం అన్నారు. ఈ హెల్త ప్రొఫైల్ కార్డుతో ఆరోగ్యశ్రీని అనుసంధానం చేయాలని సీఎం సూచించారు. వైద్య, ఆరోగ్య శాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. సమీక్షలో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి, వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా చోంగ్తు, కమిషనర్ కర్ణన్, డ్రగ్ కంట్రోల్ డైరక్టర్ కమలాసన్‌రెడ్డి పాల్గొన్నారు. ఆరోగ్యశ్రీకి తెల్లరేషన్ కార్డు తప్పనిసరి అనే నిబంధన సడలించే అంశాన్ని పరిశీలించాలని సీఎం అధికారులతో చర్చించారు. ఈ నిబంధన కారణంగా ఆరోగ్యశ్రీ కార్డు కోసం తెల్లరేషన్ కార్డు తీసుకునే వారి సంఖ్య పెరుగుతోందన్నారు. మెడికల్ కాలేజీ ఉన్న ప్రతీచోట నర్సింగ్, ఫిజియోథెరపీ, పారా మెడికల్ కాలేజీలు ఉండేలా చర్యలు తీసుకోవాలని.. ఇందుకోసం కామన్ పాలసీని తీసుకురావాలని అధికారులను సీఎం ఆదేశించారు. వరంగల్, ఎల్బీనగర్, సనత్‌నగర్, అల్వాల్ టిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణాలు వేగవంతంగా పూర్తిచేయాలన్నారు. వైద్యుల కొరత లేకుండా మెడికల్ కాలేజీలను ఆసుపత్రులకు అనుసంధానంగా ఉండేలా చూడాలన్నారు. రాష్ట్రంలో మెడికల్, నర్సింగ్, పారామెడికల్ కాలేజీల్లో ఇంకా ప్రారంభం కాని వటి వివరాలను సీఎం అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొడంగల్‌లో ≫2



## పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధంకండి

సిఇఒ వికాస్‌రాజ్

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** రానున్న పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన సిబ్బంది శిక్షణను రెండువారాల్లోగా పూర్తి చేయాలనని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ ఆదేశించారు. పీవోలు, ఏపీవోలకు అన్ని రకాల శిక్షణను మాస్టర్ ట్రైనర్లు వెంటనే పూర్తి చేయాలని సూచించారు. సోమవారం డీఎల్‌ఎంటీల శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొని కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇటీవలే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో వచ్చిన ≫2

## విద్యుత్ చార్జీల పెంపు?



క్లిష్ట పరిస్థితుల్లో 'డిస్కం'లు

ఇప్పటికే రూ.81,516 కోట్ల అప్పులు

ఇఆర్సీకి పెంపు ప్రతిపాదనలు

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** వచ్చే 2024-25 ఆర్థిక సంవత్సరం నుండి విద్యుత్ చార్జీలను పెంచే అవకాశాలు అనివార్యం కానున్నాయి. తమ అప్పులు, నష్టాలను తగ్గించుకునేందుకు కరెంటు చార్జీలను స్వల్పంగా పెంచుకునే నిమిత్తం పంపిణీ సంస్థలకు రేవంత్‌రెడ్డి సర్కార్ అనుమతించవచ్చనే చర్చ ప్రభుత్వ వర్గాల్లో విస్తృతంగా జరుగుతోంది. దీనికి తగినట్లుగా వినియోగదారులకు అందించేందుకు కొనుగోలు చేసే విద్యుత్ నిమిత్తం అయ్యే ఖర్చు మొత్తాన్ని కరెంటు చార్జీలను ఎప్పటికప్పుడు పెంచుకునే వెసులుబాటును కల్పిస్తూ ఈ రెండు వారాల క్రితం కేంద్రం రాష్ట్రాలకు అవకాశాన్ని కల్పించింది. అయితే ఇది 3 శాతం కంటే మించి ఉండకూడాదని స్పష్టం చేసింది. మరోపక్క యూనిట్‌కు 1.95 రూపా యల చొప్పున సర్‌చార్జీ వసూలు చేసేందుకు డిస్కంలు చేసిన ప్రతిపాదనలపై ఫిబ్రవరి 1వ తేదీన బహిరంగ విచారణ జరగనుంది. తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలికి (టీఎస్‌ఈఆర్సీ) ఈ నెలాఖరు లోగా సమగ్ర ఆదాయ అవసరాల (ఏఆర్‌ఆర్) నిర్థారణకు ప్రతిపాదనలు సమర్పించే గడువు ముగియనున్న నేపథ్యంలో ఇందుకు తెలంగాణవిద్యుత్ పంపిణీ సంస్థలు (టిఎస్ డిస్కంలు) సిద్ధమవుతున్నాయి. రోజురోజుకు అప్పులుపెరుగుతున్నందున కరెం టు చార్జీలను పెంచకపోతే నిలుదొక్కుకోవడం చాలా కష్టమని డిస్కంలు కరాఖండీగా చెబుతున్నాయి. గత ఏడాది అక్టోబరు నెలాఖరు నాటికి డిస్కంలకు 81, 516 కోట్ల రూపాయల మేర అప్పులు ఉండగా, 62,461 కోట్ల రూపాయలకు నష్టాలు పెరిగాయనేది డిస్కంల వాదన. మరోపక్క గృహోపయోగానికి 200 యూనిట్లు, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ నేపథ్యంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం నుండే మరింత భారం పడి మొత్తంగా ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్థం అయ్యే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయని డిస్కంలు ఆందోళన చెందుతున్నాయి.కాగా ఏప్రిల్ 1 నుండి సెప్టెంబరు 20వ తేదీ వరకూ ఓపెన్ యాక్సెస్ నుండి విద్యుత్‌ను కొనుగోలు చేసే నిమిత్తం వినియోగదారుల నుండి యూనిట్‌కు 1.95 రూపాయల చొప్పున సర్ చార్జ్ వసూలు చేయడానికి అనుమతి కోరుతూ డిస్కంలు ఇటీవల టిఎస్‌ఈఆర్సీకి ప్రతిపాదనలు సమర్పించాయి. ఈ అంశంపై ఫిబ్రవరి 9న ఈఆర్సీ బహిరంగ విచారణను నిర్వహించనుంది. మరోపక్క కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ఈ నెల 11 నుండి విద్యుత్ (సవరణ) రూల్, 2024ను అమలు చేసేందుకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ తాజా నిర్ణయం ప్రకారం తమకు వస్తున్న నష్టాలను అధికమించేందుకు రాష్ట్రాల విద్యుత్ పంపిణీ సంస్థలు ఎప్పటికప్పుడు విద్యుత్ చార్జీను పెంచుకునే వెసులుబాటును కల్పించింది. అంతేకాకుండా డిస్కంలు గడువులోగా విద్యుత్ ఉత్పత్తి కంపెనీలకు కరెంటు కొనుగోలు నిమిత్తం అయ్యే మొత్తాన్ని సకాలంలో చెల్లించకపోయినట్లయితే లేట్ ఫీజు (ఆలస్య సర్‌చార్జి) ను వచ్చే మూడేళ్లలో సమాన వాయిదాల్లో వసూలు చేసుకునే వీలుంది. ఈ నేపథ్యంలో విద్యుత్ చార్జీల పెంపునకు సంబంధించి ప్రతిపాదనలను డిస్కంలు సిద్ధం చేస్తున్నట్లు తెలియవచ్చింది.



సోమవారం హైదరాబాద్‌లో మంత్రి ఉత్తమ్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలు

## సాగునీటి పథకాలు వడివడిగా పూర్తి

కరవు ప్రాంతాలకు వరప్రదాయిని నారాయణపేట-కొడంగల్ లిఫ్ట్‌స్కీం

సంగంబండ పునరావాస పరిహారం త్వరలో ఇస్తాం

కోయల్‌సాగర్‌కూ తగిన ప్రాధాన్యం

నీటిపారుదల మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

**హైదరాబాద్,జనవరి 29,ప్రభాతవార్త:** కరువు పీడిత ప్రాంతాలైన కొడంగల్, నారాయణపేట్, మక్తల్ నియోజక వర్గాలకు వరప్రదాయినిగా ఉండే నారాయణపేట-కొండగల్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌ను గత ప్రభుత్వం నిర్లక్షం చేసిందని రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం సచివాలయంలో ఆయన మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాసరెడ్డి, శ్రీహరి, ≫2

## రెండు కుటుంబాలను కబళించిన ఘోర ప్రమాదం

దైవదర్శనానికి వెళ్లివస్తుండగా పల్టీకొట్టిన కారు.. ఢీకొట్టిన లారీ

ఇద్దరు చిన్నారులు సహా ఆరుగురి మృతి 7లో



## శివబాలకృష్ణ కస్టడీ కోసం ఎసిబి పిటిషన్

బెయిల్ పిటిషన్ దాఖలు చేసిన నిందితుడి న్యాయవాది

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపిన హెచ్‌ఎండిఎ మాజీ డైరక్టర్ శివబాలకృష్ణ అక్రమాస్తుల కేసుకు సంబంధించి సోమవారం రెండు పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఇందులో మొదటిది శివబాలకృష్ణను అక్రమాస్తుల కేసులో మరింతగా విచారించేందుకు పది రోజుల కస్టడీ ఇవ్వాలని కోరుతూ ≫2

## శివబాలకృష్ణ 'అక్రమలీల'లెన్నో.. 6లో

## జిల్లాల పునరేకీకరణకు కమిషన్



అసెంబ్లీ సమావేశాల్లో బిల్లు

ఫిబ్రవరి 14నుంచి సమావేశాలు

పలు బిల్లులను ప్రవేశపెట్టనున్న ప్రభుత్వం

జిల్లాల పునర్విభజన చట్టంలో సవరణలు కూడా..

శాస్త్రీయతే ముఖ్యమని సిఎం రేవంత్ అభిప్రాయం

అసెంబ్లీ నియోజకవర్గాలు ఒక్క జిల్లాలోనే ఉండేలా మార్పిడి

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జిల్లా పునరేకీకరణ, శాస్త్రీయ కోణంలో సరిహద్దుల కల్పన దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ సమావేశాల్లో బిల్లుకు రెడీ అవుతోంది. అసెంబ్లీ నియోజకవర్గమంతా ఒకే జిలాలో ఉండేలా చర్యలకు శ్రీకారం చుడుతోంది. పార్లమెంట్ నియోజకవర్గాల ఆధారంగా పునరేకీరణకు ఉన్న మార్గాలను ప్రభుత్వం పరిశీలిస్తోంది. రాష్ట్రంలో లక్కీ నెంబర్‌కు అనుగుణంగా అశాస్త్రీయంగా జిల్లాల ఆవిర్భావం జరిగిందని, త్వరలో నియోజకవర్గాల పరిధి ఆధారంగా జిల్లాల హద్దుల్లో మార్పులు తెచ్చేలా ప్రభుత్వం పరిశీలిస్తోంది. మాజీ సీఎం కేసీఆర్ అక్కీ నెంబర్ 6 కావడంతో 33 జిల్లాల ఏర్పాటు చేశారని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఈ క్రమంలో మార్పులకు జాప్యం లేకుండా అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనే బిల్లును ఆమోదింపజేసుకొని నిపుణులతో మార్పులు చేర్పులకు శ్రీకారం చుట్టే దిశగా ముందడుగు వేస్తున్నది. ఫిబ్రవరి రెండో వారంలో అంటే 14నుంచి శాసనసభా బడ్జెట్ సమావేశాలను నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ఏడాది పూర్తిస్థాయి బడ్జెట్‌కు ప్రతిపాదనలు స్వీకరించిన ప్రభుత్వం ఓటాన్‌కు వెళితే ఎలా ఉంటుందనే కోణంలో పరిశీలన చేస్తున్నది. తాజా సమావేశాల్లో కుల గణన, జిల్లాల పునర్వ్యవస్థీకరణ చట్ట సవరణ బిల్లు, కౌలు రైతుల బిల్లు అన్వయం, రిజర్వ్ఏషన్ల తదితర బిల్లులతోపాటు మున్సిపల్, పంచాయతీరాజ్ చట్టాల సవరణకు యోచిస్తోంది. రాష్ట్రంలో జిల్లాల స్వరూపాలను మార్చివేసి శాస్త్రీయంగా మార్పులు చేర్పులకు అవకాశం ఉన్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన నేపథ్యంలో అధికార యంత్రాంగం ఆ దిశగా లోలోపల వివరాలను సిద్ధం చేస్తోంది. లోక్‌సభ ఎన్నికలు పూర్తయిన వెంటనే సీఎం రేవంత్‌రెడ్డి ఈ దిశగా దృష్టిపెట్టనున్నారని చెబుతున్నారు. ఈ లోగా పునర్విభజన చట్టంలో మార్పులకు చట్ట సవరణకు బిల్లు పెట్టి ఆమోదించాలని నిర్ణయించినట్లు తెలిసింది. తాజాగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ 33 జిల్లాలు ఉండాలా లేదా అనే చర్చకంటే ఒక జిల్లాలో ≫2

## పిసిసికి అందిన 'అర్హుల' జాబితా

నేడు ఎన్నికల కమిటీ భేటీ

**హైదరాబాద్,జనవరి 29,ప్రభాతవార్త:** జిల్లా కాంగ్రెస్ కమిటీల నుంచి పార్లమెంట్ పోటీ చేసే ఔత్సాహిక అర్హులైన అభ్యర్థుల జాబితా సోమవారం సాయంత్రం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి అందింది. రాష్ట్రంలో 17లోక్‌సభ నియోజకవర్గాలు ఉన్నాయి. 14 జనరల్ కేటగిరి రెండు ఎస్సీ, రెండు ఎస్టీ సామాజికవర్గంకు రిజర్వుచేయబడిన లోక్‌సభ స్థానాలు ఉన్నాయి.నిజామాబాద్ లోక్‌సభ నియోజకవర్గ నుంచిఅరికెల నర్సారెడ్డి, మానాల మోహన్‌రెడ్డి,ఇరావత్ అనీల్,జీవన్‌రెడ్డి, దిల్‌రాజ్,తాహీర్, సునీల్ వంటివారి పేర్లు పరిశీలనకు పంపినట్లు జిల్లా కాంగ్రెస్ వర్గాల భోగట్టా. అదే విధంగా మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ సీనియర్ ≫2

వార్త

అదృష్టాన్ని నమ్ముకోవడం కంటే ధైర్యాన్ని నమ్ముకోవడం మంచిది.

-ప్రాచీన సూక్తి

# దోషం ప్రకృతిది కాదు.. మనిషిదే!

జలం జీవనాధారం. నీరుఎక్కడ ఉంటే అక్కడ జీవం ఉంటుంది. అందుకే ఎప్పుడు ఎడతెగక పారుఏరు ఉన్నచోటనే ఎంపికచేసుకొని నివాసం ఉండమన్నారు సుమతీశతకకారుడు. స్వాతంత్య్రం వచ్చిన ఏడున్నర దశాబ్దాలు దాటిపోయినా సురక్షితమైన మంచినీరు నేటికీ దేశ ప్రజలందరికీ అందించలేకపోతున్నారు. సాగునీటి సంగతిచెప్పాల్సిన పనిలేదు. తెలుగు రాష్ట్రా లకు సంబంధించి గోదావరి, కృష్ణాలాంటి జీవనదులతో పాటు ఉపనదులు, చిన్న, చితక నదులు దాదాపు నలభై వరకు ఉన్నాయి. ప్రాణపదమైన నీటిని కాపాడుకొని సక్రమంగా వినియోగించుకోలేకపోతున్నాం. ఇప్పటికీ యేటా లక్షలాది ఎకరాలసాగుకు సరిపోయే నీరు నిరుపయోగంగా సముద్రం పాలవుతున్నది. వర్షపునీరు కొన్ని ప్రాంతాల్లో నగరాలను, గ్రామాలను ముంపునకు గురిచేసి ప్రాణాల మీదకుతెస్తున్నది. ప్రతి వర్షాకాలంలోనూ వరదముంపు అనేక ప్రాంతాలకు పొంచిఉండడమే కాక భారీ నష్టాలను చేకూరుస్తున్నది. ఇంకా వేసవి ప్రారంభంకాకముందే శీతాకాలం చివరిదశలోనే తెలుగు రాష్ట్రాల్లోని అనేక ప్రాంతాలు తాగునీటికి కటకటలాడుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని ఒంగోలు లాంటి పట్టణాల్లో నాలుగు రోజులకు ఒకసారి మంచినీరు ఇచ్చే దుర్భర పరిస్థితులు జనవరి నుండే ఆరంభమయ్యాయి. శ్రీశైలం నాగార్జున సాగర్‌లలో నీరు అడుగంటుతున్నాయి. ఇక తెలంగాణలో కూడా మహబూబ్‌నగర్, రంగారెడ్డి, ఖమ్మం తదితర జిల్లాల్లో సాగునీటికి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కృష్ణాబేసిన్‌లో ఈ యేడాది ఇరవైఎనిమిది రోజులపాటు మాత్రమే వర్షాలు నమోదయ్యాయి. కృష్ణా బేసిన్‌లో తాగునీటి అవసరాలు తీర్చడానికి పదిటిఎంసిల నీటిని విడుదల చేయించుకోవాలని తెలంగాణ ప్రభుత్వం కర్ణాటక నేతలను అభ్యర్థించే ప్రయత్నంలో ఉంది. ఏదో కొన్నిప్రాంతాల్లో తప్ప చిన్న నీటివనరులు అన్నీ బోసిపోయాయి. గతంలో ఈ చిన్ననీటి వనరులకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చేవారు. తెలుగు రాష్ట్రాలచరిత్రను పరిశీలించినా కాకతీయులుకానీ, విజయ నగరాధీశుడు శ్రీకృష్ణ దేవరాయల కాలం నుంచి సాగు నీటికి ముఖ్యంగా చిన్ననీటి వనరులకు ఎంతో ప్రాముఖ్యత ఇచ్చారు. వాన నీటిని వృథాపోనీయకుండా భౌగోళిక పరిస్థితులను దృష్టిలోఉంచుకొని ఒక క్రమబద్ధీకరణద్వారా నీటిపారుదల వ్యవస్థను ఏర్పాటుచేశారు. వాగులు, వంకలకు అడ్డుకట్ట వేసినీటిని మళ్లించి చిన్నచిన్న కుంటలు ఏర్పాటు చేయడం, అవినిండితే అలుగుద్వారా వీటినిమరో కుంటలోకి ఇలా వరుస కుంటలు, చెరువులు ఏర్పాటు చేశారు. వర్షాల వల్ల వస్తున్న నీటిని అంచనా వేసి చిన్న, పెద్ద చెరువులు నిర్మించారు. వరంగల్‌జిల్లాలోని రామప్ప, పాకాల, లక్నవరం అలాగే ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశంజిల్లాలోని కంభం, ఖమ్మం జిల్లాలోని పాలేరు తదితర చెరువులను ఇందుకు ఉదహరించవచ్చు. ఇలా రాజుల కాలంలోనూ ఆ తర్వాత వచ్చిన బ్రిటిష్ కాలంలోనూ తెలుగు రాష్ట్రాల్లో వేలాది చిన్ననీటి వనరులను ఏర్పాటు చేశారు. అవి తెగిపోయి గండ్లుపడినా ఎప్పటికప్పుడు మరమ్మత్తులు చేస్తూ పూడికలు తీయిస్తూ అందులోనూ ఆ చెరువుల కింద ఉన్న రైతులను భాగస్వాములనుచేస్తూ నీటివనరులను కాపాడుకునేవారు. మొత్తం మీద నాటి పాలకులకు సాగునీటికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చాయనేది ఇప్పటికీ తెలుగు రాష్ట్రాల్లో సజీవసాక్ష్యాలుగా మిగిలి ఉన్న వేలాది చిన్న నీటివనరులు స్పష్టం చేస్తున్నాయి. స్వాతంత్య్రం వచ్చిన తర్వాత కొంతమేరకు ప్రాముఖ్యత ఇచ్చినా ముఖ్యంగా 1980తర్వాత తగ్గిపోయిందనే చెప్పొచ్చు. తెలుగురాష్ట్రాల్లో దాదాపు 15వేలకుపైగా చెరువులు ఉన్నట్లురికార్డులు చెప్తున్నాయి. పంచాయతీరాజ్ పరిధిలోను మరో లక్షాఅరవైఐదు వేల వరకు చిన్ననీటి వనరులు ఉన్నట్లు అధికారవర్గాలు చెబుతున్నారు. వీటివల్ల సాగయ్యే భూమితక్కువే అయినా భూగర్భజలాలను రీచార్జ్ చేసే ఊటచెరువులుగాఇవిఎంతో ఉపయోగపడేవి. ఇవి రానురాను తగ్గిపోయి రికార్డుల్లో ఉన్న చిన్ననీటి వనరులకు క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవ చెరువులకు తేడా కన్పిస్తున్నది. ఇలా చిన్ననీటి వనరులు అదృశ్యం కావడానికి ప్రభుత్వ విధానాలే కారణమనేది అందరికి తెలిసిందే. కుంటలు, చెరువులు, లోతట్టుభూములు, నిరుపేదలకు సాగుకు అనుమతిఇవ్వడం ద్వారా వారికి జీవనోపాధి, ఇటు ఉత్పత్తులు పెరుగుతాయనే ఆలోచనా విధానానికి అనుగుణంగా శిఖం భూములకు ఏక్‌సాల్ పట్టాలిచ్చినట్లు అధికార వర్గాలు వివరించినా ముఖ్యంగా భూగర్భజలాల విషయంలో అనూహ్యంగా నష్టపోవాల్సి వచ్చింది. జనవాసాలు విస్తరించే కొద్దీ కుంటలస్థానంలో ప్లాట్ల నిర్మాణాలు ఆరంభమయ్యాయి. ఫలితంగా వేలాది చిన్న నీటి వనరులు అదృశ్యమైపోయాయి. మరొకపక్క భూగర్భజలాల వాడకం పెరగడం, ఈ కుంటలు కనుమరుగుకావడంతో నీటి కొరత తీవ్రమైంది. ముఖ్యంగా వేసవిలో పరిస్థితి దారుణంగా తయారవుతున్నది. తెలుగురాష్ట్రాల్లోనే కోట్లాది రూపాయల మంచినీటి వ్యాపారం జరుగుతున్నది. అది యేడాది యేడాదికి పెరిగిపోతున్నది. తెలంగాణలో మిషన్ కాకతీయ ద్వారా కొంతమేరకు కుంటలు మరమ్మత్తులు చేయించినా ఆ ప్రాంతాల్లో భూగర్భజలాలు పెరిగాయనే చెప్పొచ్చు. కానీ చిన్ననీటి వనరులు ఆక్రమణలకు గురికాకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. కమిటీలతో, ప్రకటనలతో సరిపెట్టకుండా ఆచరణలో చూపించాలి. తరతమ భేదం లేకుండా ఎంతటి పెద్ద వారికి చెందిన ఆక్రమణలైనా నిర్దాక్షిణ్యంగా తొలగించాలి. చిన్న నీటి వనరుల పరిరక్షణలో ఆయా పరిధిలోని రైతులను, ప్రజలను భాగస్వామ్యం చేయాలి. ఆనాడు ప్రజల భాగస్వా మ్యంతోనే విజయం సాధిస్తే నేడు అదిలోపించడంతో ప్రకృతిది పైచేయి అవుతుంది.

వాగ్దానం చేయడానికి వెనుకాడే వ్యక్తి, చేసిన వాగ్దానాన్ని తప్పక నిలబెట్టుకుంటాడు.



డబ్ల్యు.ఎమర్సన్

అందరికీ ఆశయాలుంటాయి. కాని కొందరు మాత్రమే ఆలోచిస్తారు. చాలా కొందరు మాత్రమే ఆచరిస్తారు.



రామకృష్ణ పరమహంస

# ప్రజావాక్కు



## రక్షణ కల్పించాలి

హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయం అనుబంధ క్యాంపస్ అయినటువంటి సికింద్రాబాద్ పిజి కళాశాలలో అమ్మాయిలు ఉంటున్న వసతి గృహంలోకి రెండు రోజుల క్రితం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి అందులో ఉండేవారిని భయభ్రాంతులకు గురిచేసిన ఘటన ప్రభుత్వ వసతి గృహాల్లో కొరవడిన రక్షణ చర్యల నిర్లక్ష్యానికి ఇది నిలువుట్టదం. అలాగే ఇటువంటి సంఘటనలు జరిగితే కానీ ప్రభుత్వంసమస్య పరిష్కారానికి సరైన చర్యలు తీసుకోవడం సమంజసం కాదు. కావునా ఇకనైనా అన్ని ప్రభుత్వ యూనివర్సిటీల్లో, వసతి గృహాల్లో రక్షణ సదుపాయాలు మెరుగుపరచాలి. రాత్రి సమయాల్లో కూడా తగినసెక్యూరిటీ సిబ్బందిని నియమించి భద్రత చర్యలను కట్టుదిట్టం చేయాలి. అలాగే హాస్టల్స్ పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలి. రాత్రివేళ్లలో పోలీసు అధికారులు పెట్రోలింగ్ చేస్తూఉంటే ఇటువంటి ఘటనలు పునరావృతం కావు.

-కె.శ్రావణ్, హైదరాబాద్

## వృద్ధిరేటు పెరిగితే ఉపాధి పెరుగుతుందా?

నిజమే గత బడ్జెట్‌లో ప్రభుత్వం కేపిటల్‌ని పెంచినంత మాత్రాన ఉపాధి అవకాశాలు పెరగలేదు అని గణాంకాలు చెబుతున్న తరుణంలో నిరుద్యోగం తొమ్మిది శాతానికిపైన తచ్చాడుతున్న సమయంలో ప్రభుత్వం పెట్టుబడిగా పది లక్షలకోట్లు పెట్టడంవల్ల వచ్చిన మార్పేమీలేదు. ఒకవేళ పెట్టుబడి మాత్రంఫలిస్తే దేశంలో ఉపాధి పెరిగి నిరుద్యోగం తగ్గాలి. కానీ అదేమీ జరగడంలేదు. యూపిఏ పాలనలో 8 శాతంగాఉన్న వృద్ధిరేటు ఇప్పుడు బిజెపి పాలనలో ఆరు శాతానికి మించడం లేదు అంటే ఏమైనట్టు. గత కొద్దిరోజులుగా సజావుగా ఉన్న ఆర్థిక వ్యవస్థ నేడు ఎందుకు వెనుకబడిపోతోంది అంటే యుద్ధాల వల్ల కూడా కావొచ్చు.

-భారత అవినాష్, జనగామ

## ఆర్థిక అసమానతలు తొలిగేదెలా?

గ్రామస్వరాజ్యమని, సర్వమానవ సమానత్వమని వింటూనేఉన్నాం. పేదరికం అడుక్కునే స్థాయినుండి ఆందోళనలు చేసేస్థాయికి చేరుకుంది. ఒక నిరక్షరాస్యుడైన నిరుపేద, అక్షరాస్యుడైన నిరుద్యోగి, ఆరుగాలం శ్రమించే అన్నదాత, తక్కువ జీతంతో బతికే సామాన్యుడు సమాజంలో గౌరవంగా బతకాలంటే పాలకులు ఈ పరిస్థితిని చక్కదిద్దాలి.

-కె.రామారావు, హైదరాబాద్

## అందరికి ఫ్రీ కరెంట్

తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు తమపార్టీ మేనిఫెస్టోలో తాము అధికారంలోకి వస్తే గృహజ్యోతి పథకం కింద నెలకు 200 యూనిట్లు అందచేస్తామని తెలిపింది. తీరా ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చాక ప్రజాపాలన కింద దరఖాస్తులు స్వీకరించి తెల్లరేషన్ కార్డు కలిగిన వారికే వర్తించేట్లు వివిధ షరతులు, నిబంధనలు విధించాలని చూస్తోంది. విద్యుత్‌శాఖ దగ్గర నెలకు 200 యూనిట్లు లోపువాడే సర్వీస్‌ల వివరాలు అందుబాటులో ఉన్నాయి. ఆ సమాచారం ఆధారంగా ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ప్రతి ఇంటికి, ప్రతి సర్వీస్‌కు ఉచిత విద్యుత్ ఇవ్వాలి. తద్వారా మాది చేతల ప్రభుత్వం అని నిరూపించుకోవాలి. లేకుంటే ప్రజాగ్రహం పెల్లుబికి గత ప్రభుత్వానికి పట్టినగతే ఈ ప్రభుత్వానికి పడుతుంది.

-శాగ శ్రీనివాస్, చిన్న పెండ్యాల, జనగామ జిల్లా

## ఇజ్రాయెల్‌కు టెడ్రోస్ విజ్ఞప్తి

ఐక్యరాజ్యసమితి అనుబంధ సంస్థ అయిన ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ గాజ పరిస్థితి చూసి కన్నీళ్లు పెట్టుకున్నారు. అతను పాలస్తీనాపై ఇజ్రాయెల్ దాడిని నిరసిస్తున్నారు. యుద్ధం ఎటువంటి సమస్యలు పరిష్కరించదు సరికదా అది ఇంకా ఆజ్యం పోస్తుంది. సమస్య సమసిపోవాలంటే కాల్పుల విరమణ శ్రేయస్కరం. యుద్ధాలు, కాల్పులు అనేవి అతి భయంకర స్థితికి పౌరులను తీసుకుపోతాయి. నిత్యావసరాలు దొరకవు. పసిపిల్లలు ఆకలితో అల్లాడుతారు. వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడతారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీల పరిస్థితి చూడలేం. అంటూ ఆయన స్వయంగా తను ఎదుర్కొన్న అనుభవాలను వివరించారు. చర్చలు ఫలవంతం కాకపోతే ఏదేశమైనా విపత్కర పరిణామాలకు లోనుకాక తప్పదు.

-కనుక ఎల్లారెడ్డి, అమెరికా

## బిటి రోడ్లు వేయాలి

జోగుళాంబ గద్వాల జిల్లా విఠలపురం నుంచి సాతర్ల దాకా ఉన్న నాలుగు కిలోమీటర్ల రోడ్డును బిటి రోడ్డుగా మార్చాలి. ఈ మార్గం గుండా చాలామంది రాకపోకలు కొనసాగిస్తుంటారు. ఇది మట్టిరోడ్డు కావడంతో ప్రజలు ఇబ్బందికి గురవుతున్నారు. ప్రజలు ఎక్కువగా ఈ మార్గం గుండా రాకపోకలు కొనసాగిస్తున్నారు. కాబట్టి ఈ రోడ్డును బిటి రోడ్డుగా మార్చుటకు అధిక నిధులు విడుదల చేయాలి.

-అరుణసాగర్, జోగుళాంబ, గద్వాలజిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# 'కూటమి'లో బీటలుతో ఏదీ గెలుపుదారి?

**బిజెపిని బలంగా ఎదుర్కోవడానికి ఇండియా కూటమి ప్రజల అజెండాతో ముఖ్యంగా వెనుకబడిన తరగతులు, దళితులు, ఆదివాసీలు, మధ్యతరగతి పేదల సంక్షేమ న్యాయ అజెండాతో పాటు, నిరుద్యోగం, ధరల పెరుగుదల, ఆర్థిక అసమానతలు లాంటి సమస్యలను ప్రజల ముందు పెట్టి బిజెపిని ఎదుర్కోవాలి. ఇండియా కూటమి దక్షిణాదిలో తన బలాన్ని నిలుపుకుంటూ ఉత్తరాది రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలలో పశ్చిమ రాష్ట్రాలైన మహారాష్ట్ర, గుజరాత్‌లలో బలంపెంచుకునే రాజకీయ వ్యూహాలను రూపొందించుకోగలిగితే కూటమి బలం పెరిగే అవకాశం ఉంటుంది. ప్రజలు ఎవరిపక్షాన నిలబడతారో ఎవరిని గెలిపిస్తారో ఫలితాల వరకు వేచిచూద్దాం.**



డాక్టర్ తిరునహరి శేషు

గత రెండు లోక్‌సభ ఎన్నికలలో గెలిచి మూడోసారి గెలుపు దిశగా అడుగులు వేస్తున్న భారతీయ జనతాపార్టీ గెలుపుని అడ్డుకొని 18వ లోక్‌సభ ఎన్నికలలో జయకేతనం ఎగరవేయాలని కాంగ్రెస్‌పార్టీ యూపిఎలోని తన భాగస్వామ్యపక్షాలతో కలిసి బిజెపిని వ్యతిరేకిస్తున్న మరి కొన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని 28 పార్టీలతో ఇండియా కూటమిని ఏర్పాటు చేసింది. కూటమిలో వామపక్షాలు జనతాదళ్ యునైటెడ్ టిఎంసి ఆమ్‌ఆద్మీపార్టీ సమాజ్ వాదిపార్టీ, ఆర్‌ఎల్‌డి లాంటి పార్టీల చేరికతో కూటమి బలం పెరగడమే కాదు భారతీయ జనతాపార్టీకి బలమైన ప్రత్యామ్నాయంగా నిలబడుతుందనే అభిప్రాయాలు కూడా వ్యక్తమైనాయి. భారతీయ జనతాపార్టీని ఓడించాలనే లక్ష్యంతో ఏర్పాటైన ఈ కూటమిని ముందుండి నడిపించడంలో కూటమిలోని పార్టీను సమన్వయం చేసుకుని గెలుపు వ్యూహాలను రూపొందించుకోవడంలో కాంగ్రెస్ విఫలమైనట్లుగా కనిపిస్తుంది. కాంగ్రెస్ పార్టీ సహజ నాన్చుడు ధోరణి మిత్ర ధర్మం పొత్తు ధర్మం పాటించడంలో వైఫల్యం తాను బలపడుతూ మిత్రపక్షాలను బలోపేతం చేసే రాజకీయవ్యూహం కొరవడటం వలన విసుగు చెందిన కీలక భాగస్వామ్య పక్షాలైన సమాజ్‌వాది పార్టీ, తృణమూల్ కాంగ్రెస్ పార్టీ, ఆమ్ ఆద్మీపార్టీ ఒంటరిగా పోటీ చేయాలని నిర్ణయించుకోవడంతో పాటు నితీష్‌కుమార్ కూడా ఇండియా కూటమి నుండి వైదొలిగి భారతీయ జనతాపార్టీతో జతకట్టాలనే ఆలోచన చేస్తుండటంతో కూటమిలో బీటలు ఏర్పడటమే కాదు కూటమి బలహీనపడే అవకాశాలు కూడా కనపడుతున్నాయి. ఇండియా కూటమిలోని పార్టీలు17వ లోక్‌సభలో దరిదాపు 142 మంది లోక్‌సభ సభ్యుల బలాన్ని కలిగి ఉంది. ఈ బలాన్ని సరిగ్గా రెట్టింపు చేసుకోగలిగితే ఇండియా కూటమి కేంద్రంలో అధికారాన్ని చేజిక్కించుకోగలుగుతుంది. దక్షిణాదిలో ఒక్క ఆంధ్రప్రదేశ్‌లో తప్ప మిగతా రాష్ట్రాలైన తమిళనాడు, కేరళ, కర్ణాటక, తెలంగాణలోని 105లోక్‌సభ స్థానాలలో కూటమి బలంగా కనిపించడమే కాదు. మెజార్టీ లోక్‌సభ స్థానాలను కైవసం చేసుకోగలుగుతుంది. బీహార్, జార్ఖండ్ లో ఉన్న 54 లోక్‌సభ స్థానాలలో కూడా కూటమి తన బలాన్ని పెంచుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. బెంగాల్, మహారాష్ట్రలో ప్రస్తుతం ఉన్న 49లోక్‌సభ స్థానాల్లో తన బలాన్ని నిలుపుకోగలిగి ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాది పార్టీ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ పార్టీ తన లోక్‌సభ స్థానాలను పెంచుకోగలిగితే పంజాబ్, ఢిల్లీలో ఆమ్‌ఆద్మీ పార్టీ కూడా తన లోక్‌సభ స్థానాలను మెరుగుపరచుకోగలిగితే ఇండియా కూటమి బలమైన కూటమిగా ఆవిర్భవించే అవకాశాలున్నాయి. ఇండియా కూటమిలోని భాగస్వామ్యపార్టీలు కలిసికట్టుగా నాలుగు వందలకు పైగా లోక్‌సభ స్థానాలలో భారతీయ జనతాపార్టీతో పోటీ పడగలుగుతాయి. రాజకీయంగా నాయకత్వపరంగా చూస్తే ఇండియా కూటమి బలంగానే కనిపిస్తుంది. దరిదాపు 16 రాష్ట్రాల్లోకూటమికి బలమైన నాయకులు నాయకత్వంఉంది. పదిరాష్ట్రాలలో అధికారంలో ఉన్నది కూటమి అధికారంలో ఉన్న ఈ పదిరాష్ట్రాలలో 223లోక్‌సభ స్థానాలున్నాయి. కానీ కూటమిని ఐక్యంగా సమన్వయంతో నడిపేనాయకత్వం మాత్రం కనబడటంలేదు. లోక్‌సభ ఎన్నికలు ముంచుకొస్తున్న ఈ తరుణంలో ఇప్పటివరకు కూటమికి ఛైర్మన్‌ని కానీ కన్వీనర్‌నీ కానీ నియమించుకోలేని స్థితిలో కూటమిఉంది. ఛైర్మన్‌గా మల్లిఖార్జున ఖర్గేని నియమించాలనే ప్రతిపాదన ప్రతిపాదనగానే మిగిలిపోయింది. కన్వీనర్‌గా ఉండటానికి నితీష్ కుమార్ ఇష్టపడలేదు. మరొకవైపు కాంగ్రెస్ పార్టీ వ్యవహారశైలి నచ్చక మిత్రులతో కాంగ్రెస్ వ్యవహరిస్తున్న తీరుతో ప్రధాన పార్టీలైన సమాజ్‌వాది పార్టీ తృణమూల్



కాంగ్రెస్‌పార్టీ ఆమ్ ఆద్మీపార్టీ దాదాపు కూటమి నుండి వైదొలిగి ఒంటరిగా పోటీచేయడానికి సిద్ధపడినాయి. నితీష్‌కుమార్ కూడా కూటమి నుండి వైదొలగాలనే నిర్ణయానికి వచ్చినట్లుగానే కనపడుతుంది. అదేజరిగితే లోక్‌సభ ఎన్నికలలో బిజెపిని ఓడించి అధికారంలోకి రావాలనే కాంగ్రెస్ ఆశలకు ఆదిలోనే హంసపాదు ఎదురవుతుంది. మధ్యప్రదేశ్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ అఖిలేష్ యాదవ్‌తో వ్యవహరించిన తీరుతో బెంగాల్‌లో మమతా బెనర్జీతో సమన్వయం చేసుకోలేకపోవడం, ఢిల్లీ, పంజాబ్, గుజరాత్, హర్యానాలలో ఆమ్ ఆద్మీతో అవగాహనకు రాలేకపోవడంతోపాటు కేరళలో కూడా వామపక్షాలతో సమన్వయం చేసుకోవడం కాంగ్రెస్‌కి కత్తిమీద సామే. దీనికితోడు నితీష్‌కుమార్ వ్యవహారశైలి బీహార్‌లో గందరగోళ పరిస్థితికి దారితీస్తుంది. ఇండియా కూటమిలో కొత్తగా చేరిన తృణమూల్ కాంగ్రెస్ ఆమ్ ఆద్మీ పార్టీసమాజ్‌వాది పార్టీ జేడియులతో సమన్వయం చేసుకోవడంలో కాంగ్రెస్ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తున్నవేళఇండియా కూటమి ఐక్యంగా బిజెపిని ఎదుర్కోగలదా అనే అనుమానాలు రేకెత్తుతున్నాయి. బిజెపిని ఓడించాలనే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం నెరవేరాలంటే కాంగ్రెస్‌పార్టీకి గతంలో అలవాటులేని తన డిఎన్ఏలో లేని త్యాగాలకు సిద్ధపడాలి. లేకపోతే బిజెపిని ఓడించాలనే మాట అటుఉంచి కనీసం పోటీ ఇచ్చేస్థాయిలో కూడా ఉండకపోవచ్చని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, కర్ణాటకలో కాంగ్రెస్ గెలవడంతోపాటు బీహార్‌లో ఆర్‌జెడి కూటమి ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాది పార్టీ కూటమి, మహారాష్ట్రలో అఘాడికూటమి, బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్‌పార్టీ, జార్ఖండ్‌లో జేయంయం కూటమి, తమిళనాడులో డిఎంకే కూటమి, కేరళలో వామపక్షాలతోకలిసి గెలవడానికి కాంగ్రెస్ సహకరించకపోతే బిజెపిని గెలిపించడానికి కాంగ్రెస్ సహకరించినట్లుగానే భావించాలి. గతం నుండి గుణపాఠాలు నేర్చుకొని కాంగ్రెస్ త్యాగాలకు సిద్ధం కాకపోతే రాజకీయంగా కాంగ్రెస్‌పార్టీ భారీ మూల్యం చెల్లించుకునే అవకాశాలే కనపడుతున్నాయి. 1984 తర్వాత కాంగ్రెస్ ఏ ఎన్నికలలోనూ ఒంటరిగా ప్రభుత్వ ఏర్పాటుకు కావలసిన మెజార్టీని సాధించలేదు. 1994లో రాజీవ్ గాంధీ మరణం వలన వచ్చిన సానుభూతితో మైనార్టీ ప్రభుత్వాన్ని 2004, 2009లో భాగస్వామ్యపక్షాలతో మాత్రమే కాంగ్రెస్‌సంకీర్ణ ప్రభుత్వాలను ఏర్పాటు చేయగలిగింది. కీలక రాష్ట్రాలైన బీహార్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, బెంగాల్, మహారాష్ట్రలలో కాంగ్రెస్ తనబలాన్ని పెంచుకోకుండా అధికారాన్ని ఆశించడం పగటి కలగానే భావించాలి. కాబట్టి ఇండియా కూటమిలో భాగస్వామ్య పక్షాలు బలంగా ఉన్న కాంగ్రెస్ పెద్దన్నపాత్రను పోషిస్తూ పట్టువిడుపులతో వ్యవహరించకపోతే కాంగ్రెస్ అధికారాన్ని బంగారు పళ్లెంలో పెట్టి బిజెపికి అప్పగించాల్సివస్తుంది. ఈ దశాబ్దకాలంలో కాంగ్రెస్ సాధించిన చెప్పుకోదగ్గ విజయం ఏమిటంటే 28 పార్టీలతో ఇండియా కూటమిని ఏర్పాటుచేయడమే కాబట్టి బేషజాలకి పోకుండా వ్యూహాత్మకంగా రాజకీయ అవసరాల కోసం అవకాశాల కోసం ప్రత్యర్థిపై పైచేయిసాధించడం కోసం కాంగ్రెస్ త్యాగాలకు సిద్ధపడాలి. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిన తర్వాత ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలకు ముఖ్యంగా నితీష్‌కుమార్, మమతాబెనర్జీ, కేజ్రీవాల్, అఖిలేష్ యాదవ్ లకి బిజెపిని ఓడించేవిషయంలో కాంగ్రెస్‌పై నమ్మకంపోయినట్లుగానే కనిపిస్తుంది. ఈ మూడు రాష్ట్రాలలో ఓటమి అత్యంత వెనుకబడిన వర్గాలకు చెందిన కర్పూరి ఠాకూర్‌కి భారతరత్న ఇచ్చిన తర్వాత కాంగ్రెస్‌పార్టీ బిజెపిని ఓడించలేదనే అభిప్రాయంతో నితీష్‌కుమార్ ఉన్నట్లుగా కనిపిస్తుంది. కూటమి ఏర్పాటులో కీలకంగా వ్యవహరించిన నితీష్‌కుమార్ కూటమి నుండి బయటికివెళ్లిపోతే కూటమికి పెద్ద దెబ్బగానే భావించాలి. కలహాల కాపురంగా మారిన ఇండియా కూటమి బలమైన బిజెపిని ఎలా ఎదుర్కొంటుందనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇండియా కూటమిలో పరిణామాలపై బిజెపి స్పందిస్తూ పెళ్లికి ముందే విడాకులు అని విమర్శించడం చూస్తుంటే యుద్ధానికి ముందే ఇండియా కూటమి చేతులెత్తేసినట్లుగా కనిపిస్తుంది. బిజెపిని బలంగా ఎదుర్కోవడానికి ఇండియా కూటమి ప్రజల అజెండాతో ముఖ్యంగా వెనుకబడిన తరగతులు, దళితులు, ఆదివాసీలు, మధ్యతరగతి పేదల సంక్షేమ న్యాయ అజెండాతోపాటు, నిరుద్యోగం, ధరల పెరుగుదల, ఆర్థిక అసమానతలు లాంటి సమస్యలను ప్రజల ముందు పెట్టి బిజెపిని ఎదుర్కోవాలి. ఇండియా కూటమి దక్షిణాదిలో తన బలాన్ని నిలుపుకుంటూ ఉత్తరాది రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలలో పశ్చిమ రాష్ట్రాలైన మహారాష్ట్ర, గుజరాత్‌లలో బలంపెంచుకునే రాజకీయ వ్యూహాలను రూపొందించుకోగలిగితే కూటమి బలం పెరిగే అవకాశం ఉంటుంది. ప్రజలు ఎవరిపక్షాన నిలబడతారో ఎవరిని గెలిపిస్తారో ఫలితాల వరకు వేచి చూద్దాం. ●

# సూడాన్‌లో తక్షణ కాల్పుల విరమణ అవసరం

డి.జె.మోహన్‌రావు

ఏప్రిల్ 2023న ప్రత్యర్థి మిలిటరీలు, సూడానీస్ ఆర్మ్ ఫోర్సెస్, పారామిలిటరీ ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ మధ్య యుద్ధం చెలరేగినప్పటి నుండి సూడాన్‌లో ఆరు మిలియన్ల మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. ఇంకా 1.7 మిలియన్ల మంది పౌరులు దక్షిణ సూడాన్, చాడ్, ఇథియోపియా, ఈజిప్ట్, సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్, లిబియాలో సరిహద్దుల్లో ఆశ్రయం పొందారు. వారి దుస్థితికి తక్షణ ప్రపంచ దృష్టి, తక్షణ కాల్పుల విరమణ అవసరం. ప్రజలు తమ జీవితాలను గౌరవప్రదంగా పునర్నిర్మించుకోవడానికి వీలుగా సూడాన్‌లో కాల్పుల విరమణ తక్షణమే అవసరం. ఇటువంటి విధ్వంసకర సంఘర్షణతో బాధపడుతున్న లక్షలాది మంది ప్రజల బాధలను మనం తిప్పికొట్టకూడదని ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ మైగ్రేషన్ డైరెక్టర్ జనరల్ తెలిపారు. ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ మైగ్రేషన్ అనేది మైగ్రేషన్ రంగంలో పని చేస్తున్న ప్రధాన ఐక్యరాజ్యసమితి ఏజెన్సీ. ఈ సంస్థ అంతర్గతంగా స్థానభ్రంశం చెందిన వ్యక్తులు శరణార్థులు వలస కార్మికులతో సహా వలసదారుల కోసం కార్యాచరణ సహాయ కార్యక్రమాలను అమలు చేస్తుంది. ఇప్పుడు గతంలో కంటే ప్రాణాలను రక్షించే మానవతా సహాయాన్ని అందించడం కొనసాగించడానికి రికవరీ, దీర్ఘకాలిక పరిష్కారాలవైపు వెళ్లడానికి అన్ని రకాల మద్దతు అవసరమని తెలిపారు. ఐక్యరాజ్యసమితి ఏజెన్సీ ఇప్పటివరకు సూడాన్, పొరుగు దేశాలలో ఒక మిలియన్ మందికిపైగా వ్యక్తులకు, నగదు సహాయంతో, సురక్షితమైన రవాణాను సులభతరం చేసింది. కీలకమైన ఆరోగ్యం, రక్షణ, నీరు, పారిశుద్ధ్యం, పరిశుభ్రత మద్దతును కూడా అందిస్తుంది. సూడాన్‌ను పర్యవేక్షించడానికి యుయన్ హై కమిషన్ నియమించిన మానవ హక్కుల నిపుణులు నౌయిసర్ హింసను తక్షణమే ముగించాలని, పౌర పాలనకు మారాలని పిలుపునిచ్చారు. సూడానీస్ ఆర్మ్‌ఫోర్సెస్, పారామిలిటరీ ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ మధ్య పోరాటం దేశవ్యాప్తంగా వ్యాపిస్తున్నందున, మానవ హక్కులు, అంతర్జాతీయ మానవతా చట్టాల ఉల్లంఘనలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. హింసను అంతం చేయడానికి తుపాకుల నిశ్శబ్దం చేయడానికి ఇరు పక్షాల నాయకులు మరింత రాజకీయ సంకల్పాన్ని ప్రదర్శిం చడం చాలా కీలకం అన్నారు. జాతిపరంగా ప్రేరేపించబడిన హింస, ద్వేషపూరిత ప్రసంగాలు, ముఖ్యంగా డార్ఫర్ ప్రాంతంలో ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్, అనుబంధ అరబ్‌మిలీషియా ఆఫ్రికన్ రెసిస్టెన్స్ గ్రూపులుగా పిలవబడే వాటిలోకి సమీకరించడం కూడా చాలా ఆందోళన కలిగిస్తుంది. మొత్తం మీద 25 మిలియన్లకుపైగా పౌరులకు 14 మిలియన్లకు పైగా పిల్లలతోసహా మానవతా సహాయం రక్షణ అవసరం. సూడాన్ అత్యంత సారవంతమైన భూమి. లక్షలాది మంది తీవ్రమైన ఆకలిని ఎదుర్కొంటున్నారు. అయితే అపారమైన అవసరం ఉన్నప్పటికీ కొనసాగుతున్నశత్రుత్వాలు, నిరంతర అభద్రత మానవతావాద కార్మికులపై దాడులు, బ్యూరోక్రాటిక్ అడ్డంకుల కారణంగా సహాయం అందించడం చాలా సవాలుగా ఉందని నౌయిసర్ పేర్కొన్నారు. సంఘర్షణ ప్రారంభమైనప్పటి నుండి కనీసం 45మంది సహాయ కార్మికులు చంపబడ్డారు. లేదా నిర్బంధించబడ్డారు. దాదాపు అందరూ సూడానీస్ జాతీయులు. ఇంధన కొరత, మానవతా సిబ్బంది సరఫరాల కదలికను ప్రభావితం చేస్తూనే ఉంది. పౌరులను రక్షించే ప్రాథమికబాధ్యత కలిగిన సూడాన్ ప్రభుత్వం, అవసరమైన వారందరికీ తగినంత సహాయం అందేలా చూడాలి. ●

# అయోమయంలో ప్రజాపాలన దరఖాస్తుదారులు!

కైలసాని శివప్రసాద్

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన అభయహస్తం గ్యారంటీల లబ్ధిదారుల ఎంపికకు తెలంగాణ రాష్ట్ర నూతన ప్రభుత్వం ఇటీవల ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించింది. అభయహస్తం గ్యారంటీలకు ఒక కోటి ఇరవై అయిదు లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తు దారులలో కోటీ పది లక్షల మంది అభయహస్తం గ్యారంటీలకు దరఖాస్తు చేసుకోగా మిగిలిన వారు రేషన్ కార్డులు, ఇతర అవసరాల కోసం చేసుకోవడం గమనార్హం. అభయహస్తం గ్యారంటీలలో మహాలక్ష్మి, గృహజ్యోతి పథకాలకు దరఖాస్తు చేసుకున్న కోటిమందికి పైగా మహిళలు ఆపథకాల అమలుకు ఎదురు చూస్తున్నారు. అదే సమయంలోఈ పథకాలను అమలుచేయడంలో ప్రభుత్వ చిత్తశుద్ధిపై దరఖాస్తు దారులలో అనేక అనుమానాలు ఉన్నాయి. స్పష్టత లోపించిన దరఖాస్తుఫారం దరఖాస్తుదారుల డేటా ఎంట్రీలో అధికారులు అనుసరించిన నిర్లక్ష్యవైఖరి, దరఖాస్తు పరిస్థితి తెలుసుకునేందుకు హడావుడిగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పని చేయని వెబ్‌సైట్ దానికి ప్రధాన కారణం. దరఖాస్తు ఫారంలో పూర్తిగా స్పష్టత లోపించింది. ప్రజాపాలన దరఖాస్తు ఫారంచూడగానే సామాన్యమానవునికి సైతం అనేక అనుమానాలు తలెత్తుతాయి. అందుకు తగ్గట్టుగానే దరఖాస్తుఫారంలో ప్రభుత్వం వారు అడిగిన వివరాలలో మొదటి దాంట్లోనే దరఖాస్తుదారులకు అనేక అనుమానాలు కలిగాయి. మొదటి వివరంలో దరఖాస్తుదారుని పేరు అడుగుతూ బ్రాకెట్లోఇంటి యజమాని పేరు అని రూపొందించారు. దాని కింద ఇచ్చిన ఐచ్ఛికాలలో పురుషుడు, స్త్రీ, ఇతరులు అని పొందుపరిచారు. పురుషుడు లేదా స్త్రీలలో ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు అని దానిఅర్థం. పురుషుడు దరఖాస్తు చేసుకునేందుకు అర్హత ఉన్నట్లయితే స్త్రీలు మాత్రమే అర్హులైన మహాలక్ష్మి పథకానికి అర్హత ఉన్న కుటుంబంలోని మహిళ వివరాలు అడుగుతూ బ్రాకెట్లో ఇంటి యజమాని పేరు అని రూపొందించారు. దానికింద ఇచ్చినఐచ్ఛికాలలో పురుషుడు, స్త్రీ, ఇతరులు అని పొందుపరిచారు. పురుషుడు లేదా స్త్రీలలో ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు అని అర్థం. పురుషుడు దరఖాస్తు చేసుకునేందుకు అర్హత ఉన్నట్లయితే స్త్రీలు మాత్రమే అర్హులైన మహాలక్ష్మి పథకానికి అర్హత ఉన్న కుటుంబంలోని వివరాలు అడుగుతూ అదనపు కాలం ఉండాలి. ఆ కాలం లేదు. కనుక రాష్ట్రవ్యాప్తంగా వేలాది పురుషులు వారి పేరుమీద దరఖాస్తు నింపుకుని గంటల తరబడి క్యూలో నిల్చొని దరఖాస్తు సమర్పించారు. అదే విధంగా మహాలక్ష్మి పథకం ద్వారా మహిళకు ఇచ్చే 2500 రూపాయలు అవసరమైన వారు టిక్కుకొట్టమని దరఖాస్తులో ఐచ్ఛికంలో ఇచ్చారు. మహిళల బ్యాంకు ఖాతా వివరాలు అడగలేదు. దాంతో మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు చేసే ఆర్థిక సాయం. బ్యాంకుల ద్వారా చేస్తారా? ఎలా చేస్తారు అనే అనుమానాలు మహిళల్లో బలంగాఉన్నాయి. మహాలక్ష్మి పథకం ద్వారా 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇచ్చే పథకంకొరకు గ్యాస్ నంబర్, గ్యాస్ డీలర్ పేరు, సంవత్సరానికి ఎన్ని సిలిండర్‌లు వాడుతారు. అనే వివరాలు అడిగారు. సంబంధిత గ్యాస్ బిల్ మాత్రం అడుగలేదు. సంవత్సరానికి కుటుంబానికి అవసరమైన సిలిండర్‌లు 500 రూపాయలకు ఇస్తారా? లేక పరిమితి సంఖ్యలోఇస్తారా? పరిమిత సంఖ్యలో ఇస్తేఎన్ని సిలిండర్‌లు ఇస్తారు? అనేటటువంటి ఈ పథకంలో ఉన్న అనేక అనుమానాలకు ఇంతవరకు స్పష్టతలేదు. రైతు భరోసా పథకం కింద ఇచ్చే పదిహేను వేల రూపాయ ఆర్థికసహాయం కొరకు రైతు, కౌలుదారులు, పట్టాదారు పాసు పుస్తకం నంబర్, సర్వేనంబర్, విస్తీర్ణం వివరాలు అడిగారు. సంబంధిత పత్రాలుమాత్రం అడగలేదు. కొత్తవారు మాత్రమే చేసుకోవాలా ? అనే దానిపై స్పష్టత లేకపోవడంతో ప్రస్తుతం రైతుబంధు పొందే రైతులు కూడా వేలాది మంది దరఖాస్తు చేసుకున్నారు. ప్రస్తుతం రైతుబంధు పొందేవారు తిరిగి రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోనవసరం లేదు. అని దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ప్రారంభించిన మూడు రోజుల తరువాత స్వయంగా ముఖ్యమంత్రి చెప్పినా అప్పటికే ప్రస్తుతం రైతుబంధు పొందుతున్న వేలాదిమంది రైతులు క్యూలోనిల్చొని రైతుభరోసా పథకానికి దరఖాస్తు చేసుకున్నారు. ప్రస్తుతం పింఛను పొందుతున్నవారు మళ్లీ చేయూత పథకానికి ధరఖాస్తు చేసుకోనవసరం లేదు. అని పొందుపరచిన వారు రైతు భరోసా పథకానికి స్పష్టత ఇవ్వడం విస్మరించడం ఆశ్చర్యకరం. అదే విధంగా వ్యవసాయ కూలీలకు చేసే ఆర్థిక సహాయం కొరకు ఉపాధి హామీ కార్డు నంబర్ అడిగారు కానీ సంబంధిత పత్రం మాత్రం అడగలేదు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇళ్లులేని అర్హులైన వారికి ఇంటి నిర్మాణానికిఆర్థిక సహాయం కొరకు టిక్కుకొట్టమని దరఖాస్తులో పొందుపరిచారు. దీని ప్రకారం ఇంటిస్థలం ఉన్నవారికే అయిదు లక్షల రూపాయలు ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తుందని అర్థమవుతుంది. ఇంటిస్థలం లేనివారి ప్రస్తావన దరఖాస్తులో ఎక్కడా ప్రస్తావించిన దాఖలాలులేవు. తెలంగాణ రాష్ట్రసాధన కొరకు ఉద్యమాలుచేసిన, అమరులైనవారికి 250గజాల ఇళ్లస్థలం ఉచితంగా ఇచ్చేందుకు వారి యఫ్.ఐ.ఆర్ నంబర్, సంవత్సరం, డెత్ సర్టిఫికెట్ నంబర్‌లు అడిగారు. దానిపై కూడా సంబంధిత కుటుంబాల నుంచి అనేక విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గృహజ్యోతి ద్వారా ఇచ్చే 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు పథకానికి కేవలం విద్యుత్ సర్వీస్‌నంబర్ మాత్రమే అడిగారు. సంబంధిత బిల్లు మాత్రంఅడగలేదు. అభయహస్తం దరఖాస్తు ఫారంకు కేవలం ఆధారకార్డు, రేషన్ కార్డు జిరాక్స్ కాపీలు మాత్రమే జతపరచమని నిబంధన పెట్టారు. కేవలం ఆధార కార్డు, రేషన్‌కార్డులతో అభయహస్తం గ్యారంటీలకు అన్నింటికీ లబ్ధిదారులను ఎలాఎంపిక చేస్తారో మేధావులకుసైతంఅంతు చిక్కడం లేదు. దరఖాస్తుదారుల డేటాఎంట్రీనిజనవరి 17వ తేదీ పూర్తిచేయమని ప్రభుత్వం సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. కేవలం పది రోజులలో కోటికి పైగా దరఖాస్తుల డేటాను ఎంట్రీచేయడం కష్టంగా భావించిన అధికారులు ఆ బాధ్యతను ప్రైవేటువ్యక్తులకు అప్పగించారు. ప్రైవేటువ్యక్తులచేతిలోని అభయహస్తం దరఖాస్తులుబ్రిడ్జిలపై, రోడ్లపై ద్విచక్రవాహనాలలో తీసుకుపోతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో తెగచెక్కర్లు కొట్టాయి. ఇకనైనా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో జరుగుతున్న తప్పులను సరిదిద్ది, విధి విధానాలపై స్పషత ఇచ్చి యుద్ధ ప్రాతిపదికన అర్హులైన దరఖాస్తు దారులందరికీ అభయహస్తం గ్యారంటీలు అమలు చేయవలసిన బాధ్యత ప్రభుత్వానిదే. ●

# పిల్లల రిపోర్ట్ కార్డ్..మీ విజిటింగ్ కార్డ్ కాదు

## 'పరీక్షా పే చర్చ'లో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, జనవరి 29:** పరీక్షల ముందు విద్యార్థుల్లో ఒత్తిడి పోగొట్టేందుకు ప్రధాని మోడీ సోమవారం 'పరీక్షా పే చర్చ' కార్యక్రమం నిర్వహించారు. ఢిల్లీలోని భారత మండపంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా పిల్లలకు ప్రధాని పలు సలహాలు, సూచనలిచ్చారు.

పరీక్షల సమయంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులపై ఒత్తిడి పెంచకూడదన్నారు. 'మీ పిల్లలను మరొకరితో పోల్చకూడదు. అది వారి భవిష్యత్తుకు హాని కలిగిస్తుంది. ఇతర పిల్లలను పోలుస్తూ తల్లిదండ్రులు, టీచర్లు, బంధువులు ఇలా ప్రతి ఒక్కరి నుంచి వచ్చే రన్నింగ్ కామెంట్రీతో విద్యార్థులు ప్రతికూల ఆలోచనల్లోకి వెళ్తారు. అది వారి మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. కొంతమంది తల్లిదండ్రులు వారి పిల్లల ప్రోగ్రెస్ రిపోర్టును తమ సొంత విజిటింగ్ కార్డుగా భావిస్తారు. ఎవరినైనా కలిసినప్పుడు లేదా ఎక్కడికైనా వెళ్లినప్పుడు వారి పిల్లల గురించి గొప్పగా చెబుతారు. అది కరెక్ట్ కాదు' అని తల్లిదండ్రులకు ప్రధాని సూచించారు.

'ఉపాధ్యాయులు తమ పనిని కేవలం ఉద్యోగంగా భావించకూడదు. విద్యార్థుల జీవితాలను బలోపేతం చేసే సాధనంగా మార్చుకోవాలి' అని ఉపాధ్యాయులకు ప్రధాని సూచించారు. 'పోటీ, సవాళ్లు మన జీవితంలో ఎంతో ప్రేరణ కలిగిస్తాయి. కానీ అవి ఆరోగ్యకరంగా ఉండాలి. ఏ విషయంలోనూ పక్క వాళ్లతో పోటీ పడొద్దు. మీతో మీరే పోటీపడండి' అని విద్యార్థులకు తెలిపారు.

'విద్యార్థులు మన దేశ భవిష్యత్తును నిర్మిస్తారు. ఇప్పటి పిల్లల్లో సృజనాత్మకత ఎక్కువగా ఉంది. అందువల్ల ఈ ప్రోగ్రామ్ నాక్కూడా పరీక్ష లాంటిదే' అని మోడీ వ్యాఖ్యానించారు. గత కొన్నేళ్లుగా ప్రధాని మోడీ ఈ 'పరీక్షా పే చర్చ' కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కొవిడ్ కారణంగా నాలుగో ఎడిషన్‌ను ఆన్‌లైన్‌లో నిర్వహించారు. యేటా ఈ ప్రోగ్రామ్‌కు విద్యార్థులు, ఒక టీచర్‌తో పాటు కళా ఉత్సవ్ విజేతలు హాజరయ్యారు.




## ఎవరెస్టు ఎక్కిన రెండేళ్ల చిన్నోడు

**న్యూఢిల్లీ, జనవరి 29:** మాటలు నేర్చుకునే వయసులో బ్రిటీష్‌కు చెందిన రెండేళ్ల బుడ్డోడు టాట్ కార్టర్ అందరినీ ఆశ్చర్యపరిచే పనిచేశాడు. ప్రపంచంలోనే అత్యంత పిన్న వయస్కుడైన పర్వతారోహకునిగా టైటిల్‌ను దక్కించుకుని అందరి దృష్టిని తనవైపు తిప్పుకున్నాడు. ఎవరెస్ట్ బేస్ క్యాంప్‌ను చేరుకున్న అతి పిన్న వయస్కునిగా టాట్ కార్టర్ నిలిచాడు. గతంలో చెక్ రిపబ్లిక్‌కు చెందిన నాలుగేళ్ల చిన్నారి ఎవరెస్ట్ బేస్ క్యాంపుకు చేరుకుని అందరినీ ఆశ్చర్యపరిచింది. తాజాగా టాట్ కార్టర్ సాధించిన విజయంపై అతని తల్లిదండ్రులు సంతోషంలో మునిగితేలుతున్నాడు. ఈ ఘనత సాధించేందుకు టాట్ కార్టర్‌కు శ్వాస సంబంధిత శిక్షణ అందించామన్నారు. దీనికి తోడు టాటన కార్టర్‌కు ఎవరెస్టు అధిరోహణ సమయంలో ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు అందించామన్నారు. టాట్ కార్టర్ తన తల్లిదండ్రులతో పాటు ఎవరెస్ట్ బేస్ కాయ్యాప్‌కు చేరుకున్నాడు. ఈ సందర్భంగా టాట్ కార్టర్ తండ్రి ఒక ప్రకటనలో తమ కుటుంబం యేడాదిగా ఆసియా పర్యటనలో ఉన్నదని, తన కుమారుడు టాట్ కార్టర్ 2023, అక్టోబరు 25న తమతో పాటు ఎవరెస్టును అధిరోహించాడని తెలిపారు. తాను స్కాట్లాండ్‌లోని గ్లాస్గో నగరంలో నివాసముంటున్నానని, ఓ ప్రైవేట్ కంపెనీలో సేల్స్ మేనేజర్‌గా పనిచేస్తున్నానని ఆయన తెలిపాడు. తాము శ్రీలంక, నేపాల్, మాల్దీవులతో సహా అనేక దేశాలను సందర్శించామని, ఎప్పటికప్పుడు వైద్య నిపుణుల సూచనలు, సలహాలు తీసుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలిపారు.

## ఇడి ఎదుట హాజరైన లాలూప్రసాద్

**పాట్నా, జనవరి 29:** ల్యాండ్ ఫర్ జాబ్ స్కామ్ కేసులో రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్జేడీ) అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ సోమవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) ముందు హాజరయ్యారు. సోమవారం ఉదయం 11 గంటలకు ఆయన ఇడి కార్యాలయానికి చేరుకున్నారు. సోమవారం ఉదయం 11:30 గంటలకు విచారణ ప్రారంభమైంది. ఈ కేసులో నిందితులుగా ఉన్న మిషా భారతి, ఆయనకుమార్తెకూడా ఇడి కార్యాలయానికి వచ్చారు. పెద్ద సంఖ్యలో ఆర్జేడీ కార్యకర్తలు కూడా ఇడి కార్యాలయం వెలుపల గుమిగూడారు. కార్యాలయం బయట బైఠాయించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలుచేశారు. జనవరి 19న లాలూయాదవ్ ఆయన కుమారుడు తేజస్వి యాదవ్‌లకు ఇడి సమన్లు జారీచేసింది. పాట్నాలోని లాలూ యాదవ్ భార్య రబ్రీ దేవి నివాసానికి ఇడి నోటీసును అందచేసింది. జనవరి 29, 30 తేదీల్లో తమ ఎదుట హాజరుకావాలని కోరింది. ఇడి చర్యను ఆర్జేడీ నాయకత్వం విమర్శించింది. ప్రతిపక్షాలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం ఏజెన్సీలను ఉపయోగిస్తోందని ఆరోపించారు. 'ఇది కొత్త విషయం కాదు, తమతో సహకరించని పార్టీలకు కేంద్రం ఇడి సమన్లను పంపిస్తుంది. ఎక్కడికి వెళ్లినా ఇడికి సహకరించి, వారి ప్రశ్నలకు సమాధానాలు ఇస్తున్నాం' అని మిసా భారతి తెలిపారు.

## మూడో ప్రపంచయుద్ధం అంచున ఉన్నాం: ట్రంప్



**వాషింగ్టన్, జనవరి 29:** జోర్డాన్‌లోని తమ దేశ సైనిక స్థావరంపై డ్రోన్ దాడుల్లో ముగ్గురు సైనికులు ప్రాణాలు కోల్పోవడాన్ని అమెరికా తీవ్రంగా పరిగణించింది. వీటిని దీటుగా స్పందిస్తామని అధ్యక్షుడు జో బైడెన్ ఇప్పటికే హెచ్చరించారు. ఈ పరిణామాలపై స్పందించిన మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, అగ్రరాజ్యానికి ఇదో భయంకరమైన రోజు అన్నారు. బైడెన్ విదేశీ విధానంపై తీవ్ర విమర్శలు గుప్పించిన ఆయన, అమెరికా బలహీనంగా మారిపోయిందని విమర్శించారు. మనం మూడో ప్రపంచ యుద్ధం అంచున ఉన్నామని హెచ్చరించారు. తాను అధ్యక్షుడిగా ఉంటే ఇటువంటి ఘటనలు చోటుచేసుకునేవి కాదన్నారు. 'బైడెన్ ప్రభుత్వ బలహీనత కారణంగా ఈ విషాదం చోటు చేసుకుంది. నేను అధ్యక్షుడిగా ఉంటే ఇటువంటిది సంభవించే అవకాశమే లేకపోయేది. ఉక్రెయిన్ యుద్ధం కూడా జరిగేది కాదు. ప్రపంచవ్యాప్తంగా శాంతి నెలకొనేది. దీనికి విరుద్ధంగా ప్రస్తుతం మనం మూడో ప్రపంచ యుద్ధం అంచున ఉన్నాం' అని సొంత సామాజిక మాధ్యమం 'ట్రూత్'లో డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. తాను పదవి నుంచి దిగిపోయే సమయానికి ఇరాన్ చాలా బలహీనంగా ఉండేదన్నారు. కానీ బైడెన్ వచ్చిన తర్వాత ఆ దేశానికి వేలకోట్లడాలర్లు వెళ్తున్నాయని, తద్వారా మధ్యప్రాచ్యంలో రక్తపాతానికి కారణమవుతోందని ఆరోపించారు. ట్రంప్ చేసిన వ్యాఖ్యలను బైడెన్ ప్రభుత్వం తిప్పికొట్టింది. జాతీయ భద్రతను రాజకీయం చేయాలని ప్రయత్నిస్తోన్న వారి మాటలు అశాస్త్రీయంగా ఉన్నాయని పేర్కొంది. అంతేకాకుండా ఇటువంటివి దేశ భద్రతకు హానికరమని పేర్కొంది. ఇదిలా ఉండగా, సిరియా సరిహద్దులోని ఈశాన్య జోర్డాన్‌లో ఉన్న అమెరికా సైనిక స్థావరంపై డ్రోన్ దాడి జరిగింది. ఆ ఘటనల్లో ముగ్గురు సైనికులు ప్రాణాలు కోల్పోగా, 34 మంది గాయపడ్డారు. వీరిలో ఎనిమిది మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. ఇరాన్ మద్దతున్న మిలిటెంట్ గ్రూపులు ఈ దాడికి పాల్పడినట్లు అమెరికా భావిస్తోంది. వీటిని ఖండించిన ఇరాన్, ఇందులో తమ ప్రమేయం లేదని తెలిపింది.

## జార్ఖండ్ సిఎం ఆచూకీ తెలియడంలేదు: ఇడి

**న్యూఢిల్లీ, జనవరి 29:** జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్ ఆచూకీ తెలియడంలేదని ఇడి అధికారులుప్రకటించారు. ఇడి అధికారుల బృందం సోమవారంఉదయం జార్ఖండ్ సిఎం హేమంత్‌సోరెన్ నివాసానికి వెళ్లారు. అయితే ఆయన తన నివాసంలో అందుబాటులో లేరు. ఇప్పటివరకూ తొమ్మిది సార్లు సమన్లుజారీచేసిన ఇడి అధికారులు ఇక ఆయన ఆచూకీ తెలియడం లేదని ప్రకటించారు.

అర్ధరాత్రి వేళలోనే ఆయన తన నివాసం నుంచి బయటికి వెళ్లిపోయారని, ఆయన ఎక్కడ ఉన్నదీ నిర్దిష్టమైన ప్రాంతం తెలి యడంలేదని, అయితే దర్యాప్తు కొనసాగుతోం దని ఇడి అధికారులు వెల్లడించారు. భూకుంభ కోణానికి సంబంధించి దర్యాప్తుచేస్తున్న ఇడి అధి,కారులు సోరెన్ ఢిల్లీ నివాసంలో కూడా తనిఖీలు చేసారు. అక్కడ కూడా ఆయన ఆచూకీ తెలియ డంలేదని తేలింది. సోరెన్ ఈడీ అధికారులు జారీచేసిన సమన్లను తొమ్మిదిసార్లు తప్పించు కున్నారు. ఈసారి జనవరి 29 లేదా 31వ తేదీ అందుబాటులో ఉండేదీ లేనిదీ తెలియజేయాలని ఇడి ప్రకటించింది. ఈసారి ఇక విచారణకు రాకుంటే ఆయన అరెస్టు తప్పదనే దర్యాప్తు వర్గాలు చెపుతున్నాయి. జనవరి 31వ తేదీ తనను ప్రశ్నించవచ్చని సోరెన్ తన సమ్మతిని తెలియజేసారు. ఆరోజు దర్యాప్తు అధికారుల ముందుకు వస్తానని చెప్పారని సిఎంఒ కార్యాలయం చెపుతోంది. ఈలోపు సోరెన్ తనకు ఉన్న అన్ని లీగల్ మార్గాలను అన్వేషిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే ఢిల్లీలో ఒక సీనియర్ న్యాయవాదినికలుసుకున్నట్లు తెలుస్తోంది. ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఆయన కోర్టు నుంచి ఉత్తర్వులు తీసుకోనున్నట్లు తెలుస్తోంది. సోరెన్ హాజరుకానిపక్షంలో ఇడి ఆయన వాంగ్మూలం నమోదుచేయలేదు. ఆ తర్వాత ఏడుగురు ఇడి అధికారులు జార్ఖండ్ భవన్‌కువెళ్లి సోరెన్ ఆచూకీకోసం వాకబుచేసారు.

విశ్వసనీయ సమాచారం ప్రకారం సోరెన్ ఒంటి గంటకు బయలుదేరి తిరిగి రాత్రి మళ్లీ 8.30 గంటలకు వచ్చినట్లు తెలుస్తోంది. నలుగురు ఇడి అధికారులు ఇప్పటికేసోరెన్‌నివాసంలో ఉన్నారు. ఆయన డ్రైవర్‌నుకూడా ప్రశ్నించారు. ఈనెల 20వ తేదీనే ఈడీ అధికారులు మొదటిసారి సోరెన్ విచారణ నివేదికను నమోదుచేసారకు. రాంచిలోని అధికారిక నివాసంలోనే ఆయన నుంచి విచారణ నివేదిక తీసుకున్నారు. మనీలాండరింగ్ నిరోధక చట్టంకింద ఆయన్ను ఈడీ విచారణచేస్తోంది. మొదటిసారి ఇడి అధికారులు ఏడు గంటలపాటు ఆయనపై ప్రశ్నల వర్షం కురిపించారు. ఇప్పటికే కోర్టును ఆశ్రయించిన సోరెన్‌కు జార్ఖండ్ హైకోర్టు ఆయన దాఖలుచేసిన పిటిషన్‌ను డిస్మిస్‌చేసింది. సోరెన్ ప్రెస్ సలహాదారు నివాసంపై ఈడీ అధికారులు దాడులుచేసారు. మరో మాజీ ఎమ్మెల్యే ఇంటిని కూడా సోదాచేసారు. 2022 నుంచి ఈడీ అధికారులు వందకోట్ల విలువైన భూకుంభకోణంపై దర్యాప్తుచేస్తున్నారు. అక్రమ మైనింగ్ ద్వారా సోరెన్ వందకోట్లమేర ఆర్జనచేసారన్నది అభియోగం. ఈకేసులో ఇప్పటివరకూ ఇడి 14 మందిని అరెస్టుచేసింది.

## అదే జరిగితే.. మూడో ప్రపంచ యుద్ధమే: జెలెన్‌స్కీ

**బెర్లిన్, జనవరి 29:** రష్యాతో జరుగుతున్న ఘర్షణ మూడో ప్రపంచ యుద్ధానికి దారితీసే ప్రమాదం ఉందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ హెచ్చరించారు. అమెరికాసహా అనేక దేశాలు తమకు మద్దతుగా నిలుస్తున్న నేప థ్యంలో ఏమైనా జరగొచ్చని వ్యాఖ్యానించారు. ఈ విషయం జర్మనీ ఛాన్సలర్ ఒలాఫ్ షోల్జ్‌కు కూడా తెలుసని పేర్కొన్నారు.

ఒకవేళ నాటో కూటమిలోని సభ్య దేశంపై రష్యా దాడి చేస్తే, అది మరో ప్రపంచ యుద్ధానికి నాందిగానే భావించాల్సి ఉంటుందన్నారు. జర్మనీ పర్యట నలో ఉన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బెర్లిన్ నుంచి టారస్ క్రూజ్ క్షిపణులు అందకపో వడంపై తాను పెద్దగా నిరాశ చెందలేదని జెలెన్‌స్కీ అన్నారు.

## సాహసం మిగిల్చిన విషాదం

**బ్యాంకాంక్, జనవరి 29:** సమయానికి పారాచూట్ తెరుచుకోకపోవడంతో ఓ స్కైడైవర్ ప్రాణాలు కోల్పోయారు. థాయ్‌లాండ్‌లోని పట్టాయా ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. స్థానిక మీడియా కథనాల ప్రకారం, బ్రిటన్‌లోని కేంబ్రిడ్జ్‌షైర్‌కు చెందిన నాథీ ఒడిన్సన్ (33) స్కైడైవింగ్ చేసేందుకు శనివారం పట్టాయాలోని ఓ రిసార్టుకువచ్చాడు. తనస్టంట్‌కోసం ముందస్తు అనుమతి తీసుకోలేదు. కిందనుంచిఅతడి స్నేహితుడు విడియో తీస్తుండగా ఓ భవనం 29వ అంతస్తు నుంచిదూకాడు. కానీసమయానికి పారాచూట్ తెరుచుకోలేదు. దాంతో అతడు వేగంగా ఓ చెట్టును తాకి, నేలపై పడిఅక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయాడని వైద్యులు నిర్ధారించారు.

## చిన్నారులపై లైంగిక హింసకేసులు 96% పెరుగుదల



**న్యూఢిల్లీ, జనవరి 29:** దేశంలో చిన్నారులపై లైంగిక హింస కేసులు భారీగా పెరుగుతున్నాయి. 2016 నుంచి 2022 వరకూ ఉన్న గణాంకాలనుచూస్తే 96శాతం కేసులు పెరిగినట్లు జాతీయ క్రైమ్ రికార్డుల బ్యూరో వెల్లడించింది. బాలలహక్కులపై అవగాహనపెరగాల్సి ఉందని, బాలల హక్కులసంస్థ ఎన్జీఒ క్రైం ప్రతినిధి సుబేందు భట్టాచార్జీ మాట్లాడుతూ ఇందుకు సంబంధించి ప్రజల్లో అవగాహన పెంచాల్సి న అవసరం ఉందని అన్నారు.

ఆన్‌లైన్ పోర్టళ్లు, పటిష్టమైన హెల్ప్‌లైన్లను ఏర్పాటుచేసి వెంటనే ఫిర్యాదులు అందేటట్లు అవగాహన పెంచాలని ఈకేసుల విచారణకు ప్రత్యేక ఏజెన్సీలను నియ మించాల్సి న అవసరం ఎంతో ఉందని భట్టాచార్జీ తెలిపారు. 2016 నుంచి క్రై సంస్థ నిర్వహించిన సర్వేప్రకారం చూస్తే కేసులు భారీగాపెరిగాయి. 2021-2022 సంవత్సరాల్లోకూడా 6.9శాతం కేసులుపెరిగాయి. ఐపిసి, ఇతర స్థానిక చట్టాల ప్రకారంచూస్తే మొత్తంగా ఐదేళ్ల కాలంలో 96.8 శాతం కేసులు పెరిగినట్లు తేలింది. 2022లో 38,911 కేసులు నమోదయ్యాయి. 2021లో 36,381 కేసులు నమోదు అయినట్లు తేలింది. అదే 2020లో 30,705 కేసులు, 2019లో 31,132 కేసులు, 2018లో 30,917 కేసులు చొప్పున చిన్నారులపై లైంగిక దాడుల కేసులు నమోదయ్యాయి. 2017లో 27,616 కేసులు నమోదుకాగా 2016లో 19,765 కేసులు నమోదయినట్లు ఎన్సీఆర్బీ గణాంకాలు చెపుతున్నాయి. గతంకంటే ఈనేరాలపై అవగాహన పెరిగిందని,ఫిర్యాదుల సంఖ్యపెరిగిందంటే బాధితుల్లో అవగాహన పెరుగుతున్నట్లు భావించాలని భట్టాచార్జీ అన్నారు.

అయితే హైప్రొఫైల్ కేసుల విచారణలో పౌరసంఘాలు, వివిధ మతా లకు చెందిన సంఘాలను కూడా భాగస్వాము లను చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఫిర్యా దులు చేస్తే సమాజంలో పరువు పోతుందన్న భావననుంచి మరింతగా బయటకు రావాల్సి ఉంటుందని, అలాగే కులపంచాయతీలతో పరిష్కారాలను పక్కనపెట్టాలని, అటువంటి వాటిపై కఠిన శిక్షలు వేయాల్సి ఉంటుందన్నారు. ఐపిసితో పాటుప్రత్యేక చట్టాలు పోక్సో వంటి చట్టాలపైనా అవగాహన మరింతపెంచాలన్నారు.

## లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేయడంలేదు

### మాజీ సిఎం ఎం దిగ్విజయ్‌సింగ్

**రాజ్‌ఘర్(ఎంపి), జనవరి 29:** మధ్యప్రదేశ్ కాంగ్రెస్ వృద్ధనేత మాజీముఖ్యమంత్రి దిగ్విజయ్ సింగ్ తాను వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేయడం లేదని ప్రకటించారు. తాను ఇప్పటికే రాజ్యసభ సభ్యుడిని అని అందువల్ల తాను తిరిగి లోక్‌సభకు పోటీచేసే ప్రసక్తిరాద న్నారు. మరో రెండేళ్లపాటు తన పదవీకాలం ఉందని అందువల్ల లోక్‌సభకు పోటీచేయనని రాజ్‌ఘర్ జిల్లాలోని కిల్చిపూర్‌ప్రాంతంలో ఆయన మీడియాకు చెప్పారు. 2019లో భోపాల్‌స్థానం నుంచి ఆయన పోటీచేసారు. అయితే బిజెపికి చెందిన ప్రగ్యాసింగ్ టాకూర్ చేతిలో 3.65 లక్షల ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. రాజ్‌ఘర్ లోక్‌సభ స్థానం దిగ్విజయ్‌సింగ్ స్వస్థలంలోనిదే కావడం గమానర్హం. గుణ జిల్లాలోని రాఘోఘర్ అసెంబ్లీస్థానంనుంచే ఆయన పోటీచేసేవారు. ఈ అసెంబ్లీ సెగ్మెంట్ రాజ్‌ఘర్ పార్లమెంటరీ స్థానంపరిధిలో ఉంది. రాజఘర్‌లోక్‌సభ నియోజక వర్గానికి సంబంధించి పార్టీ హైకమాండ్ నిర్ణయిస్తుందని దిగ్విజయ్ వెల్లడించారు. మధ్యప్రదేశ్‌లోమొత్తం 29 లోక్‌షభ స్థానాలున్నాయి. బిజెపి వీటిలో 28 స్థానాల్లో కొనసాగుతుంటే కాంగ్రెస్ పార్టీ ఒకే ఒక్కస్థానంలో గెలిచింది.

## భారత్‌తో మెక్రాన్ బిగ్ డీల్

### ఫ్రాన్స్‌తో బంధంపై చైనా కీలక నిర్ణయం



**బీజింగ్, జనవరి 29:** భారత గణతంత్ర వేడుకలకు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మెక్రాన్ ముఖ్య అతిథిగా హాజరైన విషయం విదితమే. ఈ సందర్భంగా రక్షణ రంగంలో ఉమ్మడి సహకారంపై ఇరు దేశాల మధ్య కీలక ఒప్పందాలు జరిగాయి. ఈ పరిమాణాలు చైనాను ఆందోళనకు గురిచేసినట్లున్నాయి. వెంటనే ఫ్రాన్స్‌తో బంధాన్ని మరింత బలోపేతం చేసుకునేందుకు బీజింగ్ సిద్ధమైంది. స్వయంగా చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ దీనిపై ప్రకటన చేయడం విశేషం. చైనా, ఫ్రాన్స్ మధ్య దౌత్య సంబంధాలకు 60 యేళ్లు పూర్తయిన సందర్భంగా బీజింగ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిన్‌పింగ్ ప్రసంగించారు. "ప్రస్తుతం ప్రపంచం మరోసారి క్లిష్టమైన సవాళ్లను ఎదుర్కొంటున్న వేళ, మానవాళి భద్రత, అభివృద్ధి, శ్రేయస్సు, శాంతి కోసం ఇరు దేశాలు సంయుకనతంగా కొత్త మార్గాన్ని ఆవిష్కరించాల్సి న అవసరం ఉంది. ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి చైనా ఎంతో ప్రాముఖ్యతను ఇస్తుంది. ఇరుదేశాల మధ్యవ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత పటిష్టంచేసుకునేందుకు, కొత్త శిఖరాలకు తీసుకెళ్లేందుకు ఈ వేడుక మంచి అవకాశంగా భావిస్తున్నా' అని వ్యాఖ్యానించారు. అనంతరం చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ మాట్లాడుతూ, 'ఫ్రాన్స్ నుంచి అత్యుత్తమ నాణ్యత గల ఉత్పత్తుల దిగుమతులను పెంచుకుంటాం. ఆ దేశ సేవలను మరింత విస్తరించుకుంటాం. చైనా కంపెనీలకు మెక్రాన్ సర్కారు కూడా ఇలాంటి వ్యాపార అవకాశాలనే కల్పిస్తుందనే ఆశిస్తున్నాం' అని పేర్కొన్నారు. న్యూఢిల్లీకి ఫ్రాన్స్ కీలకమైన రక్షణ భాగ స్వామిగా మారుతున్న వేళ, మెక్రాన్ పర్య టన బీజింగ్‌కు కంటగింపుగా మారింది. ఈ పర్యటన సందర్భంగా భారత్, ఫ్రాన్స్ మధ్య పలు కీలక ఒప్పందాలు జరిగాయి. రక్షణ ఉత్ప త్తుల అభివృద్ధి, తయారీతో పాటు సైనిక అవసరాలకు సాంకేతిక సహకారం అందించుకో వడానికి ఓ రోడ్‌మ్యాప్ రూప కల్పనపై ఇరు దేశాలు నిర్ణయానికి వచ్చాయి. దీంతో పాటు వ్యూహాత్మక హిందూ మహా సముద్రం, ఇండో- పసిఫిక్ ప్రాంతంలో పరస్పరసహకారంపైనా మెక్రాన్, మోడీ చర్చలు జరిపారు. ఇది డ్రాగన్‌ను కలవరపెడుతోంది.

## మాల్దీవుల అధ్యక్షుడి పదవీచ్యుతికి కసరత్తులు

**మాలే,జనవరి 29:** చైనాకు అనుకూలంగా వ్యవహరిస్తున్న మాల్దీవుల అధ్యక్షుడు మహమ్మద్ మొయిజ్జును పదవీచ్యుతుణ్ణిచేసేందుకు ప్రతిపక్షం బలంగా ప్రయత్నిస్తోంది. మాల్దీవియన్ డెమొక్రటిక్‌పార్టీకి పార్లమెంటులో మెజార్టీ ఉంది. ఈమేరకు సంతకాలసేకరణ ఇప్పటికే ప్రారంభించింది. అభిశంసన తీర్మానంప్రవేశ పెట్టేందుకు ఎండిపి గట్టిపట్టుదలతో ఉంది. మొయిజ్జు తనకు తానుగా ఏకపక్షంగా చైనా సానుకూలపోకడలుఅనుసరిస్తున్నారని, మాలేలో లంగరువేసేందుకు చైనా నిఘా నౌకకు అనుమతించడంపై ప్రతిపక్షం మండిపడుతోంది. ఇప్పటికే పార్లమెంటులో ఎంపిలు బాహాబాహీకి దిగి పిడిగుద్దులు కురిపించుకున్నారు. ఆ తర్వాతనే ప్రతిపక్షం పదవీచ్యుతి కార్యాచరణకు దిగివచ్చింది. పార్లమెంటు ఆమోదంక ఓసం ఇందుకు సంబంధించి ఆదివారం జరగాల్సి ఉండగా ప్రభుత్వ ఎంపిలమధ్యనే హింసాత్మక ఘర్షణ ప్రారంబం అయింది. పిపిఎం, పిఎన్‌సి పార్టీల మధ్యనే భారీఎ త్తున ఘర్షణ చెలరేగిన సంగతి తెలిసిందే. గడచిన కొన్ని వారాలుగా అధ్యక్షుడు మొయిజ్జు భారత్‌వ్యతిరేక వైఖరిని అనుసరిస్తున్నారు. దీనితో అంతర్గతంగానే ఆయనకు బలమైన నిరసన ఎదురయింది. ప్రధాని నరేంద్ర మోడీ లక్షద్వీప్ పర్యటనపై ఆదేశ ఎంపిలు, మంత్రులుచేసిన వ్యాఖ్యలతో దౌత్యబంధాలు కూడా బెడిసికొట్టాయి. ముగ్గురు మంత్రులు అభ్యంతరకర వ్యాఖ్యలుచేసి పదవులుపోగొట్టుకున్నారు.

దీనికితోడు అధ్యక్షుడు మొయిజ్జు కూడా ద్వీపంలో ఉన్న భారత సేనలు వెంటనే ఉపసంహరింప చేయాలని, మార్చి మధ్యస్తం కల్లాదిగిపోకపోతే అందుకు సంబంధించిన చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. 80 దళాలకుపైగా భారత్ సైన్యం మాలేలో మొహరించింది. గతకొన్నేళ్లుగా ఇక్కడే కొనసాగుతున్నప్పటికీ మొయిజ్జు అనుసరిస్తున్న చైనా సానుకూలధోరణులవల్ల భారత దళాలను ఉపసంహరింపచేయాలని నిర్ణయించారు. దీనిపై మాలేలోని ప్రతిపక్షాలు తీవ్ర నిరసన వ్యక్తంచేసాయి.

## యేడాదినుంచే నితీష్ ఘర్‌వాపసీకి బిజెపి ఎత్తులు!



**పాట్నా, జనవరి 29:** బీహార్‌ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ మళ్లీఎన్డీయేలోకి తెచ్చేందుకు ఏడాది క్రితంనుంచే మిషన్ బీహార్ 2024 ప్రారంభించినట్లు తెలుస్తోంది. ఎన్డీయే పరిధిలోకి వచ్చేందుకు అనువైన వాతావరణం సృష్టించడానికి బిజెపికి ఏడాదికాలం పట్టింది. సరిగ్గా మరో వారం రోజులకు ప్రధానిమోడీ బీహార్‌లో భారీ ఎన్నికల ర్యాలీలో పాల్గొంటున్న సందర్భంలో ఆకస్మాత్తుగా ప్రభుత్వం మారింది. మళ్లీ నితీష్‌కుమారే పాలనపగ్గాలు చేపట్టడం, బిజెపి చెందిన ఇద్దరికి డిప్యూటి సిఎంలుగా పదవులు లభించడంన చకచకా జరిగిపోయాయి. బిజెపి వర్గాలకథనం ప్రకారం నితీష్‌కు అత్యంత విధేయుడుగా ఉన్న సంజయ్‌ఝా ఏడాదిగా సంప్రదింపులు జరుపుతున్నట్లు తేలింది. ఈ ప్రణాళిక వర్కౌట్ కావడానికి సుమారు 45రోజులు పట్టింది. బిజెపి కేంద్రనాయకత్వం గ్రీన్‌సిగ్నల్ ఇవ్వగానే ఇక పావులు చకచకా కదిలాయి. మిషన్ బీహార్‌ను ఐదునెలల కాలంలోనే అమలుచేసారు.

వాస్తవానికి నితీష్‌కుమార్ ఎన్డీయేను రాష్ట్రంలో ఎడారిచేసారు. నితీష్‌పైనా, ఆర్జేడి చీఫ్ లాలూ ప్రసాద్‌పైనా ఎన్డీయే సంధించిన ఆరోపణాస్త్రాలతో నితీష్‌కూడా చకచకా పావులు కదిపి ఆర్జేడితో చేతులు కలిపి ప్రభుత్వం ఏర్పాటు చేసారు.బీహార్‌లోముఖ్యంగా ఉన్న ఆర్థికంగా వెనుకబడిన వర్గాల ఓటుబ్యాంకు తూట్లుపడుతున్నదని గ్రహించిన బిజెపి వెనువెంటనే చికిత్సా కార్యాచరణ చేపట్టి ముందుగా నితీష్‌కే గేలం వేసింది. దీనికితోడు ఐడియా కూటమిలో కూడా ఆయనకు ఛీఫ్ పదవి ఇవ్వకపోవడం, ప్రధాని అభ్యర్థిగాప్రకటించకపోవడం వంటివి నితీష్‌కు సుతరాము నచ్చలేదు. ఇదే అదునుగా బిజెపి పావులు కదిపింది. జెడియు నాయకులతో సంప్రదింపుల వేగం పెంచింది. ఇందులో భాగంగానే ఈశాన్యరాష్ట్రాల అభివృద్ధిమండలి సమావేశం పాట్నాలో నిర్వహిస్తే అమిత్‌షా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి నితీష్‌కూడా హాజరయ్యారు. ఇక అప్పటినుంచి కసరత్తులు మరింత వేగవంతం అయ్యాయి. రాష్ట్రంలో 36 శాతం ఉన్న ఇబిసి ఓటుబ్యాంకుపై నితీష్‌కుమార్‌కు మంచి పట్టు ఉంది. లోక్‌సభ ఎన్నికలకు ఈ ఓటుబ్యాంకు ఎంతో అవసరమని గుర్తించిన బిజెపి ముందుగా బీహార్ సిఎంనే టార్గెట్‌చేసింది. అన్ని చర్చలు సమగ్రంగా ముగిసిన తర్వాత వచ్చేనెల 4వ తేదీ పశ్చిమ చంపారన్ జిల్లాలో ప్రధానినిర్వహించే ర్యాలీలో నితీష్ పాల్గొంటారు. ఈ మొత్తం తతంగం ఆర్జేడీ చీఫ్ లాలూప్రసాద్; మాజీ డిప్యూటీ తేజస్వియాదవ్‌లుపసిగట్టలేకపోయారు. జెడియు అధ్యక్షుడుగా రాజీవ్‌రంజన్‌సింగ్‌ను తప్పించి నితీష్‌కుమార్ పదవిని చేపట్టినపుడే గుర్తించాల్సి ందిపోయి వారు మామూలేనని వదిలేసారు. ఇక మాజీ సీఎం కర్పూరి ఠాకూర్‌కు భారత రత్న ఇవ్వడంతో లాలూ కుటుంబానికి మొత్తం కథ అర్థం అయింది. నితీష్‌కుమార్ బహిరంగంగానే మోడీని ప్రశంసించి అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్జేడీ నేతలుకూడావెంటనే స్పందించి నితీష్‌కుమార్ కాంగ్రెస్ చీఫ్ మల్లిఖార్జున్ ఖర్గేతో అంటకాగారు. ఆర్జేడీ పట్ల విముఖతను నితీష్ క్రమేపీ పెంచుతూ వచ్చారు. ఆర్జేడీ కోటాలోని ముగ్గురు మంత్రులను తొలగించారు. వీరిలో రామ చరితమానస్‌పై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన మంత్రి కూడా ఉన్నారు. ఇదే నితీష్‌కుమార్ ఎన్డీయేలోకి వచ్చేందుకు తొలి అంకంగా ఇండియా కూటమి భావిస్తోంది. వాస్తవానికి జనవరి 15వ తేదీనే రావాల్సి ఉన్నప్పటికీ వాయిదా పడుతూ వచ్చింది. తన నిర్ణయాన్ని ప్రత్యేక దూతద్వారా బిజెపికి చేరవేసారు. 2025లో అసెంబ్లీఎన్నికలనాటికి నితీష్‌కుమార్‌కు జాతీయ స్థాయి బాధ్యతలు అప్పగిస్తారని చెపుతున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో మాత్రం నరేంద్రమోడీతోకలిసి నితీష్‌కుమార్ ప్రచారంచేస్తారు. ఇప్పటికే ప్రచార ప్రణాళిక ఖరారుచేసారు.

## విజయ్‌చౌక్‌లో ముగిసిన రిపబ్లిక్‌డే వేడుకలు

**న్యూఢిల్లీ, జనవరి 29:** గణతంత్రవేడుకుల ముగింపును అధికారంగా సూచించే బీటింట్ రీట్రీట్ సెలెబ్రేషన్స్ దేశ రాజధాని ఢిల్లీ నడిబొడ్డున గల విజయ్ చౌక్‌లో ఘనంగా జరిగాయి. ఇండియన్ ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్‌లతోపాటు సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్స్‌కుచెందిన మ్యూజిక్ బ్యాండ్‌లు ఆకర్షణీయమైన, ఫూట్ టాపింగ్ ఇండియన్ ట్యూన్‌లను ప్లే చేశాయి. ఈ సారి సరి కొత్తగా మాస్ బ్యాండ్ 'శంఖనాథ్ ట్యూన్ ' తో బీటింగ్ రీట్రీట్ వేడుక ప్రారంభమైంది. ఈ వేడుకకు రాష్ట్రపతి ద్రౌపతిముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్, ప్రధాని నరేంద్ర మోడీ తదితర ప్రముఖులు హాజరయ్యారు.

మాస్‌బ్యాండ్ శంఖ నాత్ ట్యూన్ అనంతరం వీర్ భారత్,సంగమ్ దుర్, దేశోన్ కా సర్తాజ్ భారత్, భాగరథి, ఫైఫ్స్ అండ్ డ్రమ్స్ బ్యాండ్ ద్వారా అర్జున తదితన మనోహరమైన ట్యూన్‌లను ప్లేచేశారు. సిపిపిఎఫ్ బ్యాండ్‌లు భారత్‌కే జవాన్, విజయభారత్ ట్యూన్‌లను వినిపించాయి. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ బ్యాండ్ ప్లే చేసేట్యూన్‌లలో టైగర్ హిల్, రిజాయిస్, ఇన్‌రైసినా, స్వదేశీ ఉన్నాయి.

# రోడ్డు భద్రత మాసాన్ని పటిష్టంగా నిర్వహించాలి

## ప్రమాదాల నివారణకు సమష్టిగా కృషి చేయాలి

### అధికారులకు డిజిపి రవిగుప్తా ఆదేశం

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదాల నివారణకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రోడ్డు భద్రత మాసాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల పోలీసులు పటిష్టంగా నిర్వహించడంతో పాటు రోడ్డు ప్రమాదాల నివారణకు సమిష్టిగా కృషి చేయాలని డిజిపి రవిగుప్తా కోరారు. ఈ విషయంలో వాహనదారులను మరింతగా చైతన్యపరచాలని ఆయన ఆదేశించారు. ఈ నెల 15వ తేదీ నుంచి ఫిబ్రవరి 15వ తేదీ వరకు దేశ వ్యాప్తంగా జరుగుతున్న రోడ్డు భద్రత మాసాన్ని పురస్కరించుకుని సోమవారం తన కార్యాలయంలో డిజిపి రవి గుప్తా అన్ని జిల్లాల ఎస్‌పిలు, కమిషనర్లు ఇతర అధికారులతో విడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ సందర్భంగా డిజిపి అనేక అంశాలపై జిల్లాల ఎస్‌పిలు, ఇతర అధికారులకు దిశా నిర్దేశం చేశారు. కేంద్ర రవాణా శాఖ, జాతీయ రహదారుల విభాగం నెల రో జుల పాటు రోడ్డు భద్రత మాసాన్ని నిర్వహిస్తోందని అన్నారు. ఈ నెల రోజుల పాటు తమ తమ జిల్లాల పరిధిలో పోలీసు అధికారులు రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టంగా, సమిష్టిగా కృషి చేయాలని డిజిపి కోరారు. రోడ్డు ప్రమాదాల వల్ల గత ఏడాది దేశ వ్యాప్తంగా లక్షా 68 వేల మంది చనిపోగా ఇందులో తెలంగాణలో ఏడు న్నర వేల మంది వున్నారని, మృతుల్లో ఎక్కువగా యువత వుండడం ఆందోళన కలిగించే అంశంగా డిజిపి తెలిపారు. గతంతో పోలిస్తే ప్రస్తుతం రోడ్ల విస్తరణ బాగా పె రిగిందని, ఇదే సమయంలో వీటి నిర్వహణ కూడా బాగానే వుందని, అయితే ఇదే సమయంలో వాహనదారులు అప్రమత్తంగా లేకపోవడం వల్ల ప్రమాదాల సంఖ్య పె రుగుతోందని ఆయన అన్నారు. రోడ్డు ఇంజనీరింగ్‌పై దృష్టి సారించడం, వాహన దారులను చైతన్యం చేయడం, నిబంధనలను పాటించని వారిపై చట్ట ప్రకారం చర్యలు తీ సుకోవడం వల్ల చాలా వరకు ప్రమాదాలను నివారించ వచ్చని డిజిపి రవి గుప్తా తెలిపారు. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్లు ధరించాలని, కార్లు తదితర వాహ నాలు నడిపే వారు సీటు బెల్టులు వాడాలని, సెల్‌ఫోన్లు మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మితిమీరిన వేగంతో వెళ్లరాదని, ప్రమాదకర మలుపు ల వద్ద జాగ్రత్తగా వుండాలని ఆయన కోరారు. ఈ విషయాలపై పోలీసులతో పాటు రవాణా శాఖ అధికారులు వాహనదారులను విధిగా చైతన్య పరచాలని ఆయన సూ చించారు. అన్ని జి ల్లాల కేంద్రాలతో పాటు ముఖ్యమైన ప్రాంతాలలో రోడ్ సేఫ్టీ క్లబ్‌లను ఏర్పాటు చేయాలని వీటిని పక్కాగా నిర్వహించాలని, రోడ్డు ప్రమాదాల నివా రణకు వాహనదారు ల సహకారం తీసుకోవాలని, ఈ విషయంలో మొండిగా వుండే వారిపై జరిమానాలు విధించి అయినా దారికి తేవాలని డిజిపి సూచించారు. స్పీడ్ గన్స్, బ్రీత్ అనలైజర్లను విధిగా వాడాలని ఆయన కోరారు. రోడ్డు ప్రమాదాలలో గాయపడ్డ వారిని సకాలంలో ఆసుపత్రికి తరలించి వారి ప్రాణాలను కాపాడిన వారికి గుడ్ సమారిటన్ పేరిట సన్మానించాలని డిజిపి సూచించారు. రోడ్డు భద్రత మాసాన్ని కేవలం ఒక నెలకే పరిమితం చేయకుండా నిరంతరం అమలు చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో రోడ్డు భద్రత, రైల్వే విభాగం అదనపు డిజి మహేష్ భగవత్, రవాణ శాఖ కమిషనర్ బుద్ధ ప్రకాష్, సిటీ కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి సహా ఇతర అధికారులు పాల్గొన్నారు.



రోడ్డు భద్రత మాసాన్ని పురస్కరించుకుని సోమవారం తన కార్యాలయంలో ఎస్‌పిలు, కమిషనర్లు ఇతర అధికారులతో విడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న డిజిపి రవిగుప్తా


మాజీమంత్రి నర్సారెడ్డి భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తదితరులు

# మాజీ మంత్రి నర్సారెడ్డి కన్నుమూత

## నివాళులు అర్పించిన సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు

### అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు పూర్తి

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** మాజీమంత్రి, మాజీ పిసిసి అధ్యక్షులు కాంగ్రెస్ సీనియర్ నేత నర్సా రెడ్డి (92) కన్నుమూశారు. గతకొంతకాలంగా వృద్ధాప్య సమస్యలు, అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన సోమవారం తెల్లవారుజామున హైదరాబాద్‌లోని తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. నర్సా రెడ్డి మృతి పట్ల పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. సిఎంరేవంత్‌రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు బంజారాహిల్స్‌లోని నర్సా రెడ్డి ఇంటికి వెళ్లి ఆయన భౌతికకాయానికి నివాళులు అర్పించి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం కార్యకర్తల సందర్శనార్థం గాంధీభవన్‌లో తీసుకువచ్చి ఆ తర్వాత జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు.

**నర్సారెడ్డి నేపథ్యం..**

నర్సా రెడ్డి స్వస్థలం నిర్మల్ జిల్లా మలక్ చించోలి గ్రామం. 1931 సెప్టెంబర్ 22న జన్మించాడు. ఉస్మానియా యూనివర్సిటీలో బిఏ,ఎల్‌ఎల్‌బి పూర్తిచేశారు. చిన్నతనంలో భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పనిచేసిన నర్సా రెడ్డి నిజాం పాలన నుంచి హైదరాబాద్‌ను విముక్తి చేసే పోరాటంలోనూ పాల్గొన్నారు. 1971- 72మధ్యలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షులుగా పనిచేశారు. 1978లో అప్పటి సిఎం జలగం వెంగళరావు మంత్రి వర్గంలో నీటిపారుదల శాఖ, రెవెన్యూ, శాసనసభా వ్యవహారల మంత్రిగా పనిచేశారు. 1967 నుంచి 1982వరకు వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా, 1991లో అదిలాబాద్ ఎంపిగా, ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యుడిగా కూడ కొనసాగారు. ఆతర్వాత క్రమంగా క్రీయాశీలక రాజకీయాకు దూరమైన నర్సా రెడ్డి ప్రస్తుతం బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12లో మంత్రుల నివాస సముదాయం దగ్గర్లో వైట్‌హౌజ్‌లో నివాసం ఉంటుండటగా అక్కడే కన్నుమూశారు.

# ఆర్‌ఎంపి, పిఎంపిల సమస్యల్ని పరిష్కరించాలి

## తెలంగాణ కమ్యూనిటీ పారామెడికల్ వైద్యుల ఐక్య వేదిక

**హైదరాబాద్ (సైఫాబాద్), జనవరి 29, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 60 వేలమంది ఆర్‌ఎంపి, పిఎంపిల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్‌ఎంపి, పిఎంపిల సమ్యలపై 'మహాసభకు సిద్ధం' అనే కార్యక్రమంలో ఆర్‌పిఎం, పిఎంపి వైద్యులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఉక్కుల అశోక్, నవీన్‌కుమార్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి నెలాఖరులో భారీ మహాసభ నిర్వహిస్తామని, ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ తదితరులను ఆహ్వానిస్తున్నామని చెప్పారు. కొన్ని దశాబ్దాలుగా గ్రామాల్లో తమ పూర్వీకులు ఆర్‌ఎంపి, పిఎంపిలుగా పనిచేస్తూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతూ వస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం ఆర్‌ఎంపిలకు, పిఎంపిలకు శిక్షణ ఇచ్చి సర్టిఫికేట్లు ప్రదానం చేయాలని వారు కోరారు. సమావేశంలో ఐక్య వేదిక ఉపాధ్య క్షులు బి.సదానందం, వెంకటేశ్వర్లు, నాయకులు శ్రీనివాస్, బాలక్రిష్ణ, శంకర్, బేగ్, ఈశ్వర్, చారి, పరమేశ్వర్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

# సికిందరాబాద్ పార్లమెంట్ సీటు కాంగ్రెస్ ఖాతాలోకే..

## డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క ధీమా

**హైదరాబాద్ (సికిందరాబాద్), జనవరి 29, ప్రభాతవార్త:** రానున్న ఎన్నికల్లో సికిందరాబాద్ పార్లమెంట్ సీటును కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజారిటీతో కైవసం చేసుకోవడం ఖాయమని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ధీమా వ్యక్తం చేశారు. నామాలగుండులో కాంగ్రెస్ పార్టీ సికిందరాబాద్ ఇన్‌చార్జి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన సికిందరాబాద్ అసెంబ్లీ బూత్‌స్థాయి నాయకుల సమావేశానికి భట్టివిక్రమార్క ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మతాలు, ప్రాంతాలకు అతీతంగా ప్రజలంతా కలిసిమెలసి ఉండే ప్రాంతం సికిందరాబాద్ అని తెలిపారు. ప్రజాసామ్యంలో గెలుపు ఓటములు సహజమని ఇక్కడి ప్రజల సమ్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ నేతలు, కార్యా కర్తలు పని చేయాలని సూచించారు. రాహుల్‌గాంధీ ఈ దేశం ముఖ్యమని, ప్రజాస్వామ్యం ముఖ్యమని పోరాటం చేస్తున్నారని, ఆయనకు అండగా నిలావాల్సిన అవసరం ఉందన్న విషయాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ హయంలో జరిగిన అభివృద్ధిని తామే చేసినట్లు అబద్ధాలు చెప్పుకోవడం తప్ప బిఆర్‌ఎస్ హయంలో జరిగిన అభివృద్ధి ఏమీ లేదని స్పష్టం చేశారు. పార్టీ ఆలోచనా విధానాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, బీఆర్‌ఎస్ పార్టీకి వ్యతిరేకంగా మొదటి నుండి పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అని వెల్లడించారు. సికింద్రాబాద్ కాంగ్రెస్ ఇంచార్జి ఆదం సంతోష్ కుమార్ మాట్లాడుతూ సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానాన్ని గెలిపించుకునే బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. కార్యాక్రమంలో జిల్లా అధ్యక్షుడు అనిల్ కుమార్, ఎన్‌ఎస్‌యూఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆదం సృజన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శివబాలకృష్ణ 'అక్రమలీల'లెన్నో!

## ఎసిబికి క్యూ కడుతున్న బాధితులు

## రూ.400 కోట్ల ఆస్తులకు అనుమతులు ఇచ్చాడని ఫిర్యాదు

## హైకోర్టును కూడా తప్పుదోవ పట్టించినట్లు బాధితుల ఆరోపణ

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** అక్రమాస్తుల కేసులో అరెస్టయిన హెచ్‌ఎండిఎ మాజీ డైరెక్టర్ శివబాలకృష్ణ లీలలు మరిన్ని వెలుగు చూడసాగాయి. శివబాలకృ ష్ణ గోల్‌మాల్ వ్యవహారాలకు సంబంధించి అతని బాధితులు పలువురు సోమవారం నాడు ఎసిబి డిజి సి.వి ఆనంద్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. శివబాలకృష్ణ హెచ్‌ఎండి ఎతో పాటు రెరాలోనూ ఉన్నతస్థానంలో వుండడంతో అతని అక్రమాలకు అంతే లేకుండా పోయిందని బాధితులు తమ ఫిర్యాదులో వెల్లడించారు. 400 కోట్ల రూపాయల విలువచేసే ఆస్తులకు అడ్డగోలుగా శివబాలకృష్ణ అనుమతులు ఇచ్చాడని, ఇందులో 90 శాతం వరకు అడ్డగోలుగా ఇచ్చినవని వారు ఆరోపించారు. శివార్లలోని పుప్పా ల్‌గూడలో ఒక ప్రాంతంలో 33 అంతస్తుల అపార్ట్‌మెంట్ నిర్మాణానికి అనుమతులు ఇచ్చాడని, ఈ విషయంలో స్థానికుల అభ్యంతరాలను శివబాలకృష్ణ ఎంతమాత్రం ప ట్టించుకోలేదని బాధితులు తెలిపారు. పుప్పాల్‌గూడ ప్రాంతంలో 33 అంతస్తుల భవనం నిర్మాణానికి ఎంచుకున్న స్థలం తక్కువగా వుండగా ఎక్కువ చూపుతూ అనుమతులు పొందారని, ఇది కేవలం శివబాలకృష్ణ లంచాలు మేయడం వల్లే సాధ్యమయ్యిందని వారు ఆరోపించారు. ఒక్క పుప్పాల్‌గూడయే కాకుండా శివార్లలో అనేకచోట్ల త గినంత స్థలాలు లేకున్నా నిబంధనలకు విరుద్ధంగా బహుళ అంతస్తుల భవనాలను నిర్మించేందుకు బిల్డర్లకు శివబాలకృష్ణ అనుమతులు ఇచ్చాడని బాధితులు ఆరోపించా రు. ఈ విషయంలో నిబంధనలను అనేకచోట్ల తన ఇష్టానుసారం మార్చాడని, ఆఖరుకు హైకోర్టును కూడా శివబాలకృష్ణ తప్పుదోవ పట్టించాడని వారు ఆరోపించారు. ఈ విషయమై తమ వద్ద వున్న ఆధారాలను బాధితులు ఎసిబి డిజిపి సమర్పించారు. శివబాలకృష్ణ అక్రమంగా ఆస్తులు సంపాదించిన మాట వాస్తవమేనని, అయితే ఇతనికి కొందరు నేతలతో పాటు ఇంకొందరు బడా అధికారులు సహకరించి వుంటారని, వారిపైనా చర్యలు తీసుకోవాలని బాధితులు ఎసిబి డిజిని కోరారు. అక్రమాస్తులకు సంబంధించి శివబాలకృష్ణను కస్టడీలోకి తీసుకుని విచారిస్తే అతని అక్రమాలకు సంబంధించి అన్ని విషయాలు బయటపడతాయని వారు వెల్లడించారు.

**శివబాలకృష్ణ బినామీలు, అతనికి సహకరించిన అధికారులు, నేతల వివరాలు సేకరిస్తున్న ఎసిబి**

ఇదిలా ఉండగా అక్రమాస్తుల కేసులో అరెస్టయిన శివబాలకృష్ణకు హెచ్‌ఎండిఎలో సహకరించిన పై అధికారులు ఎవరు...? వీరితో పాటు వెన్నుదన్నుగా వున్న రాజకీ య నేతలు ఎవరు...? అనే విషయాలపై ఎసిబి అధికారులు ఆరా తీయసాగారు. హెచ్‌ఎండిఎలో డైరెక్టర్ స్థాయిలో వున్న అధికారి వంద కోట్ల రూపాయలకు పైగా అ క్రమాస్తులు సంపాదించడం అంత ఆషామాషీ వ్యవహారం కాదని, అతనికి కొందరు ఉన్నతాధికారులు సహకరించి వుంటారని, ఇదే సమయంలో మరికొందరు బలమైన నేతలు వెన్నుదన్నుగా నిలిచి వుంటారని ఎసిబి అధికారులు భావిస్తున్నారు.

వీరందరి సహకారంతోనే శివబాలకృష్ణ హెచ్‌ఎండిఎతో పాటు రెరాలో కీలక పదవుల్లో సుధీ ర్ఘకాలం పాటు కొనసాగగలిగాడని ఎసిబి అధికారులు విశ్వసిస్తున్నారు. ఈ క్రమంలో శివబాలకృష్ణ అక్రమాలలో ఎవరి వాట ఎంత...? అనేది తేల్చాలని ఎసిబి అధికా రులు భావిస్తున్నారు. శివబాలకృష్ణ హెచ్‌ఎండిఎ డైరక్టర్‌గా రెరా కార్యదర్శిగా పనిచేసిన సమయంలో ఆమోదం లభించిన ఫైళ్లపై విచారణ చేయాలని ఎసిబి అధికారులు ఇప్పటికే నిర్ణయించం తెలిసిందే. వందల కోట్ల రూపాయలకు సంబంధించిన వేలాది ఫైళ్లు ఇందులో వుండడం ఎసిబి అధికారులను ఆశ్చర్య పరిచింది. ఈ ఫైళ్లు ఆమోద ం పొందడం వెనుక వున్న పెద్దల హస్తం ఎవరిది...? అనే దానిపై ఎసిబి తాజాగా దృష్టి సారించింది. ఈ విషయమై ఎసిబి అధికారులు ఇప్పటికే శివబాలకృష్ణకు సహకరించిన కొందరు ఉన్నతాధికారులతో పాటు వెన్నంటి వున్న నేతల వివరాలను సే కరించారని తెలిసింది. ఈ కేసులో శివబాలకృష్ణను కస్టడీలోకి తీసుకుని విచారించిన మీదట అతను వెల్లడించే విషయాలపై తదుపరి చర్యలు తీసుకోవాలని ఎసిబి అధికారులు నిర్ణయించారు.

## బ్యూటీ పార్లర్ ఫ్రాంచైజీ పేరిట

# రూ.2 కోట్ల మోసం

**కొంపల్లి, జనవరి 29, ప్రభాతవార్త:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రగతినగర్‌లో ఓ బ్యూటీ పార్లర్‌కు సంబంధించి సమీనా, ఇస్మాయిల్, దేవకుమారి, రవికుమార్ భారీ మోసానికి పాల్పడ్డారు. ఫాంచైజీ పేరుతో ఒక్కో ఫ్రాంచెస్‌కు రూ.3,20,000 చొప్పున వసూళ్లు చేసి నెలకు రూ.35చ000 శాలరీ ఇస్తామని సుమారు రెండు కోట్ల వరకు టోకరా వేశారు.

బాధితులు సుస్మా పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే కేసు దర్యాప్తు చేస్తున్నారు. మెసానికి పాల్పడ్డ వారిలో ఇద్దరిని పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం. మరో ముగ్గురు తప్పించుకున్నారు. తిప్పంచుకున్న వారి కోసం పోలీసుల గాలింపు చర్యలు చేపట్టారు. మోసానికి పాల్పడ్డ వారు ఇంతకుముందు మెదక్ జిల్లాలో కూడా ఇదే తరహా మెసానికి పాల్పడ్డారని పోలీసులు తెలిపారు.

# మళ్లీ రాజధాని శివారులో డ్రగ్స్ దందా

## డ్రగ్స్‌తో ఎస్‌ఒటి పోలీసులకు పట్టుబడిన యువతి

### 4 గ్రాముల ఎండిఎంఎ డ్రగ్ సీజ్

**హైదరాబాద్ (నార్సింగి), జనవరి 29, ప్రభాతవార్త :** రాజధాని హైదరాబాద్ మహా నగర శివారుల్లో మళ్లీ డ్రగ్స్ దందా వెలుగు చూసింది. టాలీవుడ్ హీరో ప్రియురాలు డ్రగ్స్‌తో రెడ్ హ్యాండెడ్‌గా ఎస్‌ఒటి పోలీసులకు పట్టుబడింది. డ్రగ్స్ దందాపై ఉక్కు పాదం మోపాలని స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించడంతో పోలీసులు నిఘాను ముమ్మరం చేశారు. గోవా నుంచి నగరానికి డ్రగ్‌ను తీసుకు వచ్చినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. నార్సింగి ఏసీపీ లక్ష్మీనారాయణ తెలిపిన వివరాల ప్రకారం... తెలుగు సినీ పరిశ్రమకు చెందిన ఓ యువ హీరో ప్రియురాలు లావణ్య గోవా నుంచి 4.గ్రాముల ఎండిఎంఎ డ్రగ్‌ను తీసుకు వచ్చి గండిపేటలోని కోకాపేట్‌లో ఉన్న తన ఇంట్లో ఉంచుకున్నట్లు పక్కా సమాచారం అందుకున్న ఎస్‌ఒటి పోలీసులు ఆ ఇంటిపై దాడి చేసి ఆమెను పట్టుకున్నారు. ఆమె వద్ద లభించిన డ్రగ్‌ను సీజ్ చేశారు. ఆమెపై ఎన్‌డిపిఎస్ యాక్ట్ కింద కేసు పెట్టినట్లు తెలిపారు. లావణ్య ఎవరి వద్ద నుంచి డ్రగ్ తీసుకు వస్తుంది? నగరం లో ఎవరికి విక్రయిస్తుందీ? అన్న విషయాన్ని విచారణలో తేలుస్తా మన్నారు. ఆమెను రిమాండ్‌కు తరలించి కేసు నమోదు చేస్తున్నామని తెలిపారు. లావణ్య డ్రగ్స్‌తో సహా పోలీసులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టు బడంతో ఇప్పుటు తెలుగు సినీ పరిశ్రమలో కలువరం మొదలైంది. ఎవరెవరి పేర్లు బయటకు వస్తాయో అని డ్రగ్స్ వాడే వారు భయపడుతున్నారు. ఈ డ్రగ్స్ దందా వెనుక ఆ యంగ్‌హీరో పాత్ర కూడా ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.


యువతి నుంచి నార్సింగి ఎస్‌ఓటి పోలీసు స్వాధీనం చేసుకున్న డ్రగ్స్‌ఇన్‌సెట్‌లో యువతి

# యాదాద్రి థర్మల్ పవర్‌కు నిలిచిన రుణం

## వాటా సొమ్ము చెల్లించని టిఎస్ జెన్కో

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త :** తెలంగాణలోని యాదాద్రి థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రానికి నిధుల సమస్య ఏర్పడింది. అదనపు రుణాన్ని మంజూరు చేయాల్సిన పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ దాన్ని పెండింగ్‌లో పెట్టింది. తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి సంస్థ టిఎస్ జెన్కో తన వాటా నిధులను విడుదల చేయకపోవడంతో ఈ పరిస్థితి తలెత్తినట్లు తెలియవచ్చింది. యాదాద్రి థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం నిర్మాణానికి సంబంధించిన రుణం కోసం కేంద్ర ప్రభుత్వం రంగ సంస్థ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్‌తో టిఎస్ జెన్కో కుదుర్చుకున్న ఒప్పందాన్ని అనుసరించి 7.500 కోట్ల రూపాయల మేర అదనపు రుణాన్ని విడుదల చేయాల్సి ఉంది. అయితే ఇందుకు గాను జెన్కో తన వాటా సొమ్మును చెల్లించాల్సి ఉంది. దీనికి సంబంధించి 1,600 కోట్ల రూపాయలను విడుదల చేయగా, మరో 345 కోట్ల రూపాయలను విడుదల చేయకుండా పెండింగ్‌లో ఉంచింది. ఈ 345 కోట్ల రూపాయల నిధులను జెన్కో విడుదల చేయకపోవడంతో 7,500 కోట్ల రూపాయల అదనపు రుణం నిధులను నిలిపివేసింది.

# మహిళా సాధికారత బిజెపితోనే సాధ్యం

## 'ఫిర్ ఏక్‌బార్ మోడీ సర్కార్'తో నారీశక్తిని చాటాలి

## పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గెలిపించాలి

### కేంద్రమంత్రి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

**హైదరాబాద్ (హాయత్‌నగర్), జనవరి 29, ప్రభాతవార్త:** మహిళా సాధికారత కోసం కేంద్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తోందని కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి అన్నారు. హాయత్‌నగర్‌లో నిర్వహించిన శక్తివందన్ (మహిళా స్వయం సహాయక సంఘాలు, ఎన్‌జీవోల సంపర్క్ అభియాన్ కార్యశాల) కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీజేపీ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత మహిళా సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలను చేపట్టినట్లు వివరించారు. ముఖ్యంగా చట్టసభల్లో 33 శాతం మహిళా రిజర్వేషన్ల బిల్లుకోసం 70 ఏళ్లుగా పోరాటం చేసినా గతప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. మహిళా రిజర్వేషన్ల బిల్లు అమలులోకి తీసుకువచ్చిన ఘనత బీజేపీకే దక్కుతుందన్నారు. ముస్లీం మహిళలపై కత్తిలా వేలాడుతున్న ట్రిపుల్ తలాక్ చట్టాన్ని రద్దుచేసి 10 కోట్ల మంది ముస్లీం ఆడబిడ్డలకు స్వాతంన కలిగించినట్లు వివరించారు. దేశవ్యాప్తంగా 4 కోట్ల మందికి పక్కాఇళ్లు కట్టించి 3.50కోట్ల మంది మహిళల పేరుతో ఇళ్లను పంపిణీ చేసినట్లుగా తెలిపారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రవేశపెట్టిన పొదుపు సంఘాల వ్యవస్థను బలోపేతం చేసినట్లు మంత్రి పేర్కొన్నారు. మహిళలకు పొదుపు సంఘాల ఆవశ్యకతను వివరిస్తూ వారిని భాగస్వాములను చేస్తున్నామన్నారు. దేశవ్యాప్తంగా 1200 మిలియన్ల పొదుపు సంఘాలున్నాయని, మహిళలకు 20 లక్షల వరకు బ్యాంకు రుణాలను అందిస్తున్నామని తెలిపారు. పరిశ్రమలు, వ్యాపా రాలు పెట్టుకునేలా మహిళలను ప్రోత్సహిస్తూ కేంద్రం స్టాండప్ ఇండియా ద్వారా రుణాలను మంజూరు చేస్తోందన్నారు.

కేసీఆర్, ఆయన కుటుంబం రాష్ట్రాన్ని పూర్తిగా దోచుకుందని వారి కబంధ హస్తాలలోంచి రాష్ట్రం బయటపడిందన్నారు. అయితే... కాంగ్రెస్, బీఆర్‌ఎస్ రెండింటి డీఎన్‌ఏ ఒక్కటేనని, గతంలో రెండు పార్టీలు కలిసి పనిచేశాయని గుర్తుచేశారు. ప్రస్తుతం బీఆర్‌ఎస్ ఒక్కసీటు గెలిచినా, ఓడినా తెలంగాణ ప్రజలకు ఒరిగేదేమీ లేదన్నారు. ఫిర్ ఎక్‌బార్ మోదీ సర్కార్ నినాదంతో దేశహితం కోసం నిజాయితీగా చిత్తశుద్ధితో పనిచేస్తున్న నరేంద్రమోడి ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించేలా మహిళా శక్తిని చాటాలని కోరారు. ఈమేరకు రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో అత్యధిక స్థానాలు సాధించి కేంద్రంలో మోదీ ప్రధాని అయ్యేలా మహిళలు మద్దతు తెలపాలని కోరారు. కార్యక్రమంలో మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి, రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామరంగారెడ్డి, కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్‌రెడ్డి, కొప్పుల నర్సింహారెడ్డి పాల్గొన్నారు.



సోమవారం శక్తివందన్ కార్యక్రమంలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

# కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థగా గుర్తించండి

## సిఎం రేవంత్‌కు టిజెఎంయు విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త :** ఆర్టీసీ కార్మికుల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటం సాగిస్తున్న టీజేఎంయూను కాంగ్రెస్ పార్టీకి అనుబంధ యూనియన్‌గా గుర్తించాలని సీఎం రేవంత్ రెడ్డికి రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి చేసింది. ఈమేరకు సోమవారం వికారాబాద్ డీసీసీ, టీజేఎంయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ టీఎస్‌ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలనే ఏకైక డిమాండ్‌తో టీజేఎంయూ రాష్ట్రంలోని 97 డిపోలలో కార్మిక చైతన్య యాత్ర, సమ్మె చేసిన సమయంలో గత ముఖ్యమంత్రి కేసీఆర్ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం సాధ్యం కాదని స్పష్టం చేశారన్నారు. అయితే, టీజేఎంయూ పోరాటాల ఫలితంగా గత ఎన్నికల సమయంలో టీఎస్‌ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తున్నామని ప్రకటించి అసెంబ్లీలో బిల్లు పాస్ చేయించడం టీజేఎంయూ సాధించిన ఘన విజయమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో యావత్తు ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికుల పక్షాన పోరాటం చేసిన టీజేఎంయూను కాంగ్రెస్ పార్టీకి అనుబంధ యూనియన్‌గా గుర్తించాలని ఈ సందర్భంగా హనుమంతు ముదిరాజ్ సీఎం రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు విజ్ఞప్తి చేశారు.

## స్వాతంత్ర్య సమరయోధుల కోసం

# నేడు కోర్టుల్లో రెండు నిమిషాలు మౌనం

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** స్వాతంత్ర్య సమర యోధుల కోసం హైకోర్టు మహత్తర నిర్ణయం తీసుకుంది. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణ త్యాగం చేసిన స్వాతంత్ర్య సమర యోధులను స్మరిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించాలని న్యాయశాఖ నిర్ణయించింది. మంగళవారం ఉదయం 11 గంటలకు కోర్టుల సిబ్బంది తాము పనిచేస్తున్న కార్యాలయాలు, కోర్టు ప్రాంగణాలు...ఇతర ప్రాంతాలలో ఎక్కడున్నా సరే రెండు నిమిషాలు నిలబడి మౌనం పాటించాలని హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. కింది కోర్టులు, ట్రిబ్యునల్స్ ఇతర శాఖలకు కూడా ఈ మేరకు ఉత్తర్వులు పంపారు.



## సమాచారం లేకుండా గైర్హాజరైతే కఠిన చర్యలు

### మంత్రి కొండా సురేఖ హెచ్చరిక

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** ముందస్తు సమాచారం లేకుండా గైర్హాజరు కావడం, నిర్ణీత సమయానికి కార్యాలయానికి రాకుండా ఇష్టారీతిన వ్యవహరించే ఉద్యోగులపై కఠిన చర్యలు ఉంటాయని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హెచ్చరించారు. హైదరాబాద్ సనత్‌నగర్‌లోని తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి బోర్డు కార్యాలయంలో సోమవారం మంత్రి కొండా ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని ప్రతీ సెక్షన్‌ను కలియతిరిగి ఫైళ్లను పరిశీలించి, అధికారులను వాటికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. బయోమెట్రిక్‌లో నమోదైన వివరాలతో కూడిన హాజరు పట్టికను పరిశీలించి కార్యాలయంలో ఎంత మంది పనిచేస్తున్నారు ? ఎవరెవరు లీవ్‌లో ఉన్నారనే విషయాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ముందస్తు సమాచారం లేకుండా విధులకు గైర్హాజరైన ఉద్యోగులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అనంతరం కాలుష్య నివారణ, నియంత్రణకు బోర్డు ఆధ్వర్యంలో చేపడుతున్న పరిశోధనలు, చర్యల పురోగతిని మంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది తమ బాధ్యతలను నిర్లక్ష్యం చేయరాదనీ, సమర్థవంతంగా విధులను నిర్వహిస్తూ కాలుష్య నియంత్రణకు ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాలను అమలుపరచాలని అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో తాను ఎప్పుడు తనిఖీ నిర్వహించినా అధికారులు, సిబ్బంది అన్ని వివరాలతో సిద్ధంగా ఉండాలని ఈ సందర్భంగా మంత్రి కొండా సూచించారు.

# రెండు కుటుంబాలను కబళించిన ఘోరప్రమాదం

### దైవదర్శనానికి వెళ్లివస్తుండగా పల్టీ కొట్టిన కారు.. ఢీకొట్టిన లారీ

### ఇద్దరు చిన్నారులుసహా ఆరుగురు మృతి

**మిర్యాలగూడ, జనవరి 29, ప్రభాతవార్త:** మరో ఐదు నిమిషాలు అయితే..ఇంటికి చేరుకొనున్న అ కుటుంబాన్ని..విధి వెంటాడింది...రోడ్డు ప్రమాదం రూపంలో మృత్యువు రెండు కుటుంబాలను విషాదాన్ని నింపింది...దైవదర్శనం చేసుకొని.. తమ కష్టాలను తీర్చమంటూ దేవుని వేడుకొని వచ్చిన వారిని దైవం కాపాడలేదు.. సరికదా.. తిరిగిరాని లోకాలకు తరలించుకు పోయింది. మిర్యాలగూడ పట్టణంలోని కృష్ణమానసకాలనీ బైపాస్ రోడ్డు వద్ద ఆదివారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందగా మరొకరు చికిత్స పొందుతూ ఆసుపత్రిలో మృతి చెందిన ఘోర దుర్ఘటన చోటు చేసుకుంది. మృతులందరూ ఒకే కుటుంబానికి చెందిన వారు కావడంతో వారి స్వగ్రామంలో తీవ్ర విషాదచ్ఛాయలు అలుముకున్నాయి. పోలీసులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడ పట్టణంలోని 11వ వార్డు నందిపాడ్‌కు చెందిన చెరుపల్లి మహేష్(35), భార్య జ్యోతి(30), కుమార్తె చెరుపల్లి ఇషిక(8), వలిగొండ మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన తోడిఅల్లుడు బొమ్మ మచ్చేందర్(38), భార్య బొమ్మ మాధవి(30), కుమారుడు లియాన్స్(2)లు జనవరి 26న కారులో అంధ్రప్రదేశ్‌లోని విజయవాడ సమీపంలోని మోపిదేవి, నర్సారావుపేట సమీపంలోని కోటప్పకొండ తదితర దేవాలయాల్లో దర్శనం చేసుకొని తిరుగు ప్రయాణంలో ఇంటికి వస్తున్నారు. ఈ క్రమంలో మరో ఐదు నిమిషాలు ఇంటికి చేరుకుంటారన్నగా మిర్యాలగూడలోని అద్దంకి- నార్కట్‌పల్లి రహదారిపై కృష్ణమానస కాలనీ సమపంలో కారు వేగంగా వెళ్తూ డివైడర్‌ను ఢీకొని రోడ్డుకు మరో వైపు పల్టీకొట్టి పడిపోవడంతో అదే సమయంలో గుంటూరు వైపు వేగంగా వెళ్తున్న లారీ బలంగా ఢీకొట్టడంతో తీవ్రగాయాలపాలై ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రగాయాలపాలైన మాధవిని చికిత్స నిమిత్తం ప్రైవేట్ అసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతుల్లో మహేష్ ఫోటోగ్రాఫర్‌గా హైద్రాబాద్‌లో జీవనం కొనసాగిస్తుండగా మచ్చేందర్ కేబుల్ అపరేటర్‌గా పనిచేస్తున్నారు. సమాచారం అందిస్తున్న మిర్యాలగూడ డిఎస్‌పి వెంకటగిరి, సిఐ నర్సింహ్మారావులు తమ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని మృతులను ఏరియా అసుపత్రికి తరలించారు. మృతుని సోదరుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కృష్ణయ్య తెలిపారు. ప్రమాదానికి కారణమైన లారీని సిసిపుటేజిల ఆధారంగా అంధ్రప్రదేశ్‌లోని అద్దంకిలో అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.



ప్రమాదంలో నుజ్జునుజ్జు అయిన కారు



రోదిస్తున్న బాధిత కుటుంబసభ్యులు

**రోదనలతో మిన్నంటిన ఏరియా ఆస్పత్రి**

రెండు కుటుంబాలకు చెందిన అరుగురు ఒకే ప్రమాదంలో మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు భారీ సంఖ్యలో ఏరియా అసుపత్రికి చేరుకొని మృతదేహాలను చూసి కన్నీరుమున్నీరుగా విలపించారు. బంధువుల అర్తనాధాలతో ఏరియా అసుపత్రికి శోకసంద్రమైంది.

**ఎమ్మెల్యే బిఎల్ఆర్ పరామర్శ**

రోడ్డు ప్రమాదంపై సమాచారం తెలుసుకున్న మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్‌అర్) హుటాహుటినా ఏరియా అసుపత్రికి చేరుకొని మృతదేహాలను పరిశీలించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం అయన మాట్లాడుతూ ఒకే రోడ్డు ప్రమాదంలో రెండు కుటుంబాలు మృతి చెందడం దురదృష్టకరమన్నారు. మృతుల్లో చిన్నారులు ఉండడం తనను కలిచివేసిందన్నారు. మృతుల కుటుంబాలకు తన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఏరియా అసుపత్రి వైద్యులతో మాట్లాడి పోస్టుమార్టం వెంటనే నిర్వహించేలా కోరారు.

అదే విధంగా మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, బిఅర్ఎస్ ఇంచార్జి గోవింద్‌రెడ్డి, గొంగడి సైదిరెడ్డి, పాలవరపు సత్యనారాయణ, పుట్టల రవి, బంటు నాగయ్య, వంశీ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులుమాదిగ, కాంగ్రెస్ నాయకులు నాగిరెడ్డి, కందుల నర్సింహ్మారెడ్డి, మాజీ సర్పంచ్ సురేందర్‌రెడ్డి, ధైద సురేష్, ధైద రవి, కుక్కల సురేష్ పరామర్శించి మృతుల కుటుంబాలకు సానుభూతిని తెలిపారు.

## రాహుల్‌గాంధీది జోడో యాత్ర కాదు, తోడో యాత్ర

### బిజెపి నేత మురళీధర్‌రావు

**హైదరాబాద్, జనవరి 29 ప్రభాత్‌వార్త:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీది జోడో యాత్ర కాదని, తోడో యాత్ర అని బిజెపి నేత మురళీధర్‌రావు అన్నారు. సోమ వారం పార్టీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో మాట్లాడారు. రాహుల్ గాంధీ ఫిల్మ్ థియేటర్‌లలో రిలీజ్‌కు రెడీ కాలేదని, హోటల్‌లకు, వర్చువల్ మీటింగ్‌లకు పరిమితం అయిందన్నారు. కూటమి ఇప్పటి వరకు ఒక్క బహిరంగ సభ పెట్టలేదన్నారు. అంతేకాకుండా ఏ అంశంలోనూ ఏకాభిప్రాయానికి రాలేదని, రాహుల్ పశ్చిమ బెంగాల్‌లోకి ఎంటర్ అయ్యే నాటికి మమతా బెనర్జీ పొత్తు లేదని స్పష్టం చేసిందన్నారు. ఆమె కాంగ్రెస్ నేతలకు రెస్పాన్స్ కావడం లేదన్నారు. ఢిల్లీ, ఉత్తర్‌ప్రదేశ్, బీహార్, వెస్ట్‌బెంగాల్ లాంటి కూటమి ఫెయిల్ అయిందన్నారు. కూటమి లేదని, రాహుల్‌గాంధీ నాయకత్వంలో కూటమి సాధ్యం కాదన్నారు. జనవరి 1వ తేది వరకు సీట్ల షేరింగ్ ప్రకటిస్తామని చెప్పారు, ఇప్పటి వరకు తేల్చలేదన్నారు.

## ఓరుగల్లు టెక్స్‌టైల్స్‌మెగా కుంభకోణంపై ఎమ్మెల్యే రేవూరి సీరియస్

### నేడు సంబంధిత అధికారులతో రివ్యూ

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ వరంగల్(నిఘాటీమ్):** ఓరుగల్లు కాకతీయ మెగా టెక్స్‌టైల్స్ భూముల సేకరణలోనూ నష్టపరిహారం అందించడంలోనూ కంపెనీల నుండి కమీషన్ల పేరా నాటి ప్రభుత్వంలో బిఆర్ఎస్ లీడర్లు, రెవిన్యూ అధికారులు కుమ్మక్కై భారీ కుంబకోణానికి పాల్పడి కోట్లు దండుకున్నారన్న ఆరోపణలు ఉన్న నేపథ్యంలో వార్త జాతీయ దినపత్రిక వరుస కథనాలు ప్రచురించిన విషయం విధీతమే. వార్త వరుస కథనాలకు స్పందించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి, మెగా కుంబకోణంపై ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే నేడు పరకాల క్యాంపు కార్యాలయంలో సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించనున్నారు. కాగా గత ప్రభుత్వంలో ఓ ఉన్నతస్థాయి రెవిన్యూ అధికారి క్రింది స్థాయి రెవిన్యూ అధికారులచే బిఆర్ఎస్ నేతలతో కుమ్మక్కయి భారీ అవినీతి కుంబకోణానికి తెరలేపినట్లు తెలుస్తోంది. రైతుల నుండి సేకరించిన 1300 ఎకరాల భూమిలో సుమారు వంద నుండి 150 ఎకరాల అసైన్డ్ భూములకు బోగస్ బినామీ పేర్లపై పట్టాలు ఇప్పించడమే కాకుండా వీఆర్ఏల పేరా కూడా పట్టాపాస్‌పుస్తకాలు చేయించి అర్హులైన అన్నదాతలకు చేరాల్సిన పంట నష్టపరిహారాన్ని 50 శాతానికి పైగా కాజేశారని అప్పట్లో ఓరుగల్లు జిల్లా వ్యాప్తంగా వదంతులు వినపడిన అధికార పార్టీ వారి చేతుల్లో ఉండటం, లీడర్లు, అధికా రులు ఆడిందే ఆటే పాడించే పాట చందంలా ఇష్టారాజ్యంగా వ్యవహరించారని పలుమార్లు సంగెం గీసుగొండ మం డలాలకు చెందిన అన్నదాతలు పత్రికా ముఖంగా సైతం బహిరంగాగానే తమ గోడును వెల్లబోసుకున్నారు. ప్రభుత్వం తమదే అని తమరిని ఎవరు ఏం చేయలేరని నాటి అధికార పార్టీ మండల లీడర్లు, ఎమ్మెల్యే అండదండలతో అన్నదాతల పరిహారాన్ని పలహారంగా పంచుకుతిన్నారన్న అభియోగాలు ఉన్నాయి.

## సాంస్కృతిక శాఖలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల హావా

### పదేళ్లుగా రవీంద్రభారతి కేంద్రంగా చక్రం తిప్పుతున్న వైనం

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త :** తెలంగాణ భాషా, సాంస్కృతిక శాఖలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల హవా నడుస్తోంది. అసలు చేయాల్సిన విధులను పక్కనబెట్టి కొంత మంది ఉద్యోగులు ఈవెంట్ మేనేజ్మెంట్ల నిర్వహణతో అక్రమంగా అడ్డగోలు సంపాదనకు అలవాటు పడ్డారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖకు హైదరాబాద్ నగరం నడిబొడ్డున ఉన్న రవీంద్రభారతి గత కొన్నేళ్లుగా కేంద్ర స్థానంగా ఉంది. భాషా, సాంస్కృతిక శాఖ సంచాలకుల కార్యాలయం కూడా ఇక్కడే ఉంది. ముఖ్యంగా రవీంద్రభారతిలో దేశ విదేశాలకు చెందిన కళాకారులు నృత్య, గాన, కళా, నాటక తదితర ప్రదర్శనలు ఇస్తుంటారు. ఇక ఇక్కడ ఒక్కసారైనా తమ కళను ప్రదర్శించాలని రాష్ట్రానికి చెందిన కళాకారులు కలలు కంటుంటారు. రవీంద్రభారతిలో కళాకారుల ప్రదర్శనలను ప్రోత్సహించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ ఏటా బడ్జెట్‌లో సాంస్కృతిక శాఖకు కోట్ల రూపాయలను కేటాయిస్తుంది. ఆ శాఖ ద్వారా రవీంద్రభారతికి గ్రాంట్ రూపంలో నిధులు రవీంద్ర భారతికి అందుతాయి. ఈ నిధులతో లైటింగ్, సౌండ్ సిస్టం తదితర సౌకర్యాలను సమకూర్చాలి. ఈ కార్యక్రమాల నిర్వహణకు అవసరమైన లైటింగ్, సౌండ్ సిస్టం వంటి ఏర్పాట్లతో పాటు కార్యక్రమాల తేదీల బుకింగ్, స్వీపర్ల కోసం ప్రభుత్వం సాంస్కృతిక శాఖలో 10 మంది ఉద్యోగులను ఔట్ సోర్సింగ్ పద్దతిలో నియమించింది. అయితే, వీరిలో కొందరు ఉద్యోగులు తమ విధులు సక్రమంగా నిర్వర్తిస్తుండగా, ఎలక్ట్రిషియన్ విధుల నిర్వహణ కోసం నియమించిన మరో ఉద్యోగి మాత్రం అసలు బాధ్యతను పక్కనబెట్టి రవీంద్రభారతిలో కళా ప్రదర్శనల కోసం వచ్చిన వ్యక్తులు, సంస్థల నుంచి అక్రమంగా భారీ ఎత్తున వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పదేళ్లకుపైగా పనిచేస్తున్న ఆ ఉద్యోగి తనకు పై అధికారుల అండదండలు ఉన్నాయనీ, ఎన్నో ఏళ్లుగా ఇక్కడే పని చేస్తున్నామనీ తననెవరూ ఏమీ చేయలేరని ధీమా వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కళాకారుల నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు స్థానచలనం కలిగించాలనీ, లేదా వెంటనే చర్యలు చేపట్టాలని కళాకారులు కోరుతున్నారు.

## రికార్డు స్థాయిలో రైసు మిల్లర్ల నుంచి బియ్యం సేకరణ

ఒకేరోజు 56వేల మెట్రిక్ టన్నుల సిఎంఆర్‌ను అప్పగించిన మిల్లర్లు

పౌరసరఫరాల శాఖ చరిత్రలోనే అత్యధికం

50 రోజుల్లో 40 శాతం పెరిగిన సిఎంఆర్

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ధాన్యాన్ని కస్టమ్ మిల్లింగ్ విధానంలో బియ్యంగా మార్చి ఇచ్చే ప్రక్రియలో ఏళ్ల తరబడి జరుగుతున్న మిల్లర్ల అక్రమాలకు అడ్డుకట్ట వేయడానికి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. 2022-23 వానాకాలం సీజన్‌కు సంబంధించిన రైసు మిల్లర్లు 43.73 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పౌరసరఫరాల సంస్తకు అప్పగించాల్సి ఉండగా, దాదాపు 15 నెలల గడిచిన కూడా పూర్తిస్థాయిలో అప్పగించలేదు. 2022 అక్టోబరు నుంచి నవంబరు 2023 వరకు అంటే 14 నెలల్లో మిలర్ల నుంచి 24.50లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సేకరిస్తే డిసెంబరు రెండో వారం నుంచి ఈ జనవరి 27వ తేది వరకు దాదాపు 50 రోజుల్లో 14.50లోల మెట్రిక్ టన్నులు సేకరించారు. ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా బియ్యాన్ని పంపిణీ చేసేందుకు పౌరసరఫరాల శాఖ కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుంచి కనీస మద్దతు ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లర్లకు ఇస్తుంది. మిల్లరు వాటిని మిల్లింగ్ చేసి ఒక క్వింటాల్ ధాన్యం తీసుకుంటే 68 కిలోల బాయిల్డ్ రైస్, 67 కిలోల రా రైస్ ప్రభుత్వానికి అప్పగించాలి. రాష్ట్రంలో ప్రజాపంపిణీకి అవసరమైన బియ్యాన్ని పౌరసరఫరాల సంస్థ తీసుకుంటుంది. మిలిగిన బియ్యాన్ని మిల్లర్లు ఎఫ్‌సిఐకి అప్పగించాలి. కానీ గడిచిన మూడు సంవత్సరాల నుంచి కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా బియ్యాన్ని మిల్లర్లు ఏ ఒక్క యేడాది కూడా ఎఫ్‌సిఐకి అప్పగించలేదు. దీంతో ఈ బియ్యం భారం మొత్తం ప్రభుత్వంపైపడి అదనంగా ఆర్థిక భారం పడుతోంది. దీని మూలంగా పౌరసరఫరాల సంస్థ అప్పులు యేడాదికి యేడాది పెరిగిపోతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మంత్రిగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన వెంటనే దీనిపై ప్రత్యేక దృష్టిసారించారు. ఇందుకోసం పౌరసరఫరాల విభాగంపై అవగాహన ఉన్న ఐపిఎస్ అధికారి చౌహాన్‌ను కమిషనర్‌గా నియమించారు. ప్రతి రోజు సిఎంఆర్ సేకరణపై మంత్రి, కమిషనర్ సమీక్షలు నిర్వహించారు.

సిఎంఆర్‌లో జరుగుతున్న జాప్యానికి గల కారణాలను అన్వేషించారు. సిఎంఆర్‌లో వేగాన్ని పెంచడానికి పౌరసరఫరాల విజిలెన్స్ విభాగంతో పాటు జిల్లా స్థాయిలో కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అవసరమైన చోట స్థానిక పోలీసుల సహకారం తీసుకుని అందరిని సమన్వయంతో ముందుకుసాగడంతో మిల్లర్లు దిగివస్తున్నారు. రెండు నెలల క్రితం వరకు ఐదారువేల మెట్రిక్ టన్నుల వరకు మాత్రమే సేకరణ జరిగేది, ఈ 50 రోజుల్లో 14.5లక్షల మెట్రిక్‌టన్నుల సేకరణ జరిగింది. ఈనెల 27న అత్యధికంగా 56,843 మెట్రిక్ టన్నుల సేకరణ జరిగింది.

**అందరి సహకారంతోనే.. :డిఎస్ చౌహాన్**

వ్యూహాత్మక ప్రణాళికలను అమలుచేయడం ద్వారా మిల్లర్ల నుంచి కస్టమ్స్ మిల్లింగ్ రైస్ సేకరిస్తున్నామని, తీసుకున్న చర్యలు సానుకూల ఫలితాలు ఇస్తున్నాయని కమిషనర్ డిఎస్ చౌహాన్‌అన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ సలహాలు, సూచనల మేర కు ఏళ్ల తరబడి బియ్యం అప్పగింతలో మిల్లర్లు చేస్తు న్న జాప్యాన్ని నివారించడానికి తీసుకుంటున్న చర్యలువల్ల సిఎంఆర్ సేకరణలో వేగం పెరిగిందన్నారు.

## దర్శకుడు కొరటాలకు సుప్రీంకోర్టులో చుక్కెదురు

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త :** శ్రీమంతుడు చిత్ర దర్శకుడు కొరటాల శివకు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. తెలంగాణ హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం క్రిమినల్ కేసును ఎదుర్కోవాల్సిందేనని అత్యున్నత న్యాయస్థానం తేల్చిచెప్పింది. స్వాతి పత్రికలో తాను రాసిన కథను దర్శకుడు కొరటాల శివ కాపి కొట్టారని రచయిత శరత్ చంద్ర దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన నాంపల్లి క్రిమినల్ కోర్టు దర్శకుడు కొరటాల శివపై చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. కింది కోర్టు ఉత్తర్వు లను సవాల్ చేస్తూ కొరటాల శివ హైకోర్టును ఆశ్రయించగా కింది కోర్టు తీర్పును సమర్థించింది.

## ప్రాజెక్టు పూర్తిచేసి త్వరలోనే సాగునీరు అందిస్తాం

### మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్,(అక్కన్నపేట)జనవరి 29,ప్రభాతవార్త :** గౌరవెల్లి, గండిపెల్లి ప్రాజెక్టులను అతి త్వరలో పూర్తిచేసి ఈ ప్రాంత రైతాంగానికి సాగునీరు అంది స్తామని రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం రాత్రి హుస్నాబాద్ నియోజకవర్గంలోని అక్కన్నపేట మండలంలో అక్కన్న పేట, అంతకపేట, జనగామ, గండిపల్లి, గుబ్బడి, రేగొండతోపాటు హుస్నాబాద్ మండలంలోని పందిల్ల, రాములపల్లి, వంగ రామయ్యపల్లిలో పలు అభివృద్ధి కార్యక్రమాలో పాల్గొన్నారు. అక్కన్నపేటలో మిషన్ భగీరథ వాటర్‌ట్యాంక్, గండిపల్లిలో పల్లె దావాఖానా, అంతకపేటలో వ్యాయా మశాల, ఐకెపి భవనం, జనగామలో మిషన్ భగీరథ వాటర్‌ట్యాంక్, అంతకపేట నుండి గుబ్బడి వరకు పంచాయతీ రాజ్‌రోడ్డు, రేగొండలో వాటర్ ట్యాంక్‌తో పాటు పల్లె దావాఖాన, మిషన్ భగీరథ ట్యాంక్, పంచాయతీ భవనాలను ప్రారంభించారు. అంతకు ముందు గండిపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గౌరవెల్లి ప్రాజెక్టు నుండి గండిపల్లి ప్రాజెక్టులోకి నీటిని తీసుకొచ్చే విధంగా సంబందిత అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల అనంతరం నూతన గ్రామ పంచాయతీ ఏర్పాట్లపై అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు.

## పోల్ తొలగించేందుకు రూ.లక్ష డిమాండ్

### రూ.20వేల లంచం తీసుకుంటూ ఎసిబికి చిక్కిన లైన్‌మన్

**అయిజ, జనవరి 29, ప్రభాతవార్త:** ప్లాట్‌లో పోల్ తొలగించేందుకు రూ.లక్షా 35వేల డిమాండ్ చేసిన ఘటనలో లైనమెన్ ఏసీబీ అధికారులకు చిక్కిన ఘటన జోగుళాంబ గద్వాల జిల్లా అయిజ మండల కేంద్రంలో చోటుచేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే..అయిజ మండల కేంద్రంలో సర్వేనెంబర్ 733లో వీరేష్ అనే వ్యక్తి 133గజాల ప్లాట్ కొన్నాడు. ఈ క్రమంలో ప్లాట్ ప్రాంతంలో డ్యామేజీ అయిన విద్యుత్ పోల్ తొలగించేందుకు లైన్‌మెన్ జీవరత్నంను సంప్రదించాడు. పోల్ తీయడానికి ఇబ్బంది అవుతుందని, కార్యాలయంలో ఖర్చులు ఉంటాయని రూ.లక్షా 35వేల లంచం డిమాండ్ చేశాడు. అనంతరం కొంత కొంత డబ్బులు చెల్లిస్తూ వచ్చాడు. అయితే ఫిబ్రవరి నెలలోనే పోల్ తొలగించినా డబ్బులు మళ్లీ డిమాండ్ చేయడంతో దీంతో ఏసీబీ అధికారులు బాధితుడు విషయం తెలిపాడు. ముందస్తు పథకం ప్రకారమే మహబూబ్‌నగర్ కార్యాలయంలో డబ్బులు తీసుకునేందుకు ఒప్పందం కుదుర్చుకుని సోమవారం సాయంత్రం మహబూబ్‌నగర్‌లోని తెలంగాణ చౌరస్తా వద్ద 6గంటల సమయంలో వీరేష్ అనే వ్యక్తి నుంచి అపోలో ఫార్మసీ వద్ద రూ.20వేల లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈమేరకు కేసు నమోదు చేసినట్లు ఏసీబీ అధికారి హరికృష్ణ గౌడ్ తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని నాంపల్లి కోర్టులో హాజరుపర్చనున్నట్లు ఆయన తెలిపారు.

## ప్రయాణికులకు మరింత భద్రత, మెరుగైన సాంకేతికత అవసరం

### అధికారులు, సిబ్బంది పెంపుపై సమీక్షలో డిజిపి రవిగుప్తా

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రైల్వే భద్రతపై డిజిపి రవి గుప్తా సోమవారం సమీక్షించారు. డిజిపి కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో రైల్వే, రహదారి భద్రత అదనపు డిజి మహేష్ భగవత్ సహా ఆర్‌పిఎఫ్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ నిత్యం లక్షలాది మంది ప్రయాణాలు సాగించే రైల్వే విభాగం భద్రత నిరంతరం పటిష్టంగా వుండాలని సూచించారు. రాష్ట్రంలో రైల్వే విభాగం భద్రతకు మరింత మంది అధికారులు, సిబ్బందిని సమకూర్చే విషయమై ప్రభుత్వంతో మాట్లాడి తగిన నిర్ణయం తీసుకుంటానని తెలిపారు. రైల్వే విభాగంలో ప్రభుత్వం తరపున 12 పోలీసు స్టేషన్లు, 17 అవుట్ పోస్టులు పనిచేస్తున్నాయని, ఈ స్టేషన్లలో మౌలిక వసతులను పెంచడంతోపాటు సిసి కెమెరాలు, సాంకేతిక అంశాలను మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. దేశంలో అత్యధిక సంఖ్యలో సిసి కెమెరాలు వున్న నగరాలలో హైదరాబాద్ మొదటి స్థానంలో వుందని, ఇదే సమయంలో రైల్వేస్టేషన్లలోనూ వీటిని మరింతగా ఏర్పాటు చేయాల్సిన అవసరం వుందని ఆయన అన్నారు. పండగలు, సెలవు రోజుల్లో వచ్చే రద్దీని దృష్టిలో వుంచుకుని రైల్వే స్టేషన్లలో మరింత భద్రతను పెంచాలని ఆయన సూచించారు. రైల్వే ట్రాక్‌లపై జరిగే అన్ని ప్రమాదాలపై విచారణ జరపాలని ఆయన కోరారు.

రైల్వే అదనపు డిజిపి మహేష్ భగవత్ మాట్లాడుతూ రైల్వే ట్రాక్‌లపై జరిగే ప్రమాదాలను నివారించేందుకు ఫుట్ ఓవర్ బ్రిడ్జిలతో పాటు ఆయా ప్రాంతాలలో ఫెన్సింగ్‌ను ఏర్పాటు చేయాల్సి వుందని అన్నారు. నాంపల్లి, కాజీపేట, మహబూబ్‌నగర్ తదితర ప్రాంతాలలో బాధితులు రైల్వే పోలీసు స్టేషన్లలో నేరుగా ఫిర్యాదు చేయడం వల్ల చాలావరకు సమస్యలకుల పరిష్కారం లభిస్తుందని ఆయన తెలిపారు. లింగంపల్లి, మేడ్చల్, బేగంపేట్‌లలో రైల్వే పోలీసులకు అవసరమైన సదుపాయాలను కల్పించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హా మీ ఇచ్చారు. సికింద్రాబాద్ రూరల్ రైల్వే పోలీస్ సబ్ డివిజన్, హైదరాబాద్, సికింద్రాబాద్ రైల్వే పోలీసు ఇన్‌స్పెక్టర్ల కార్యాలయాలను పునర్మిమాణం లేదా కొత్త వాటిని నిర్మించడం చేయాల్సి వుందని ఆయన తెలిపారు. రైల్వేలో మాదకద్రవ్యాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఆర్‌పిఎఫ్ ఐజి అరోమా సింగ్ ఠాకూర్, డిఆర్ఎం రాజీవ్‌కుమార్ గాంగ్లె తదితరులు పాల్గొన్నారు

## ప్రతీకారమేదైనా ఉంటే పార్లమెంట్ ఎన్నికల్లో తీర్చుకుందాం

### బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటిఆర్

**పరిగి, జనవరి 29, ప్రభాతవార్త :** కాంగ్రెస్‌వి 6 గ్యారంటీలు కావు 420 గ్యారం టీలు అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలోని ఎస్‌గార్డెన్‌లో ఏర్పాటు చేసిన పరిగి నియోజకవర్గ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

కారు సర్వీసింగ్‌కు వెళ్లి వచ్చింది అదే స్పీడుతో దూసుకు పోతుందన్నారు. ఏదైనా ప్రతీకారం ఉంటే పార్లమెంట్ ఎన్నికల్లో తీర్చుకుందాం అన్నారు. డిసెంబర్ 9న ఇచ్చిన హామీలను ఆరు గ్యారెంటీలను రెండు లక్షల రుణమాఫీ రైతుబంధు పదివేల నుంచి పదిహేను వేలు ఉన్న వారిని దేనితో కొడదాం అని అన్నారు. పచ్చిమోసం కాంగ్రెస్ నైజం అని ఎద్దేవా చేశారు. డిసెంబర్ 9న రెండు లక్షల రుణమాఫీపై సంతకం ఎందుకు చేయలేదు అని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మండిపడ్డారు. రైతుభరోసా పేరుతో దావోస్‌లో అంతర్జాతీయ నివేదికలపై తప్పుడు నివేదికలు ఇచ్చి వచ్చి అబద్ధాలు చెప్పారన్నారు. పూడూరు మండల్ దామగుండంలో 3000 ఎకరాలను నేవీరాడర్‌కు అప్పగించి 12 లక్షల చెట్లు పర్యావరణం జీవవైవిధ్యంపై దెబ్బతీస్తున్నారన్నారు. నేవీరాడర్‌ని రానివ్వకుండా గతంలో అడ్డుకున్నాం అని అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో 100 స్పీడుతో కారు దూసుకు వస్తుందన్నారు. చేవెళ్ల పార్లమెంట్లో బరీ మెజార్టీతో రంజిత్‌రెడ్డి గెలవనున్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపి రంజిత్‌రెడ్డి పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి మాజీ మంత్రి పట్నం మహేం దర్‌రెడ్డి పరిగి నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి కెటిఆర్

**FINKURVE FINANCIAL SERVICES LIMITED**

Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202, Kamala Mill Compound Lower Parel (W), Mumbai, Maharashtra - 400013

**PUBLIC NOTICE**

**Finkurve Financial Services Ltd.** through his facilitated partner Augmont Gold Tech Pvt. Ltd. వారి వద్ద తనఖా పెట్టిన బంగారు ఆభరణాల వేలం తేదీ: **05.02.2024** వ సమయం **10** గంటలకు **Augmont Gold For All H No 11-2-30, 1st floor, Near congress Bhavan, Wyra Road, Khammam-507001.** వద్ద జరుగుతుంది అని ఇందువమూలంగా ప్రజలకు తెలియజేయుచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.

**SREE MAHEERA KHAMMAM : SREE-13386.**

For More Details, Contact :
Kakkerla Sukumar : Mob. 9704858037

(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)

**FINKURVE FINANCIAL SERVICES LIMITED**

Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202, Kamala Mill Compound Lower Parel (W), Mumbai, Maharashtra - 400013

**PUBLIC NOTICE**

**Finkurve Financial Services Ltd.** through his facilitated partner Augmont Gold Tech Pvt. Ltd. వారి వద్ద తనఖా పెట్టిన బంగారు ఆభరణాల వేలం తేదీ: **05.02.2024** వ సమయం **10** గంటలకు **Augmont Gold For All, H. No. 2-2-66, 2nd Floor, Burmashell Road, Gandhi Chowk, Beside Harsha Hotel, Khammam, Telangana - 507003.** వద్ద జరుగుతుంది అని ఇందువమూలంగా ప్రజలకు తెలియజేయుచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.

**MATRIX - KHAMMAM : KHAM-01661, KHAM-44193.**

For More Details, Call : Kandula Vijaya Babu : Mob. 9440473167

(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా జీనియస్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన పుష్ప ది రైజ్... ఎంతటి సంచలన విజయం సాధించిందో తెలిసిందే.. 2021 బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది.. అల్లు అర్జున్ కెరీర్‌లోనే అతిపెద్ద విజయంగా

## కౌంట్‌డౌన్: 200 రోజుల్లో వరల్డ్‌వైడ్‌గా 'పుష్ప' రూల్స్ బిగిన్..



నిలవటంతోపాటు తనకు జాతీయ స్థాయి అవార్డు తెచ్చిపెట్టిన చిత్రగా పుష్ప నిలిచింది.. దీంతో దీనికి సీక్వెల్‌గా తెరకెక్కుతున్న పుష్ప2 ది రూల్ చిత్రంపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. ఈచిత్రం కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.. మేకర్స్ సోమవారం అభిమానులకు మరో అప్‌డేట్ ఇచ్చారు.. మరో రెండు వందల రోజుల్లో పుష్ప రూల్ బిగిన్ కాబోతోందని తెలిపారు.. 2024 ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఈచిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయ నున్నారు.. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుపుకుంటోంది.. త్వరలో మరిన్ని అప్‌డేట్స్ అందిస్తామని మేకర్స్ తెలిపారు.

# తెలుగు ప్రేక్షకులకు, అభిమానులకు ధన్యవాదాలు

## 'నా సామిరంగ' బ్లాక్‌బస్టర్ సెలబ్రేషన్స్‌లో అక్కినేని నాగార్జున

కింగ్ నాగార్జున అక్కినేని హోల్సమ్ ఎంటర్‌టైనర్ 'నా సామిరంగ'.. విజయ్ బిన్ని దర్శకుడుగా పరిచయం అయ్యారు.. శ్రీనివాసా సిల్వర్‌స్క్రీన్ పతాకంపై శ్రీనివాస చిట్టూరి నిర్మించారు. సంక్రాంతి సందర్భంగా విడుదలైన



ఈచిత్రం అన్నివర్గాల ప్రేక్షకుల నుంచి ఆదరణ అందుకుని బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచింది.. ఈ నేపథ్యంలో యూనిట్ బ్లాక్ బస్టర్ సెలబ్రేషన్స్‌ను ఘనంగా నిర్వహించింది.. అక్కినేని నాగార్జున మాట్లాడుతూ, అన్ కండిషనల్ లవ్ ఇచ్చిన తెలుగు ప్రేక్షకులకు , అభిమానులకు ధన్య వాదా లు అని తెలిపారు.. సినిమా జయాపజయాలతో సంబంధం లేకుండా మీరు ఎపుడూ ప్రేమను పంచుతూనే ఉన్నారని అన్నారు.. మీ చిరునవ్వే నాకు ధైర్యం, అన్నారు. ఎంతో పాజిటివ్‌గా ఉంటూ మాకు థియేటర్ , రిలీజ్ ఇచ్చిన డిస్ట్రిబ్యూటర్స్‌కు అందరికీ థాంక్స్ అన్నారు.. ఈసినిమా ప్రయాణం చాలా అద్భుతంగా జరిగిందని తెలిపారు. అందరూ ఎంతో ప్రేమతో పనిచేశారన్నారు. సెప్టెంబర్ 20న నాన్నగారి పుట్టినరోజున ఆయన విగ్రహావిష్కరణ చేసిన తర్వాత అదే రోజున ఈసినిమాను స్టార్ట్‌చేశామన్నారు.. అపుడే మా నమ్మకం నిజమైందన్నారు. విజయవంతంగా విడుదల చేశామని, అనుకున్న సమయానికి పూర్తిచేయ టానికి కారణం కీరవాణిగారే అని అన్నారు.. మా అందరినీ ప్రోత్సహిం చారని, అద్భుతమైన సంగీతం అందించారని తెలిపారు. కార్యక్రమంలో ఆస్కార్ విజేత సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి, హీరో అల్లరి నరేష్, దర్శకుడు విజయ్ బిన్ని, ఆషికా రంగనాథ్ తదితరులు మాట్లాడారు.

# ఇండస్ట్రీ, వెబ్, మీడియా అంతా సమష్టిగా పనిచేయాలి

సంక్రాంతి సినిమాల విడుదలపై ఇప్పటికి కూడ కొనసాగుతున్న కొన్ని అంశాల గురించి అదేవిధంగా తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్, తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్ కౌన్సిల్, తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్, గిల్డ్ నుంచి కొంతమంది ప్రొడ్యూసర్స్ సిఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సంగతి తెలిసిందే. ఈసందర్భంగా తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు దిల్ రాజు మాట్లాడుతూ, ముఖ్యమైన



విషయాలను మీడియాతో షేర్‌చేసుకోవటానికి ఏర్పాటు చేయటమైందన్నారు. సంక్రాంతి సినిమాల బరిలో నుంచి ఛాంబర్ కోరగానే పీపుల్‌మీడియా ఫ్యాక్టరీ నుంచి టీజీ విశ్వప్రసాద్ గారు వివేక్‌గారు, హీరో రవితేజగారు ముందుకొచ్చి తమ రిలీజ్‌డేట్ను ఫిబ్రవరి 9కి మార్చుకోవటం జరిగిందన్నారు. ఇపుడు అదే ఫిబ్రవరి 9కి భైరవకోన తమ రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేసిందన్నారు.. ముందు ఈ విషయం చాంబర్ నోటీసుకు రాలేదని, వచ్చిన వెంటనే ఏ కంటైన్మెంట్స్ అనిల్ సుంకర, రాజేష్ గార్లతో మాట్లాడటం జరిగిందన్నారు. వారు కూడ ఛాంబర్ వినతిని మన్నించి తమ డేట్నుఉ ఒక వారం రోజులు అంటే ఫిబ్రవరి 16కి మార్చుకోవటం జరిగిందని తెలిపారు. సమస్యలన్నింటిపైనా మరో రెండు రోజుల్లో ఈసి మీడింట్ పెట్టుకుని సమస్యలు అన్నటికి పరిష్కారాలను తీసుకుని మళ్లీ అతి త్వరలో సిఎం రేవంత్‌రెడ్డిగారిని కలిసి దీని గురించి చర్చించటం జరుగతుందన్నారు. సిఎంగారు స్పందించిన విధానానికి ధన్య వాదాలు తెలుపుతున్నా మన్నారు. కార్యక్రమంలో తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్ కౌన్సిల్ ప్రెసిడెంట్ దామోదర్ ప్రసద్, తెలుగు ఫిలిం ప్రొడ్యూ సర్ కౌన్సిల్ సెక్రటరీ టి. ప్రసన్న కుమార్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నుంచి వివేక్ కూచిభొట్ల, ఏకే ఎంటర్‌టైన్‌మెంట్ రాజేష్ మాట్లాడారు.

# టీనేజ్ డ్రామాగా 'మ్యాజిక్'

యువ ప్రతిభను ప్రోత్సహించటంతో ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఎపుడూ ముందు ఉంటుంది.. గత ఏడాది ఎందరో కొత్త వారిని పరిచయం చేసి మ్యాడ్ చిత్రానిన రూపొందించి విజయం అందుకుంది.. ఇపుడు మరోసారి అలాంటి మ్యాజిక్ చేయటానికి సిద్ధమైంది.. జెర్సీ వంటి క్లాసికల్ సినిమా తర్వాత దర్శకుడు గౌతమ్ తిన్ననూరి పలువురు కొత్తవారిని ప్రధాన పాత్రల్లో పరిచయం చేస్తూ మ్యాజిక్ అనే సెన్సిబుల్ టీనేజ్ డ్రామాతో ముందుకు రావాలని నిర్ణయించారు.. ఈ కథ, త్వరలో జరగబోయే తమ కాలేజీ ఫెస్ట్‌కోసం ఒక ఒరిజినల్ సాంగ్‌ను కంపోజ్ చేయటానికి నలుగురు టీనేజర్లు చేసే ప్రయత్నం చుట్టూ తిరుగు



తుంటుంది.. ఈసినిమాలో ప్రతి ఒక్కరికీ కనెక్ట్ అయ్యే ఎన్నో అంశాలుంటాయి.. గౌతమ్ తిన్ననూరి తాజా చిత్రం కోసం జాతీయ అవార్డులు గెలుచెకున్న సాంకేతిక నిపుణులు పనిచేశారు.. చిత్ర నిర్మాణంలో పాల్గొన్న ప్రతి టెక్నీషియన్‌ను ఈచిత్ర కథాంశం అత్యంత ఆకర్షణీయమైన అంశంగా మారింది.. ప్రముఖ సాంకేతిక నిపుణులు వారి బిజీషెడ్యూల్స్ మధ్య కూడ ఈచిత్రాన్ని అద్భుతంగా మలిచారు. అనిరుధ్ సంగీతం అందించారు. అందమైన లొకేషన్లలో చిత్రీకరణ జరిపారు.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సాయి సౌజన్యతో కలిసి సూర్యదేవర నాగవంశీ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. శ్రీకర స్టూడియోస్ ఈచిత్రాన్ని సమర్పిస్తోంది.. చిత్రీకరణ పూర్తిచేసుకుంది.. 2024 వేసవిలో తెలుగు, తమిళ భాషల్లో విడుదల చేయనున్నట్టు నిర్మాతలు ప్రకటించారు.

# థియటర్ నుంచి స్టైల్‌తో బయటకు వస్తారు..

యంగ్ హీరో యష్ పూరి హీరోగా నటించిన కొత్త సినిమా హ్యాపీ ఎండింగ్.. ఈచిత్రంలో అపూర్వ రావ్ హీరోయిన్‌గా నటించింది.. ఈ చిత్రాన్ని హమ్స టెక్ ఫిలింస్, సిల్లీ మాంక్స్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మించాయి.. యోగేష్‌కుమార్ , సంజయ్‌రెడ్డి, అనిల్ పల్లాల నిర్మాతలు.. కౌశిక్ భీమిడి దర్శకత్వం వహించారు.. ఫిబ్రవరి 2 విడుదల కానుంది.. ఈసందర్భంగా నిర్మాత అనిల్ పల్లాల మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే.. సిల్లీ మాంక్స్ అనేది



కంటెంట్‌క్రియేటింగ్ కంపెనీ..మేం 24 కిస్సెస సినిమా ద్వారా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టాం.. ఆ సినిమా యూత్‌ఫుల్ మూవీ అయినా మంచి మెసేజ్ ఉంటుంది.. అలాగే హ్యాపీ ఎండింగ్ సినిమా కూడ యూత్‌కు నచ్చేలా ఉంటుంది.. మెసేజ్ ఓరియెం టెడ్‌గా నిర్మించాం.. మేం పలు అంతర్జాతీయ ఫిలింఫెస్టివల్స్‌కు వెళ్తుంటాం.. అక్కడ సినిమాలను గమనిస్తుంటాం.. మేకింగ్, డిస్ట్రిబ్యూషన్, బిజినెస్ ఎలా చేస్తున్నారనే అంశాలపై స్టడీ చేశాం... సినిమాలకు ప్రమో షనల్ యాక్టివిటీస్‌తోపాటు డిస్ట్రిబ్యూషన్ కూడ చేశాం.. మా వింతగాథ వినుమా, జార్జిరెడ్డి సినిమాలు చేశాం.. ఇపుడు హ్యాపీ ఎండింగ్ మూవీ ప్రాజెక్టు సెట్ చేసి అనుకున్న బడ్జెట్‌లో కంప్లీట్ చేశాం.. కొత్త హీరో కాబట్టి రిలీజ్ తర్వాత మూవీకి వచ్చే రెస్పాన్స్‌ను బట్టి బిజినెస్ చేయాలనుకుంటున్నాం. ఒక సినిమాకు కథ ఇంపార్టెంట్, ఇతర అంశాలు ఎలా ఉన్నా. కథ బలంగా ఉంటే ముందుకు వెళ్లొచ్చు.. హ్యాపీ ఎండింగ్ మూవీ కథలో పొటెన్షియాలిటీ ఉంది. ఈ కథ మీద నమ్మకం పెట్టుకున్నాం.. కొంత ఖర్చు అటూ ఇటూ అయినా రిస్క్‌చేశాం.. ఒక వర్త్‌ఫుల్ సినిమా చేశామని అనుకుంటున్నాం.. హ్యాపీ ఎండింగ్ మూవీ చూస్తే మీరు ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు ఒక ఆలోచనలో పడతారు.. యష్ మంచి ఆర్టిస్టుకాబట్టి బాగా పెర్ఫార్మ్ చేశాడు.. తన క్యారెక్టర్‌లో ఎమోషన్‌ను చూపించాడు.. హీరోయిన్ కూడ థియేటర్ నుంచి వచ్చిన ఆర్టిస్టే ఆమె నటనకూడ ఆకట్టుకునేలా ఉంటుంది. అందరూ యంగ్ టీం కాబట్టి మీ ఎంకరేజ్‌మెంట్ కావాలని కోరుతున్నాను.. ఏషియన్ వారి ద్వారా మా మూవీని రిలీజ్ చేస్తున్నాం. మా సంస్థ నుంచి ఓటిటి తీసుకొచ్చే ఆలోచన ఇపుడు లేదు. రైటర్స్ టీం ఉంది.. వారితో మంచి స్క్రిప్టు చేసి అది సంతృప్తిగా ఉంటేనే కంటెంట్ మేకింగ్‌కు వెళ్తుంటాం, సినిమాల్లోనూ అదే ఫాలో అవుతుంటాం..




# 'గేమ్ ఆన్' బిగ్ టికెట్ లాంచ్

గీతానంద్, నేహాసోలంకి జంటగా దయానంద్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం గేమ్ ఆన్... సీనియర్ నటులు మధుబాల, ఆదిత్య మీనన్, శుభలేఖ సుధాకర్ కీలకపాత్రల్లో నటించారు.. కస్తూరి క్రియేషన్స్ అండ గోల్డెన్ వింగ్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై రవి కస్తూరి నిర్మించారు.. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని ఈచిత్రం ఫిబ్రవరి 2న విడుదల కానుంది.. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, పాటలకు మంచి స్పందన వచ్చింది.. తాజాగా గేమ్ ఆన్ మూవీ బిగ్ టికెట్‌ను నిర్మాత దిల్‌రాజు, నటుడు శ్రీకాంత్ హీరోలు ఆదిసాయికుమార్, అశ్విన్, తరుణ్ లాంచ్ చేసి సినిమా




సక్సెస్ కావాలంటూ విషెస్ తెలిపారు.. ఆస్ట్రేలియాలో జరగనున్న సెలబ్రిటీ క్రికెట్ కార్నివాల్, కర్టెన్ రైజర్ ఈవెంట్ ఆదివారం హైదరాబాద్‌లో జరిగింది.. ఈకార్యక్రమంలో యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. మాజీ భారత మహిళా క్రికెట్ కెప్టెన్ మిథాలీరాజ్ హాజరయ్యారు.. ఈసందర్భంగా చిత్ర దర్శక, నిర్మాతలు మాట్లాడారు.. ఇదొక సైకలాజికల్ థ్రిల్లర్ మూవీ అన్నారు. గేమ్ థీమ్‌లో సాగుతూ యాక్షన్, రొమాన్స్‌తోపాటు ఫ్యామిలీ ఎమోషన్స్ కూడ ప్రేక్షకులను అలరిస్తాయన్నారు.

# 'షరతులు వర్తిస్తాయి' సాంగ్ రిలీజ్

చైతన్యరావు, భూమిశెట్టి జంటగా నటించిన చిత్రం షరతులు వర్తిస్తాయి'.. కుమారస్వామి దర్శకత్వం వహించారు.. ఈచిత్రాన్ని స్టార్ లైట్ స్టూడియోస్ బ్యానర్‌పై నాగార్జున సామల, శ్రీష్‌కుమార్ గుండా, డాక్టర్ కృష్ణకాంత్ చిత్తజల్లు నిర్మించారు.. అన్నికార్యక్రమాలు పూర్తిచేసుకుని త్వరలో విడుదల కానుంది.. సోమవారం ఈచిత్రం



నుంచి పన్నెండు గుంజల పందిర్ల కిందా.. అనే లిరికల్ సాంగ్‌ను ప్రముఖ దర్శకుడు శేఖర్ కము ్మలచే విడుదల చేశారు.. అనంతరం ఆయన మాట్లాడారు.. దర్శకుడు కుమారస్వామి నాకు చాలా కాలంగా తెలుసు అని అన్నారు. బాగా కష్టపడి పనిచేసే వ్యక్తి అన్నారు. ఈపాటను చూస్తుంటే తెలంగాణ మట్టివాసన కన్పిస్తోందన్నారు.. సురేష్ బొబ్బిలి సంగీతం, పెద్దింటి అశోక్‌కుమార్ సాహిత్యం ఆకట్టుకున్నాయన్నారు.. ప్రతి పెళ్లిలో ఈ పాట విన్పిస్తుందని అనుకుంటున్నానని అన్నారు.. చైతన్యరావు నటన చలా నాచురల్‌గాచేస్తున్నారని అన్నారు.. టీంకు ఆల్‌ది బెస్ట్ విషెస్ అని తెలిపారు. కార్యక్రమంలో మామిడి హరికృష్ణ, హీరో చైతన్యరావ్, దర్శకుడు కుమారస్వామి, లిరిసిస్ట్ పెద్దింటి అశోక్‌కుమార్ తదితరులు మాట్లాడారు.

# ప్రేమికులు చూడాల్సిన సినిమా'

## 'ట్రూ లవర్' టీజర్ లాంచ్‌లో అతిథులు

మణికందన్, శ్రీ గౌరి ప్రియ , కన్న రవి లీడ్ రోల్స్‌లోనటిస్తున్న సినిమా ట్రూ లవర్.. ఈ సినిమాను మిలియన్ డాలర్ స్టూడియోస్, ఎంఆర్ పి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై నజేరత్ వసీలియన్,మగేష్ రాజ్ వసీలియన్, యువరాజ్ గణేషన్ నిర్మించారు. ఓ విభిన్నమైన ప్రేమకథగా దర్శకుడు ప్రభురామ్ వ్యాస్ రూపొందించారు.. ఈసినిమాకు తెలుగులో మాస్ మూవీ మేకర్స్, మారుతి టీం ప్రొడక్షన్‌పై స్టార్ డైరెక్టర్ మారుతి, ప్రొడ్యూసర్ ఎస్‌కెఎన్ ప్రజెంటర్స్‌గా వ్యవహరిస్తున్నారు.. వాలెంటైన్స్‌డే సందర భంగా ఫిబ్రవరి 14న సినిమా రిలీజ్ కానుంది.. సోమవారం



టీజర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. నిర్మాత ఎస్‌కెఎన్ మాట్లాడుతూ, సినిమాను చూపించేది కెమెరాకన్నుతో కాబట్టి మా మీడియా కెమెరామెన్, వీడియో గ్రాఫర్స్ ఫ్రెండ్స్ ద్వారా ట్రూలవర్ సినిమా టీజర్, రిలీజ్ చేయించామని అన్నారు. నేను, మారుతి డబ్బింగ్ సినిమాలతో కెరీర్ స్టార్ట్ చేశామన్నారు. ట్రూలవర్ ఫస్ట్ కాపీ చూసి తెలుగులో మనమే చేద్దామని అనుకున్నామన్నారు. దర్శకుడు ప్రభురామ్ ఈచిత్రాన్ని తెరకెక్కించారన్నారు. ఈసినిమా తమిళంతోపాటు తెలుగు, కన్నడ, అన్ని భాషల్లో హిట్ అవుతుందన్నారు.. శ్రీగౌరి ప్రియకు ఈసినిమా మంచి పేరు తీసుకురావాలన్నారు.. ఈసినిమా ఘన విజయం సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. ఫిబ్రవరి 9న విడుదల కానుందని తెలిపారు. దర్శకుడు మారుతి మాట్లాడుతూ, దర్శకుడు తను చూసి లైఫ్‌నే తెరకెక్కించాడని అన్నారు. తమిళంలో ఫిబ్రవరి 9న రిలీజ్ అవుతున్న ట్రూ లవర్ సినిమాను తెలుగులో రిలీజ్ చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో డైలాగ్స్, లిరిక్ రైటర్ రాకేందు మౌళి, దర్శకుడు ప్రభురామ్, హీరోయిన్ శ్రీగౌరి ప్రియ, హీరో మణికందన్ తదితరులు మాట్లాడారు.

**సుహాస్ హీరోగా నటిస్తున్న 'అంబాజీపేట మ్యారేజి బ్యాండు' సినిమాతో హీరోయిన్‌గా తెలుగు తెరకు పరిచయం అవుతోంది శివానీ నాగరం..ఈ చిత్రాన్ని జీఎ2 పిక్చర్స్, దర్శకుడు వెంకటేష్ మహా బ్యానర్ మహాయన మోషన్ పిక్చర్స్ ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.. దుశ్యంత్ కటికినేని దర్శకుడు.. ఫిబ్రవరి 2న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరోయిన్ శివాని నాగరం మీడియాతో మాట్లాడారు.. ఆమె మాటల్లోనే..**

## ఛాలెంజింగ్‌గా అన్పించింది

అంబాజీ పేట మ్యారేజి బ్యాండు లాంటి మంచి మూవీతో టాలీవుడ్‌లో అడుగుపెడుతున్నందుకు చాలా ఆనందంగా ఉంది.. ఒక పెద్ద బ్యానర్‌లో మంచి టీం ఉన్న సినిమాతో పరిచయం కావటం హ్యాపీగా ఉంది.. ఈసినిమాపై కాన్ఫిడెంట్‌గా ఉన్నా.. టీం అంతా పూర్తి పాజిటివ్‌గా ఉంది.. మాది హైదరాబాద్,.. ఈసినిమా కోసం ఫస్ట్‌టైమ్ మరో ఊరికి వెళ్లాను.. షూటింగ్ అంతా హ్యాపీగా జరిగింది.. 75 రోజుల పాటు అమలాపురం, అంబాజీపేట ప్రాంతాల్లో ఉన్నాం.. అక్కడి వాతావరణ చాలా బాగుంది.. ఈ మూవీలో మామూలు తెలుగు భాషలోనే మాట్లాడాను.. ఆడిషన్ ద్వారానే ఈసినిమాలో అవకాశం నాకు లభించింది.. ఫస్ట్‌డే షూటింగ్ వరకు నేనే హీరోయిన్ అని నమ్మలేపోయా.. మంచి స్క్రిప్టుతో హీరోయిన్‌గా ఎంట్రీ కావటం నిజంగా లక్కీగా అన్పించింది.. ఈచిత్రంలో నా క్యారెక్టర్ పేరు లక్ష్మి, ఇందులో కొన్ని ఎమోషనల్ సీన్స్ చేయటం ఛాలెం జింగ్‌గా అన్పించింది.. షూటింగ్‌కు ముందు నెలరోజుల పాటు ముందుగానే ప్రిపేర్ అయ్యా.. ప్రతి డైలాగ్ నేర్చుకున్నా.. ఇంకా పర్ఫెక్ట్‌గా చేయాలని ఉండేది.. ఈ ప్రిపరేషన్‌తో సెట్‌లో నటించటం కష్టంగా అన్పించ లేదు.. రియల్ లైఫ్‌లో నేను కూచిపూడి డ్యాన్సర్‌ని.. పిల్లలకు సంగీతం నేర్పిస్తూ ఉంటా.. అయితే ఈసినిమా పాట పాడటానికి, డ్యాన్స్ చేయటానికి అవకాశం రాలేదు.. యాక్టింగ్ గురించి మొదట్లో తెలియదు.. ట్రైనింగ్ తీసుకున్నా. సుహాస్‌తో వర్క్‌చేయటం హ్యాపీగా అన్పించింది.. కంఫర్ట్‌గా ఉండేది. తెలుగు అమ్మాయిలే హీరోయిన్స్ అయితే షూటింగ్స్ త్వరగా చేసుకోవచ్చు.. డైరెక్టర్‌గా ఈచిత్రంలో ప్రతి పాత్రకు ఇంపార్టెన్స్ ఉండేలా తీర్చిదిద్దారు.. ప్రతి క్యారెక్టర్ బ్యూటిఫుల్‌గా ఉం టుంది.. హీరోయిన్ గానే కాదు కథలో కీలకంగా ఉండే నటిగా ప్రతిభ చూపించే అవకాశం ఉండే క్యారెక్టర్స్ కూడ చేయాలను కుంటున్నాను.. అవి కథలో అలా వచ్చి వెళ్లేవి కాకుండా ఇంపాక్ట్ ఉండే రోల్స్ అయితే ఓకే చేస్తా.. ఎపిలో ప్రమోషనల్ టూర్ చేశాం.. ప్రజలు చూపించిన అభిమానం మర్చిపోలేను. ఎంతో ప్రేమ చూపించారు.. ట్రైలర్‌కు కూడ మంచి స్పందన వచ్చింది.. ఈసినిమాలో నేను చేసిన లక్ష్మి క్యారెక్టర్‌కు మంచి పేరువస్తుందని ఆశిస్తున్నా.. కొన్ని కొత్త ఆఫర్స్ వచ్చాయి. కానీ ఇప్పటిదాకా మరే మూవీ ఒప్పుకోలేదు.. సావిత్రి, శ్రీదేవి, కమల్‌హాసన్, రజనీకాంత్, అల్లు అర్జున్, నాని, సుహాస్, వీళ్లంతా నా ఫేవరేట్ యాక్టర్స్.



# 11వ అవతారంగా భావిస్తున్న మోడీ

## ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే విమర్శ



**డెహ్రాడూన్, జనవరి 29:** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తనను తాను విష్ణుమూర్తి 11వ అవతారంగా అనుకుంటున్నారని, రాజకీయాలలో ముడిపెడుతున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే నిశిత విమర్శలు చేశారు. ప్రజలు ఉదయం లేవగానే దేవీ దేవతలు, గురువుల ముఖాలు చూడడానికి బదులు తనముఖమే చూడాలని కోరుకుంట్నూడని అన్నారు. డెహ్రాడూన్‌లోని బన్నూ స్కూల్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలోఖర్గే మాట్లాడుతూ, విష్ణుమూర్తి దశావతారులు గురించి అందరికీ తెలుసునని, ప్రధాని ఇప్పుడు విష్ణువు 11వ అవతారంగా అనిపించుకునే ప్రయత్నాలు చేస్తున్నారు అన్నారు. మతపరమైన సెంటిమెంట్లు ఉపయోగించుకుని ఈ ఏడాది లోక్‌సభ ఎన్నికల్లో గెలవాలనుకుంటున్న బీజేపీని తిప్పి కొట్టాలని ప్రజలను కోరారు. మతాన్ని రాజకీయాలతో ముడిపెడితే మంచి, చెడులను నిర్వచనం చాలా కష్టమవుతుందన్నారు.ఎమతాన్ని ఒక ఉపకరణంగా మోడీ, బీజేపీ వాడుకుంటున్నాయి. విద్వేష భావాలను సృష్టిస్తున్నాయి. వారికి దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమంపై ఎలాంటి ఆసక్తి లేదు. సొంత అధికారం, ఎజెండా పైనే వారి దృష్టి ఉంది అని ఖర్గే విమర్శించారు.

కాంగ్రెస్, ఆ పార్టీ నేతలను చూసి బీజేపీ భయపడుతోందని, ఆ కారణంగానే వారిని ఆడిపోసుకుంటుందని ఖర్గే అన్నారు. జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, సోనియాగాంధీ, రాహుల్ గాంధీతో పాటు బేజీపీ నేతలు కలల్లోకి వస్తుండడంతో వారికి నిద్రపట్టడం లేదన్నారు. కాంగ్రెస్‌పట్ల ఉన్న భయంతో బీజేపీ అధికారంలో ఉన్న అసోంలో కాంగ్రెస్ పర్యటనను అడ్డుకుంటోందన్నారు. కాంగ్రెస్ ర్యాలీపై రాళ్లు విసిరారని, పోస్టర్లు జెండాలను తొలగించారని చెప్పారు.

# ఇంద్రవెల్లి నుంచే రేవంత్ శంఖారావం

### బిజెపి కోటలో పాగా కోసం కాంగ్రెస్ ప్రయత్నం

**హైదరాబాద్,జనవరి 29,ప్రభాతవార్త:** లోక్‌సభ ఎన్నికలకు ఇంద్రవెల్లి నుంచి జంగ్‌సైర్ వినిపించడానికి తెలంగాణ ముఖ్యమంత్రి టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రడీ అవుతున్నారు. ఫిబ్రవరి 2న ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి సభ ఏర్పాటుకు ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జీ మంత్రి సీతక్క ఏర్పాట్లు చూసుకుంటున్నారు. గత గురువారం ఎల్‌బిస్టేడియంలో బూత్‌లెవల్ లీడర్స్ కన్వెన్షన్‌లో రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా టిపిసిసి అధ్యక్షుడిగా ద్విపాత్రాభినయం చేసుకుంటూ 'అవునూ నేనే తెలంగాణ పునర్నిర్మాణ మేస్త్రీని - ఇంద్రవెల్లికి వస్తున్నా కాసుకోండి నా బిడ్డల్లారా...!!' మాట్లాడి లోక్‌సభ ఎన్నికల వేడిని రాజేశారు. తెలంగాణలో కనిష్టంగా 12 లోక్‌సభ ఎంపి సీట్లను -గరిష్ఠంగా 14 సీట్లను గెలుచుకోవాలనే లక్ష్యంతో రేవంత్‌రెడ్డి మిషన్ ఇప్పటికే ప్రారంభించారు. మెదక్ జిల్లాకు చెందిన నలుగురు బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలకు సమయం ఇచ్చి కలవడం మరోవైపు హైదరాబాద్‌లో స్థానబలిమి పెంచుకోవాలనే ఉద్దేశ్యంతో బిఆర్‌ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌తో గంటసేపు మంతనాలు చేయడంతో ప్రతిపక్షశిబిరంలో అపనమ్మకం బీజం వేశారు. ఆదిలాబాద్ పార్లమెంట్ నియో జకవర్గం పరిధిలోని ఏడు నియోజకవర్గాలలో కాంగ్రెస్ ఒకే ఒక్క ఎమ్మెల్యేను ఖానాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కలిగివుంది. ఆదిలాబాద్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న బిజెపి సిట్టింగ్ ఎంపి సోయంబాబురావు అక్కడ నుంచి 2019లో 58,560 పైచిలుకు ఓట్లతో బిఆర్ ఎస్‌పై గెలుపొందారు. ఆదిలాబాద్‌లో 10,63,977 మంది పార్లమెంట్ ఎన్నికలలో ఓటు వేశారు. సిఎం రేవంత్‌రెడ్డి తన ప్రతికూలతలను అనుకూలతగా మార్చుకోవడంలో దిట్ట. వ్యక్తిగత జీవితం నుంచి రాజకీయ ప్రస్తానం వరకు ఆయన అలాగే అంచెలంచలుగా ఎదిగారు.

## ఉస్మానియా వర్సిటీకి అవసరమైన

# సహకారం అందిస్తాం

### ఒయు ఆర్ట్సుకాలేజ్ భవనానికి ఇంటిగ్రేటెడ్ లైట్స్‌ప్రొజక్షన్ షోను ప్రారంభించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



**హైదరాబాద్ (తార్నాక), జనవరి 29, ప్రభాతవార్త:** వందేమాతర ఉద్యమం మొదలు కొని మలిదశ తెలంగాణ ఉద్యమాలకు అడ్డగా ఓ.యూ నలిచిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ సాంస్కృతిక పర్యాటక మంత్రిత్వ శాఖ ఆద్వర్యంలో సోమవారం రాత్రి రూ. 11.8 కోట్ల వ్యయంతో ఆర్ట్స్ కాలేజ్ భవానికి ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ లైట్స్ ప్రొజక్షన్ షోను కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇలాంటి బృహత్కార్యాలు చేసే అవకాశం కల్పించిన ప్రధాని నరేంద్రమోదికి కృజ్ఞతలన్నారు. ఇంకా ఉస్మానియా యూనివర్సిటీకి కేంద్ర ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం అందిస్తామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి హామినిచ్చారు. అనంతరం వైస్‌చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ యాదవ్ మాట్లాడుతూ మౌలిక సదుపాయాల పెంపునకు సహకారం అందించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి కృతజ్ఞతలన్నారు.లేజర్ వెలుగులద్వారా తెలంగాణ, ఒ.యు ప్రాముఖ్యతను చెప్పేలా ఏర్పాటు చేశారు.

**సింథెటిక్ అథ్లెటిక్ ట్రాక్‌ను ప్రారంభించిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి**

ఓ.యూ ఏగ్రౌండ్‌లో ఖేలో ఇండియా ప్రోగ్రాంలో భాగంగా నిర్మించిన సెంథెటిక్ అథ్లెటిక్ ట్రాక్‌ను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రారంభించారు. దేహదారుఢ్యానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. ఓ.యూ నుంచి జాతీయ అంతర్జాతీయ స్థాయి ఛాంపియన్లను తీర్చిదిద్దేందుకు ఇలాంటి మౌలిక వసతులు ఉపయోగపడుతాయన్నారు.

# కోదండరాం, అలీఖాన్ ప్రమాణం నేటికి వాయిదా

## చైర్మన్‌కు సమాచారం ఇవ్వకుండానే మండలికి రాక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 29:** గవర్నర్ కోటాలో ఎంపికైన టిజెఎస్ అధ్యక్షుడు ప్రొఫసర్ కోదండరాం, సియాసత్ ఎడిటర్ మీర్ అమీర్ అలీఖాన్ మంగళవారం ఉదయం శాసనమండలిలో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. కాగా, సోమవారం ఉదయం 11 గంటలకు ప్రమాణ స్వీకారం చేసేందుకు శాసనమండలికి వారిద్దరు చేరుకున్నారు. అయితే అక్కడ మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అందుబాటులో లేరు. దీంతో వారు 3,4 గంటల పాటు వేచి చూశారు.

మధ్యాహ్నాం తర్వాత వారు మండలి ఆవరణ నుంచి తిరిగి వెళ్లిపోయారు. అంతకు ముందు కోదండరామ్ మీడియాతో మాట్లాడుతూ ప్రమాణ స్వీకారం గురించి మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డికి సమాచారం ఇవ్వలేదన్నారు. మండలి చైర్మన్‌కు ఆరోగ్యం బాగాలేదని చెప్పారు. అయితే వస్తారేమోనని కాసేపు వెయిట్ చేశామన్నారు. ఈనెల 30న ఉదయం 9-30 గంటలకు ప్రమాణ స్వీకారం చేస్తామని చెప్పారు. సెక్రటరీ నరసింహాచార్యులతో చైర్మన్‌కు సమాచారం పంపించామన్నారు. మండలి చైర్మన్ తమకు ఫోన్‌లో టచ్‌లోకి రాలేదన్నారు. గవర్నర్ కోటాలో ఇంతకు ముందు ఇద్దరిని నామినేట్ చేసిన వారి విషయంలో కోరు కేసు నడుస్తుందన్నారు. రాజ్యాంగ బద్దంగానే తాము నామినేట్ అయ్యామన్నారు. తమ ఎన్నికకు సంబంధించి గవర్నర్ కూడా గెజిట్ విడుదల చేసిందని చెప్పారు. ఇదిలా ఉండగా, బుధవారం (31వ తేదీన) సాయంత్రం మహేశ్‌కుమార్‌గౌడ్, బల్మూరి వెంకట్ ఎమ్మెల్సీలుగా ప్రమాణం చేయనున్నారు. వారిద్దరు ఎమ్మెల్యే కోటాలో ఎన్నికైన వారు.

**వారు సమాచారం ఇవ్వలేదు: గుత్తా**

ఈనెల 25వ తేదీ నుంచి గొంతు నొప్పి,దగ్గు, జ్వరంతో బాధపడుతున్నానని తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ంరెడ్డి పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడుతూ వైద్యుల పర్యవేక్షణలో ఆ రోజు నుంచి ఎలాంటి కార్యక్రమాలలో పాల్గొనకుండా చికిత్స పొందుతున్నానని తెలిపారు. అనారోగ్యంతో ఉండటంతోనే గణతంత్ర దినోత్సవం సందర్భంగా 26వ తేదీ సాయంత్రం గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అతిథ్యం ఇచ్చిన ఎట్ హోమ్ కార్యక్రమానికి కూడా వెళ్లలేదని తెలిపారు. అదే విధంగా ముంబాయిలో ఈనెల 27,28,29 తేదీలలో జరుగుతున్న ఆల్ ఇండియా ప్రిసైడింగ్ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్‌కు కూడా వెళ్లలేదని చెప్పారు.

## డెక్కన్ కిచెన్ కూల్చివేత కేసులో..

# సినీనటులు వెంకటేష్, రానాలకు షాక్

### కేసు నమోదు చేయాలని నాంపల్లి కోర్టు ఆదేశం

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** ఫిల్మ్‌నగర్‌లోని డెక్కన్ కిచెన్ కూల్చివేతలో దగ్గుబాటి కుటుంబానికి నాంపల్లి క్రిమినల్ కోర్టు షాక్ ఇచ్చింది. డెక్కన్ కిచెన్ కూల్చివేతకు సంబంధించి సినీ హీరోలు దగ్గుబాటి వెంకటేష్, దగ్గుబాటి రానాలతో పాటు సురేష్, అభిరామ్‌లపై కేసులు నమోదు చేయాలని సోమవారం ఆదేశించింది. దగ్గుబాటి కుటుంబ సభ్యులు నలుగురిపై సెక్షన్ 448, 452, 380, 506, 120 బి కింద కేసులు నమోదు చేయాలని సూచించింది. కోర్టు ఆదేశాలను దిక్కరించి తమ హోటల్‌ను నిందితులు కూల్చివేశారని, దీనివల్ల రూ. కోట్లు నష్టం వచ్చిందని,అంతేగాక ఫర్నీచర్‌ను కూడా ఎత్తుకు పోయారని కిచెన్ ఎండి నందకుమార్ దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయస్థానం విచారించి ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. డెక్కన్ కిచెన్ కూల్చివేతపై తనకు కోర్టు ఆదేశాలు ఉన్నాయని, అయినప్పటికీ 60 మంది ప్రైవేట్ బౌన్సర్లతో కలిసి హోటల్‌ను ధ్వంసం చేశారని పిటిషనర్ తరపు న్యాయవాది వాదించారు. ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయస్థానం కేసు నమోదుకు ఆదేశించింది.

## టైపింగ్‌లో గిన్నిస్ రికార్డును అధిగమించిన న్యాయవాది అశ్రఫ్

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** వేగంగా టైప్ కొట్టడంలో గిన్నీస్ రికార్డును అధిగమించాడు హైకోర్టు న్యాయవాది ఎస్‌కె అశ్రఫ్..సోమవారం హైకోర్టు బార్ అసోసియేషన్ హాలులో అంగ్లం ఆల్ఫాబెట్స్‌ను కేవలం 2.69 సెకండ్స్‌లో టైప్ చేసి రికార్డు సృష్టించారు. గతంలో 3.70 సెకండ్లలో నమోదైనట్లు అశ్రఫ్ తెలిపారు. న్యాయవాదుల సమక్షంలో ఆయన రికార్డు బ్రేక్ చేశారు.

## నూతన స్టాఫ్ నర్సులకు రేపు నియామకపత్రాలు

### ఎల్‌బిస్టేడియంలో అందజేయనున్న సిఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నూతనంగా నియమించబడిన స్టాఫ్ నర్సులకు రేపు(బుధవారం) నియామకపత్రాలను అందజేయనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా బుధవారం ఎల్‌బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్టాఫ్ నర్సులకు నియామక పత్రాలను అందజేయనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా సోమవారం పరిశీలించారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేయనున్న నేపథ్యంలో ఏర్పాట్లు ఘనంగా చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఎటువంటి టోలుపాట్లు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. స్టాఫ్ నర్సుల పోస్టులకు ఎంపికైన వారి తుది జాబితాను రాష్ట్ర వైద్య, ఆరోగ్య సేవల రిక్రూట్‌మెంట్ బోర్డు ఆదివారం వెల్లడించిన విషయం తెలిసిందే. వైద్య, ఆరోగ్యశాఖలోని 9 విభాగాల్లో కలిపి 6956 మంది స్టాఫ్‌నర్సుల మెరిట్ జాబితాను రిక్రూట్‌మెంట్ బోర్డు ప్రకటించింది. మొత్తం 40వేల మంది దరఖాస్తు చేసుకున్నారు. గత ఏడాది ఆగస్టు 2న రాత పరీక్షను నిర్వహించిన సంగతి తెలిసిందే.

## హైకోర్టులో అంబేద్కర్ విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరిస్తాం

### న్యాయవాదులకు సిజె అలోక్ అరాధే హామీ

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్నట్టే తెలంగాణ హైకోర్టులో కూడా ఘనంగా ఆవిష్కరిస్తామని న్యాయవాదులకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే హామీ ఇచ్చారు.

గణతంత్ర దినోత్సవం రోజు గోప్యంగా విగ్రహ ప్రతిష్టకు భూమి పూజ చేయడంపై బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు రఘునాథ్, న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ ఆధ్వర్యంలో న్యాయవాదులు సోమవారం సిజేను కలిసి వినతిపత్రం సమర్పించారు. వారి వినతిపై న్యాయమూర్తులు జస్టిస్ లక్ష్మణ్, జస్టిస్ విజయసేన్ రెడ్డి, జస్టిస్ వినోద్‌కుమార్ సమక్షంలో సిజే హామీ ఇచ్చారు. సిజే హామీ పట్ల న్యాయవాదులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# వేసవిలో విద్యుత్ కొరత లేకుండా చేస్తాం

### నిరంతరం, నాణ్యమైన సరఫరా: డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** వచ్చే వేసవిలో తెలంగాణలో కోత లేకుండా నిరంతరం, నాణ్యమైన కరెంట్‌ను సరఫరా చేస్తామని విద్యుత్ శాఖ మంత్రి మల్లుభట్టి విక్రమార్క స్పష్టం చేశారు. కొంత మంది విద్యుత్ సరఫరాపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంత్రి కార్యాలయం సోమవారం ఒక ప్రకటనలో ఇటువంటి తప్పుడు వదంతులు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ చీకట్లో ఉండాలని కలలు కంటున్న బిఆర్‌ఎస్ సోషల్ మీడియా వీరుల ఆశలు, అసలు స్వరూపాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఇటువంటి వారికి ప్రజలే బుద్ధి చెబుతారని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యం ప్రజల ప్రభుత్వమని, ప్రజల కలలు నిజం చేయడమే ధ్యేయమన్నారు. తెలంగాణలో విద్యుత్ సరఫరా విషయంలో గత సంవత్సరంతో పోలిస్తే 2023 డిసెంబరు 7 నుండి గణనీయంగా మెరుగుపడిందన్నారు. ఆ నెలలో రాష్టంలో ప్రతీ రోజు సగటున 207.7 మిలియన్ యూనిట్ల విద్యుత్ సరఫరా చేశామని, అదే 2022 డిసెంబరులో సగటున 200 మిలియన్ యూనిట్లు మాత్రమే సరఫరా అయిందని వివరించారు. ఈ నెలలో ఇప్పటి వరకూ రాష్టంలో సగటున 242.43 మిలియన్ యూనిట్ల విద్యుత్ సరఫరా చేశామన్నారు. గత ఏడాది ఇదే కాలంలో సగటున 226 మిలియన్ యనిట్లు మాత్రమే సరఫరా చేసినట్లు చెప్పారు. కాగా ఫిబ్రవరి నుండి ఏప్రిల్ వరకూ విద్యుత్ డిమాండ్‌ను తీర్చడానికి తగిన చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని 1200 మెగావాట్ల విద్యుత్‌ను కొనుగోలు చేసేందుకు వివిధ రాష్ట్రాలతో ఒప్పందాలు చేసుకున్నట్లు పేర్కొన్నారు.



సిఐడి అధికారుల బృందాన్ని అభినందిస్తున్న అదనపు డిజి శిఖా గోయల్

# సెల్‌ఫోన్ చోరీలు, మిస్సింగ్ కేసుల విచారణలో ప్రశంసనీయ సేవలు

### సిఐడి సిబ్బందికి అదనపు డిజి అభినందన

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** సెల్‌ఫోన్‌ల చోరీలు, మిస్సింగ్ కేసుల విచారణలో, బాధితులకు న్యాయం చేకూర్చడంలో తెలంగాణ సిఐడి విభాగం దేశంలోనే మొదటి స్థానంలో సాధించి మరో ఘనతను అందుకుంది. కేంద్ర టెలికమ్యూనికేషన్స్ శాఖ సహకారంతో దేశవ్యాప్తంగా ఏర్పాటైన సెంట్రల్ ఇక్విప్‌మెంట్ ఐడెంటిటి రిజి స్టర్ (సిఈఐఆర్)ను వాడి గడచిన తొమ్మిది నెలల వ్యవధిలో రాష్ట్ర వ్యాప్తంగా 19 వేల సెల్‌ఫోన్లను నిందితుల నుంచి స్వాధీనం చేసుకోవడం లేదా వాటి ఆచూకీ గుర్తించడంలో సిఐడి పోలీసులు విజయం సాధించారు. సెల్‌ఫోన్ చోరీలు, మిస్సింగ్ కేసులను తీవ్రంగా పరిగణించిన కేంద్రం ఈ తరహా కేసులను వేగంగా పరిష్కరించేందుకు సిఈఐఆర్‌ను గత ఏడాది ఏప్రిల్ నెలలో ప్రారంభించడం తెలిసిందే. దీనికి సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా 31 పోలీసు యూనిట్లలోని 780 పోలీసు స్టేషన్లకు సిఈఐఆర్ యూజర్ ఐడిలను ఏప్రిల్ 18వ తేదీన అందజేయడం విదితమే. ఈ సందర్భంగా అన్ని పోలీసు స్టేషన్లలో ఎంపిక చేసిన వారికి దీని అమలుకు సంబంధించి శిక్షణ ఇచార్రు. కాగా సిఈఐఆర్ పోర్టల్‌కు రాష్ట్ర వ్యాప్త నోడల్ అధికారిగా సిఐడి చీఫ్ శిఖా గోయల్ వ్యవహరిస్తున్నారు. ఈ పోర్టల్ అమలు వల్ల ఇప్పటి వరకు సిఈఐఆర్ పోర్టల్ అమలులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 19 వేల సెల్‌ఫోన్లను బాధితులకు ఇవ్వడం లేదా గుర్తించడం చేయగలిగారు. కాగా సిఈఐఆర్ పోర్టల్ రాష్టంలో సమర్ధవంతంగా అమలులో కీలకంగా వ్యవహరించిన సిఐడి ఎన్‌జెపి ఎస్‌పి లావణ్య, ఇన్‌స్పెక్టర్ సురేష్ బాబు, ఏఎస్‌ఐ సంజీవరావు, మహిళా కాని స్టేబుల్ అనురాధలను సిఐడి చీఫ్ శిఖా గోయల్ సోమవారం నాడు తన కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో టెలి కమ్యూనికేషన్స్ సీనియర్ అధికారులు శ్రీనివాసరావు, యోగేంద్ర కుమార్ బోన్సాడే, లక్ష్మణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తులు పంచండి.. తెలంగాణభవన్ శంకుస్థాన చేసుకుంటాం

## కేంద్ర హోంశాఖతో మల్లు రవి భేటీ

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** ఢిల్లీలో ఉన్న ఆస్తులు పంపిణీ చేసే తెలంగాణభవన నిర్మాణం చేసుకోవడానికి కేబినెట్ ఆమోదం తెలపుతుందని మల్లురవి అన్నారు. కేంద్ర హోంశాఖ అధికారులతో ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లు రవి సోమవారం సమావేశమైనారు. తెలంగాణ అంశాలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్ విభజన, ఆస్తుల పంపకానికి ఇరు రాష్ట్రాల అంగీకార పత్రాలను అధికారులకు మల్లురవి అందజేశారు. హోంశాఖ తర్వగా నిర్ణయం తీసుకుంటే తెలంగాణ భవన్ ఏర్పాటు ప్రక్రియ ప్రారంభం అవుతుందని తెలిపారు. త్వరగా హోంశాఖ నిర్ణయం తీసుకుంటుందని భావిస్తున్నామని ఆయన చెప్పారు. తెలంగాణ రాష్ట్ర పెండింగ్ అంశాలను తెలంగాణ రెసిడెంట్ కమిషనర్‌తో చర్చించి త్వరలో కేంద్ర అధికారులను కలిసి పరిష్కారం కృషిచేస్తాను. ఎన్‌డిఆర్‌ఎఫ్ నిధులు కూడా అధికంగా మంజూరు చేయాలని కోరాను అని మల్లు రవి తెలిపారు.

శబరిబ్యాక్ మూడు ఎకరాలు పటౌడీహౌజ్ గోదావరి బ్లాక్ నర్సింగ్ హాస్టల్ ఏపికి నిర్ణయించినట్లు తెలిపారు ఆంధ్రప్రదేశ్ విభజించి దశాబ్దకాలం అవుతున్నా కేంద్రంలోని బిజెపి రెండు రాష్ట్రాల మధ్య వివాదాలు విభజన సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందని తెలంగాణ ప్రభుత్వ అధికార ప్రతినిధి మల్లు రవి ఆవేదన చెందారు. సిపిఐ జాతీయ కార్యదర్శి డి. రాజాను తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లు రవి సోమవారం సిపిఐ జాతీయ కార్యాలయంలో మర్యాదకపూర్వకంగా కలిశారు.

తెలంగాణలో ప్రభుత్వం ఏర్పాటుకు సిపిఐ చేసిన సహకారం మరువలేమని ఆయన తెలిపారు. తెలంగాణకు సంబంధించిన విభజన సమస్యలు పరిష్కారంకు కూడా జాతీయ స్థాయిలో సిపిఐ సహకరించాలని ఆయన కోరారు.ఏకపక్షంగా ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాలను సీలేరు ప్రాజెక్టును కూడా ఆంధ్రప్రదేశ్‌లో విలీనం చేశారని గుర్తుచేశారు.

లోక్‌సభ,రాజ్యసభలో సహకారం కావాలని ఆయన కోరారు. సిపిఐ సెంట్రల్ కమిటీ సభ్యుడు కె.నారయణకు కూడా పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు. మల్లురవి వెంట టిపిసిసి ప్రధాన కార్యదర్శులు నర్సా రెడ్డి,సింగం చరణ్, కౌశిక్‌యాదవ్,ఎలుగొండ మధుసూధన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## విద్యార్థినిపై పోలీసుల దురుసు ప్రవర్తన.. స్పందించిన ఎన్‌హెచ్‌ఆర్‌సి

### నాలుగు వారాల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశం

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో విద్యార్థినిపై పోలీసులు దురుసుగా ప్రవర్తించడాన్ని జాతీయ మానవ హక్కుల కమిషన్ స్పందించింది. ఈ ఘటనను మీడియా ద్వారా తెలుసుకున్న కమిషన్ సుమోటోగా విచారణకు స్వీకరించింది. ఎబివిపి విద్యార్థినిపై మహిళా కమిషన్ జుట్టుపట్టి లాగిన ఘటనపై రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. పూర్తి వివరాలను నాలుగు వారాల్లో సమర్పించాలని ఆదేశించింది. విచారణను వాయిదా వేసింది. తెలంగాణ హైకోర్టుకు వ్యవసాయ,ఉద్యాన విశ్వవిద్యాలయాలకు చెందిన 100 ఎకరాలను కేటాయిస్తూ జారీ చేసిన జీవో 55 ను ఉపసంహారించుకోవాలని కోరుతూ ఎబివిపితో పాటు పలు విద్యార్థి సంఘాలు ఆందోళన చేస్తున్నాయి.ఆ క్రమంలో ఈ నెల 25న ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినిని ఓ మహిళా కానిస్టేబుల్ జుట్టుపట్టి ఈడ్చుకుపోయిన ఫోటోలు, విడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

# విద్యుత్ పంపిణీ సంస్థల డైరెక్టర్ల తొలగింపు

### కొత్త డైరెక్టర్ల నియామకానికి నోటిఫికేషన్ విడుదల

### ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ సర్కార్

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థల్లో (డిస్కంలు) నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న 11 మంది డైరక్టర్లను తొలగిస్తూ తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇదే సమయంలో డైరక్టర్ల పోస్టులకు కొత్త వారిని నియమించాలని మరో నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు వీటికి సంబంధించి సోమమవారం ప్రభుత్వం వేర్వేరు ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ స్టేట్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (టిఎస్ఎస్పీడీసీఎల్), నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ (టిఎస్ఎన్పీడీసీఎల్)లో పనిచేస్తున్న వారిలో 11 మంది డైరక్టర్ల సేవలను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. వీరిలో టిఎస్ఎస్పీడీసీఎల్‌లో పనిచేస్తున్న జె శ్రీనివాస్‌రెడ్డి, డైరక్టర్ (ఆపరేషన్స్) 9 సంవత్సరాల 2 నెలలు, టి శ్రీనివాస్, డైరక్టర్ (ప్రాజెక్ట్స్) 10 సంవత్సరాల 5 నెలలు, కెరాములు, డైరక్టర్ (కమర్షియల్, డిపిఇ, అసెస్‌మెంట్, ఎనర్జీ ఆడిట్), జి పర్వతం, డైరక్టర్ (హెచ్‌ఆర్ అండ్ ఐఆర్), 5 సంవత్సరాల 4 నెలలు, ఎస్ స్వామిరెడ్డి, డైరక్టర్ (ఐపిసి అండ్ ఆర్‌ఎసి), 4 నెలు, గంప గోపాల్, డైరక్టర్ (ఇ ఆడిట్, డిపిఇ, అసెస్మఎంట్) 2 సంవత్సరాల 5 నెలలుగా పనిచేస్తున్నారు. అలాగే టీఎస్ఎన్పీడీసీఎల్ పనిచేస్తున్న బి వెంకటేశ్వరావు, డైరక్టర్ (హెచ్‌ఆర్), 10 సంవత్సరాల 5 నెలలు, పి మోహన్‌రెడ్డి, డైరక్టర్ (ప్రాజెక్ట్), 5 సంవత్సరాల 4 నెలలు, పి సంధ్యారాణి, డైరక్టర్ (కమర్షియల్) 5 సంవత్సరాల 4 నెలలు, ఎ గణపతి, డైరక్టర్ (ఐపిసి అండ్ ఆర్ఏసి) 5 సంవత్సరాల4 నెలలుగా పని చేస్తున్నారు.

**కొత్తగా డైరెక్టర్ల నియామకాలకు దరఖాస్తుల ఆహ్వానం**

విద్యుత్ పంపిణీ సంస్థల్లో ముగ్గురు డైరక్టర్ల నియామకాలకు సంబంధించి దరఖాస్తులను అహ్వానించింది. తమ దరఖాస్తులను మార్చి 1వ తేదీ నాటికి సమర్పించాలని తెలిపింది. వీరి పదవీ కాలం 2 సంవత్సరాల పాటు ఉంటుందని అందులో తెలిపింది.

# జిఓ నం. 59పై కీలక ఆదేశాలు

### నిర్మాణాలకు, లేఅవుట్‌లకు అనుమతులు ఇవ్వొద్దు: రోనాల్డ్‌రోస్

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** ప్రభుత్వ భూముల క్రమబద్దీకరణకు సంబంధించి జి.ఓ.నెంబరు.59పై హైదరాబాద్ మహానగర పాలక సంస్థ(జిహెచ్‌ఎంసి) కమిషనర్ కీలక ఆదేశాలు జారీచేశారు. జి.ఓ.నెంబరు.59లో చాలా అక్రమాలు జరిగాయంటూ ఫిర్యాదుల వెల్లువెత్తాయి. చాలా వరకు అక్రమ క్రబద్దీకరణ జరిగిందని కమిషనర్‌కు ఫిర్యాదులు రావడంతో కమిషనర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వ భూముల క్రమబద్దీకరణకు సంబంధించి పున: పరిశీలన పూర్తయ్యే వరకు నిర్మాణాలకు, లే అవుట్‌లకు అనుమతులు ఇవ్వరాదని జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్‌రోస్ ఆదేశాలు జారీ చేశారు. రంగారెడ్డి, మేడ్చేల్-మల్కాజిగిరి, సంగారెడ్డి జిలాన్లల పరిధిలో తదుపరి ఆదేశాలు వచ్చే వరకు అనుమతులు నిలిపివేయాలన్నారు. ఈమేరకు చీఫ్ సిటీ ప్లానర్లు, సిటీ ప్లానర్లు, డిప్యూటీ కమిషనర్లు, డిప్యూటీ సిటీ ప్లానర్లు, సహాయ సిటీ ప్లానర్లను కమిషనర్ ఆదేశించారు.

## ఫిలిం క్రిటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సురేష్

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** ఫిలిం క్రిటిక్స్ అసోసియేషన్ (ఎఫ్‌సిఎ) అధ్యక్షునిగా కవిరాయని సురేష్ ఎంపికయ్యారు. అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్లు అందరూ సురేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకుంటూ తీర్మానం చేశారు. ఈ మేరకు హైదరాబాద్‌లో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం లక్ష్మీనారాయణ మీడియాకు తెలిపారు. ఎక్యూటివ్ మెంబర్ల సమావేశంలో సురేష్‌ను అధ్యక్షునిగా బలపరుస్తూ సభ్యులు ఆమోదం తెలిపారని చెప్పారు. కాగా ఫిలిం క్రిటిక్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఉన్న కొండేటి సురేష్‌ను కొన్ని కారణాల వల్ల ఎగ్జిక్యూటివ్ కమిటీ ఆమోదం మేరకు ఆయన్ను ఆ పదవి నుండి ఇటీవల తొలగించారు. ఈ నేపథ్యంలో నూతన అధ్యక్షునిగా కవిరాయని సురేష్‌ను నియమిస్తూ ఎగ్జిక్యూటివ్ కమిటీ తీర్మానం చేసిందని పేర్కొన్నారు.

# ప్రజల చెంత రేవంత్.. కుటుంబం కోసం కెటిఆర్

## ఎఐసిసి మీడియా ఇన్‌చార్జి సునీతపాల్

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** రేవంత్‌రెడ్డి ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం ఆలోచిస్తాడు కెటిఆర్ కుటుంబం కోసం తపనపడుతాడని ఏఐసిసి మీడియా ఇంచార్జీ సునీతపాల్ అన్నారు.

గాంధీభవన్‌లో విలేఖరులతో ఆమె మాట్లాడుతూ కెసిఆర్ కుటుంబం మొన్నటి వరకు ప్రజలను దోచుకుందని ఆరోపించారు.బిజెపి కోసం బిఆర్‌ఎస్ పనిచేస్తుందని ఆమె విమర్శించారు. అధికారం కోల్పోయాక బిఆర్‌ఎస్ నాయకులకు మతిస్థిమితం కోల్పోయారని అన్నారు. వందరోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తాం అని ఆమె అన్నారు.యాభై రోజులు కాలేదు అపుడే విమర్శలు చేస్తే ఎలా అని అన్నారు

**30లక్షల మందికి ఉద్యోగకల్పన శుద్ధ అబద్ధం : అధికారప్రతినిధి భవానీరెడ్డి**

కెసిఆర్ 30లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చారని ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత అబద్దాలు చెబుతున్నారని టిపిసిసి అధికార ప్రతినిది భవానిరెడ్డి ఆరోపించారు .గత పది ఏళ్ళుగా ఎందుకు కులగణన చేయలేదని ఆమె ప్రశ్నించారు. కవితకు ఈడి నోటిసులు వచ్చిన ప్రతిసారి ఢిల్లీలో టెంట్ వేస్తదని అపహాస్యం చేశారు. కెసిఆర్ పదేళ్ళలో మహిళలకు ఏంచేయలేదని అన్నారు.గోప్రొ కెమెరాలు పెట్టుకొని వాళ్ళు కార్మిక సంఘ ఆటోలలో కెటిఆర్ తిరుగుతున్నారని విమర్శించారు.

**కవిత మాటలకు నవ్వాలో.. ఏడ్వాలో : విహెచ్**

కులగణన చేశా అని కెసిఆర్ అన్నారు కానీ నివేదిక బయటపెట్టలేదు పూలేజయంతి, వర్ధంతికి కెసిఆర్ ఏనాడు రాలేదు కవిత మాటలు చూస్తే నవ్వాలో ఏడ్వాలో అర్థం కావడలేదు అని పిసిసి మాజీ అధ్యక్షుడు వి.హనుమంతరావు అన్నారు.

పార్లమెంట్ ఓట్లకోసమే బిసి పాట పాడుతున్నారు. రాహుల్ బిసిలగురించి మాట్లాడితే మిగితావాళ్ళు మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ చేసే గొప్ప పనులన్నీ ప్రచారం చేయాలి ఐఐటి ఐఐఎంఎస్‌లలో రిజర్వేషన్లు తెచ్చింది కాంగ్రెస్ అని హనుమంతరావు అన్నారు, బడుగుబలహీనులకు మేలు చేసింది కాంగ్రెస్ అని హనుమంతరావు తెలిపారు.

# మెగాస్టార్‌ను కలిసిన కెఎస్‌భరత్




**హైదరాబాద్:** టాలివుడ్ స్టార్ హీరో మెగాస్టార్ చిరంజీవిని టీమిండియా స్టార్‌క్రికెటర్ కెఎస్‌భరత్‌మర్యాదపూర్వకంగా కలిసాడు. ఇంగ్లండ్‌తో తొలిటెస్ట్‌నేపథ్యంలో హైదరాబాద్‌లోనే ఉన్న కెఎస్‌భరత్ చిరంజీవి నివాసానికి వెళ్లాడు. అరంగటపాటు గడిపాడు. ఈసందర్భంగా తన టెస్ట్ జెర్సీని మెగాస్టార్ చిరంజీవికి బహుమతిగా ఇచ్చాడు. మెగాస్టార్ చిరంజీవి పద్మవిభూషణ్ పురస్కారానికి నామినేట్ అయిన నేపథ్యంలో ఆయన ఇంటికి సందర్శకుల తాకిడి పెరిగింది. సినీరాజకీయ ప్రముఖులతోపాటు క్రికెటర్లు కూడా ఆయన్ను కలుస్తున్నారు. ఈ క్రమంలోనే టీమిండియా స్టార్ వికెట్‌కీపర్ కెఎస్‌భరత్ మెగాస్టార్‌ను కలిసి అభినందనలు తెలిపారు. చాలారోజులుగా తన అభిమాన హీరో చిరంజీవి కలవాలనుకుంటున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్ టెస్ట్ నాలుగురోజుల్లోనే ముగియడంతో ఐదోరోజు కెఎస్‌భరత్‌కు వీలుచిక్కడంతో చిరంజీవిని కలిసి అభినందనలు తెలిపారు.

# రెండో టెస్టుకు రాహుల్, జడేజాలు దూరం!




సెలక్షన్‌కమిటీసర్ఫరాజ్‌ఖాన్, సౌరభ్‌కుమార్, వాషింగ్టన్‌సుందర్‌లను ఎంపికచేసింది. ప్రస్తుతం సర్ఫరాజ్‌ఖాన్, వాషింగ్టన్‌సుందర్ భారత్ ఏ జట్టు తరపున ఇంగ్లండ్ ఏజట్టుతో అనధికారిక టెస్ట్ సిరీస్ ఆడుతున్నారు. భారత జట్టుకు ఎంపికయిన ఆవేశ్‌ఖాన్ ప్రస్తుతం రంజీట్రోఫీ ఆడుతున్నాడు. ఆతని సేవలు అవసరం అయితే భారత్‌జట్టులో చేరతాడు. జట్టులోకి వచ్చినా తుదిజట్టులో సర్ఫరాజ్ ఖాన్‌ను ఆడించే అవకాశం లేదు. ఆతడికి రజత్‌పటీదార్‌తో పోటీ

**హైదరాబాద్:** ఇంగ్లండ్‌తోరెండో టెస్ట్‌కనఉ ముందు టీమిండియాకు బిగ్‌షాక్ తగిలింది. స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్రజడేజా, స్టార్ బానయటర్ కెఎల్‌రాహుల్‌లు గాయాలతో జట్టుకు దూరం అయ్యారు. తొడ కండరాల గాయంతో రవీంద్రజడేజా, కుడితొడ నొప్పితో కెఎల్‌రాహుల్‌లు రెండో టెస్టుకు దూరం అయ్యారని బిసిసిఐ వెల్లడించింది. ఇద్దరినీ బిసిసిఐ మెడికల్ టీమ్ పర్యవేక్షిస్తోందని తెలిపింది. ఇద్దరి స్థానాల్లో అజిత్ అగార్కర్ సారథ్యంలోని మెన్స్ ఉంది. వాషింగ్టన్‌సుందర్ రీఎంట్రీతో కుల్దీప్ యాదవ్‌కు మరోసారి నిరాశే అవుతుంది. వైజాగ్ వేదికగా శుక్రవారం రెరండో టెస్టుప్రారంభం అవుతుంది. రెండో టెస్టుకు భారత్‌లో రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్, యశస్విజైస్వాల్, శ్రేయస్ అయ్యర్, కెఎస్‌భరత్, ధృవ్‌జురైల్, రవిచంద్రన్ అశ్విన్, అక్షర్‌పటేల్, కుల్దీప్‌యాదవ్, మహ్మద్‌సిరాజ్, ముకేష్‌కుమార్, జస్‌ప్రీత్‌బుమ్రా, ఆవేశ్‌ఖాన్, రజత్‌పటీదార్, సర్ఫరాజ్‌ఖాన్‌లు ఉంటారు.

# భారత్ డేవిస్‌కప్ జట్టుకు పాక్ వీసాలు!

**న్యూఢిల్లీ:** భారత్ డేవిస్ కప్‌జట్టుకు పాకిస్థాన్ వీసాలు జారీచేసింది. ఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషనర్ కార్యాలయం రోహిత్‌రాజ్‌పాల్ బృందానికి వీసాలు మంజూరుచేసింది. 60 ఏళ్ల తర్వాత టీమిండియా ఇపుడు దాయాది గడ్డపై అడుగుపెడుతోంది. ఫిబ్రవరిలో డేవిస్‌కప్ వరల్డ్‌గ్రూప్ ప్లే ఆఫ్స్ ఆడేందుకు భారత బృందం పాకిస్థాన్‌కువెళ్లనుంది. ఇస్లామాబాద్‌లోని స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో భారత్, పాకిస్థాన్ జట్లమధ్య ఫిబ్రవరి 3,4 తేదీల్లో డేవిస్‌కప్ టైమ్యాచ్‌జరుగుతుంది. తొలిసారిగా 1964లో పాక్‌కు భారత్‌జట్టు వెళ్లింది. లాహోర్‌లోజరిగిన ఆమ్యాచ్‌లో భారత్4-0తో పాక్‌ను చిత్తుచేసింది. 2019లో కజకిస్తాన్ వేదికగా దాయాదులు తలపడిన టైమ్యాచ్‌లోనూ భారత్ 4-0తో విజేతగా నరిలిచింది. దాంతో 2019లో మాదిరిగానే ఈసారి కూడా తటస్థ వేదికపై టైమ్యాచ్ నిర్వహించాలని అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య ను భారత్ అధికారులు కోరారు. ఐటిఎఫ్ అధికారులు అంగీకరించలేదు. ఈసారి భారత్‌ఝుట్టు టైమ్యాచ్‌కోసం పాక్‌కువెళ్లాల్సి వచినచంది. ఈసారి స్టార్‌ప్లేయర్ రోహన్ బోపన్న పాక్‌కు వెళ్లడంలేదు. టీమ్‌లో రోహిత్‌రాజ్‌పాల్, యుకీ బ్రాంబీ, రామ్‌కుమార్ రామనాథన్, ఎన్‌శ్రీరాం బాలాజీ, సాకేత్‌మైనేని, నికీ కలాఇయండాపూనచ, దిగ్విజయ్ ఎస్టీ ప్రజ్వల్‌దేవ్‌లు ఉంటారు.

# తనపై దాఖలైన పరువునష్టం కేసు కొట్టివేయాలని ధోనీ పిటిషన్

**న్యూఢిల్లీ:** తనపై మాజీ బిజినెస్ భాగస్వాములు దాఖలుచేసిన పరువునష్టం దావాను కొట్టివేయాలని, విచారణ అర్హత లేదని ఢిల్లీ హైకోర్టుకు భారత మాజీ కెప్టెన్ ఎంఎస్‌ధోనీ నివేదించాడు. మాజీ భాగస్వాములు మిహిర్ దివాకర్, ఆతడి భార్య సౌమ్యాదాస్ హైకోర్టులో ఈపిటిషన్ దాఖలుచేసినసంగతి తెలిసిందే. తమ పరువుకు




భంగం వాటిల్లేందుకు కారణమైన ధోనీతోపాటు కొన్ని సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌లు మీడియా సంస్థలపై నష్టపరిహారంతోపాటు ఎలాంటి కథనాలు ప్రచురించకుండా నిరోధించాలని పిటిషన్‌లోకోరారు. దీనితో ధోనీ తరపున ప్రతినిధులు హైకోర్టుకు హాజరయ్యారు. తాము రాంచీ కోర్టులో వారిపై పిటిషన్ దాఖలుచేసిన తర్వాతనే ధోనీపై వారు పరువునష్టం దావా వేసారు.

తమకు ఎలాంటి నోటీసులు డాక్యుమెం ట్లు అందలేదని, హైకోర్టురిజిస్ట్రీద్వారానే కేసునమోదయినట్లు తెలిసిందన్నారు. వారి వాదనలను పరిగణనలోనికి తీసుకున్న హైకోర్టు మూడురోజుల్లో ధోనీ న్యాయవాదులకు పిటిషన్ దారుల తరపున న్యాయవాది డాక్యుమెంట్లు అందించాలని ఆదేశించింది. ఈదశలో ధోనీతో పాటు మీడియా సంస్థలు పలు సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌లకు వ్యతిరేకంగా ఎలాంటిమధ్యంతర ఉత్తర్వులు జారీచేయలేమని హైకోర్టు వెల్లడించింది.

అయితే పిటిషన్‌దారుల పరువుకు నష్టం కలిగించేలా కంటెంట్‌ను పోస్టుచేయకుండా ఆ సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌లను ఆదేశిస్తామని తెలిపింది. తర్వాత విచారణను ఏప్రిల్ 3కు వాయిదావేసింది.



# పేసర్ బుమ్రాకు ఐసిసి మందలింపు

**హైదరాబాద్:** టీమిండియా పేసర్ జస్‌ప్రీత్‌బుమ్రాను ఐసిసి మందలించింది. ఇంగ్లండ్‌తో హైదరాబాద్‌లోజరిగిన తొలిటెస్టులో బుమ్రా ఐసిసి నిబంధనలు ఉల్లంఘించినట్లు గుర్తించింది. ఆతడినిమందలించడంతోపాటు ఒక డీమెరిట్‌పాయింట్ విధించింది. తొలిటెస్టు రెండో ఇన్నింగ్స్‌లో బుమ్రా సహనం కోల్పోయాడు. బౌలర్ల సహనానికి పరీక్షగా నిలిచిన ఓలీపోప్‌ను ఔట్‌చేసేందుకు తీవ్రంగాయత్నించాడు. ఈ క్రమంలోనే కాసనత సహనం కోల్పోయిన బుమ్రా ఓలీపోప్ పరుగుతీసే సమయంలో ఉద్దేశ్యపూర్వకంగా అడ్డువెళ్లాడు. దాంతో ఇద్దరూ ఒకరినొకరు ఢీకొన్నారు. ఈ ఘటనలో బుమ్రాదే తప్పిదంగా భావించిన అంపైర్లు మ్యాచ్‌రిఫరీకి ఫిర్యాదుచేసారు. ఐసిసి ప్రవర్తనా నియమావళిలోని అర్టికల్ 2.12 రూల్‌ప్రకారంబుమ్రా తప్పుచేసాడని భావించిన రిఫరీ ఆతనిపై చర్యలు తీసుకున్నాడు. బుమ్రా కూడా తన తప్పును అంగీకరించడంతో మందలింపుతోపాటు ఒక డీమెరిట్‌పాయింట్ విధించి వదిలేసాడు. రెండేళ్లకాలంలో నాలుగు డీమెరిట్‌పాయింట్స్‌వస్తే ఒక టెస్టు లేదా రెండుపరిమిత ఓవర్ల మానయచ్ ఆడకుండా నిషేధిస్తారు. ఈ మ్యాచ్‌లో బుమ్రా ఆరువికెట్లు తీసాడు. స్పిన్‌కు అనుకూలంగా ఉన్న వికెట్‌పై అద్భుత బౌలింగ్‌తో చెలరేగాడు. ఓలిపోప్‌ను 196 పరుగులవదనద ఔట్‌చేసి ఔరా అనిపించాడు. అయినా కూడా భారత్‌కు ఈమ్యాచ్‌లో ఓటమి తప్పలేదు.



# ఐపిఎల్ 17 సీజన్‌కోసం పంత్ రెడీ!

**బెంగళూరు:** టీమిండియా వికెట్‌కీపర్ రిషబ్‌పంత్ రీఎంట్రీకి సిద్ధం అవుతున్నాడు. ఐపిఎల్ 17వ సీజన్‌లో ఢిల్లీకేపిటల్స్ కెప్టెన్‌గా రీ ఎంట్రీ ఇస్తానని చెపతున్నాడు. కెరీర్‌లో రాకెట్‌గా దూసుకెళుతున్న సమయంలో కారు యాక్సిడెంట్ జీవితాన్ని తల్లకిందులుచేసింది. రెండేళ్లక్రితం నాటి యాక్సిడెంట్‌ను గుర్తుచేసుకున్న పంత్ ప్రపంచంలో నా కథ ముగిసిందని జీవితంలో మొదటిసారి అనిపించిందని, నేను ఎంతో అదృష్టవంతుడిని అని ఎంతోపెద్దప్రమాదంనుంచి బతికి బయటపడ్డానని అన్నాడు. ఏదో శక్తితనను కాపాడిందని, కోలుకునేందుకు 16నుంచి 18 నెలలు పడుతుందని డాక్టర్లుచెప్పారన్నాడు. రెండోజీవితం లభించినందుకు లక్కీగా ఫీలవుతున్నానన్నాడు.

ప్రమాదం జరిగిన తర్వాతనుంచి పంత్ బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీకి వెళ్లి శిక్షణపొందుతున్నాడు. ఫిట్‌నెస్‌పై దృష్టిపెట్టాడు. కష్టమైన వ్యాయామాలుచేసి తక్కువ సమయంలోనే ఫిట్‌గా మారాడు. ప్రస్తుతం బ్యాటింగ్‌ప్రాక్టీస్‌తో బిజీగా ఉన్న పంత్ ఐపిఎల్ 17వ సీజన్‌కోసం సిద్ధం అవుతున్నాడు.

# మళ్లీ పెరుగుతున్న క్రూడ్ ధరలు..

**న్యూఢిల్లీ, జనవరి 29:** ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్లలో క్రూడాయిల్ ధరలు పెరుగుతున్నాయి. గడచిన మూడు రోజులుగా రేట్లలో పెరుగుదల కొనసాగుతూనే ఉంది. మూడు రోజుల కిందట అమాంతం క్రూడాయిల్ ధరలు 3శాతం మేర పెరిగిన విషయం విదితమే. అయితే దీనికి కొనసాగింపుగా సోమవారం కూడా చమురు ధరలు అంతర్జాతీయంగా ఒక శాతం మేర పెరుగుదలను నమోదుచేశాయి. ప్రధానంగా అమెరికా ఎకానమీ బలం పుంజుకోవడం, ఎర్ర సముద్రంలో పెరుగుతున్న దాడుల వల్ల ఉద్రిక్తతలు, రష్యాలోని ఆయిల్ రిఫైనరీలపై ఉక్రెయిన్ డ్రోన్ల దాడి వంటి అనేక కారణాలు దీనికి ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలో బ్యారెల్ క్రూడ్ చమురు రేటు 83 డాలర్ల నుంచి 84.38 డాలర్లకు పెరిగింది. ఇవి మరింతగా పెరిగే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రధానంగా ఎర్ర సముద్ర మార్గంలో హౌతీలు చేస్తున్న క్షిపణి దాడి మెర్చ్




నౌకలను వెనక్కి వెళ్లేలా చేస్తున్నాయని కొన్ని కథనాలు వెల్లడించాయి. ఇది ప్రపంచ వాణిజ్యానికి అంతరాయం కలిగిస్తోందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ కారణాలతో రానున్న కాలంలో పెట్రోల్, డీజిల్ రేట్లు పెరిగే అవకాశం ఉందని వారు హెచ్చరిస్తున్నారు. వీటికి తోడు చమురు ఉత్పత్తి సమైక్య ఒపెక్ తన చమురు మార్కెట్ వాటాను గత కొన్ని రోజులుగా కోల్పోతోంది. అంతర్జాతీయంగా చమురు ధరలను పెంచే క్రమంలో కొన్ని నెలలుగా ఉత్పత్తిని తగ్గిస్తూ ముందుకు సాగడం దీనికికారణంగా నిలుస్తోంది. అలాగే నాలుగో త్రైమాసికంలో అమెరికా ఆర్థిక వ్యవస్థ అంచనాలకు మించి పుంజుకోవడం, చైనా ఆర్థిక వ్యవస్థ తిరిగిగాడిలోకి రావడంవల్ల వినియోగం పెరగడం ధరల పెరుగుదలను ప్రేరేపిస్తోంది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 29:** గత వారం డీలా పడిన దేశీయ మార్కెట్లు, ఈ వారం బౌన్స్ బ్యాక్ అయ్యాయి. సోమవారం ట్రేడింగ్‌లో భారీ లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, బ్యాంకింగ్ కౌంటర్లలో కొనుగోళ్ల మద్దతు సూచీలకు ఊతమిచ్చింది. గత వారం తీవ్ర అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొన్న హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, రిలయన్స్ షేర్లు రాణించాయి. చివరికి సెన్సెక్స్ 1240.90 పాయింట్లు పెరిగి 71,941.57 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 385 పాయింట్లు పెరిగి 21,737.60 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకం రూపాయి విలువ రూ.83.14గా ఉంది. ఐటిసి, ఇన్ఫోసిస్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, టెక్ మహీంద్రా, టిసిఎస్ వంటి షేర్లు మినహా అన్ని షేర్లూ లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ 83.35 డాలర్ల స్థాయి వద్ద ట్రేడవుతుండగా, ఔన్సు బంగారం ధర 2027 డాలర్ల వద్ద కొనసాగుతోంది. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల విక్రయాలు, క్రూడాయిల్ ధరలు మాత్రం ఆందోళన కలిగిస్తున్నాయి. స్టాక్ మార్కెట్ సూచీలు రాణించడంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ కీలక భూమిక పోషించింది. సోమవారం ట్రేడింగ్‌లో కొనుగోళ్ల మద్దతు లభించింది. కంపెనీ షేర్లు దాదాపు 7శాతం మేర పుంజుకున్నాయి. దీంతో కంపెనీ మార్కెట్ విలువ కూడా రూ.19.56 లక్షల కోట్ల దాటింది. మార్కెట్ ముగిసే సమయానికి ఎన్‌ఎస్‌ఇలో రిలయన్స్ షేరు 4.8శాతం వాటాను పెంచుకునేందుకు ఎల్‌ఐసికి ఆర్‌బిఐ అనుమతిచ్చిందన్న వార్తలు ఇన్వెస్టర్లలో జోష్ నింపాయి. దీంతో ఇంట్రాడేలో బ్యాంకు షేర్లు రెండు శాతం మేర లాభపడ్డాయి. ఇదీ సూచీలు రాణించడానికి కారణమైంది. మార్కెట్లకు ఊతమిచ్చేలా చైనా చేపట్టిన చర్యల రణంగా చాలా వరకు ఆసియా మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. మరోవైపు ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చిన నేపథ్యంలో యుఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లు తగ్గిస్తుందన్న అంచనాలు కొనుగోళ్ల సెంటిమెంట్‌కు కారణమైంది.



# క్షీణించిన భారత్ పెట్రోలియం లాభాలు



**ముంబై, జనవరి 29:** ప్రభుత్వ రంగంలోని భారత్ పెట్రోలియం కార్పొరేషన్ మూడో త్రైమాసికంలో నికరలాభాలు తగ్గిపోయాయి. అయితే మార్కెట్ నిపుణుల అంచనాలు మాత్రం దాటేసింది. కంపెనీ నికరలాభం 60.03శాతం క్షీణించింది. 3397.27 కోట్లుగా ఉంది. మార్కెట్ నిపుణులు మాత్రం 3270న కోట్లు మాత్రమే అంచనా వేస్తే వాటిని అధిగమించి లాభాలు ఆర్జించింది. రాబడులు 11.47శాతం పెరిగి 1,15,4984.24 కోట్లుగా వెల్లడించింది. ఇతర బిజినెస్ నిపుణులు మాత్రం 1,05,220.86 కోట్లుగా అంచనావేసారు. పన్నుల చెల్లింపులకు ముందు లాభాలు 51.77శాతం పడిపోయాయి. 6226.25 కోట్లుగా ఉంది. అదే సర్వేల అంచనాలుచూస్తే 5123.23 కోట్లే ఉంది. ఇక మార్జిన్ 5.39శాతం తగ్గింది. 12.53శాతం నుంచి గణనీయంగా తగ్గింది. అదే నిపుణుల అంచనాలు మాత్రం 4.9 శాతంగా ఉన్నాయి. నికరలాభాలు 60.03శాతం క్షీణించి 33897.27 కోట్లుగా ఉన్నాయని తేలింది. మార్కెట్ అంచనాలు 3270 కోట్లే ఉన్నాయి. స్థూల రిఫైనింగ్ మార్జిన్ తొమ్మిదినెలలకు గాను బ్యారెల్‌కు 14.72 డాలర్లుగా ఉన్నాయి. ఏడాదిక్రితం ఈ మార్జిన్ బ్యారెల్‌కు 20.08 డాలర్లుగా ఉంది. ప్రత్యేక అదనపు ఎక్సైజ్ సుంకం, రోడ్డు ఇన్‌ఫ్రా సెస్ వంటి వాటి ప్రభావం ఉన్నాయి. ఇక రిఫైనరీ అమ్మకాలు 5.45శాతం పెరిగాయి. 9.86 మిలియన్ మెట్రిక్ టన్నులుగా ఉంది. మార్కెట్‌లో అమ్మకాలు కూడా త్రైమాసికం వారీగా 5.99 శాతం నుంచి 12.92 మిలియన్ మెట్రిక్ టన్నులకు పెరిగాయి. ఇక ఎగుమతుల విక్రయాలు 12.5శాతం ఉండేవి కాస్తా 0.28 మిలియన్ మెట్రిక్ టన్నులకు పడిపోయాయి. కంపెనీ షేర్లు 3.88శాతం పెరిగి 492.80 వద్ద ట్రేడ్ అయ్యాయి.

# రైట్స్ ఇష్యూతో బైజూస్ 200 మిలియన్ డాలర్ల సమీకరణ

**న్యూఢిల్లీ, జనవరి 29:** విద్యారంగానికి చెందిన స్టార్టప్ బైజూస్ ప్రస్తుత ఇన్వెస్టర్ల నుంచి 200 మిలియన్ డాలర్లను రైట్స్ ఇష్యూ ద్వారా సమీకరించేందుకు నిర్ణయించింది. నిర్వహణలో లాభదాయకత రానున్న మూడునెలల్లో సాధించి తీరుతామని సంస్థ సిఇఒ రవీంద్రన్ చెపుతున్నారు. ప్రస్తుతం సంస్థలో ఉన్న అందరు ఈక్విటీ షేర్ హోల్డర్లకు ఈ రైట్స్ ఇష్యూ చేయనున్నట్లు కంపెనీ ప్రకటించింది. తక్షణ అప్పులను క్లియర్ చేసి నిర్వహణ సామర్థ్యం మరింత పెంచుకునేందుకు ఈనిధులు వినియోగిస్తామని సిఇఒ వెల్లడించారు. యూనికార్న్‌పై బ్యాంకర్లు దివాలా చర్యలు చేపట్టిన కొద్దిరోజులకే బైజూస్ ఈ నిర్ణయం ప్రకటించింది. అంతేకాకుండా ఎలాంటి లీగల్‌కార్యాచరణ అమలయినా కూడా సంస్థ ఆర్థిక స్థిరత్వానికి ఎలాంటి సమస్య ఉండదని అన్నారు. సంస్థ చీఫ్ ఫైనాన్షియల్ అధికారి నితిన్ గోలానీ మాట్లాడుతూ తక్కువ మార్కెట్ విలువలతోనే ఈ రైట్స్ ఇష్యూ ద్వారా నిధులు సమీకరించనున్నట్లు తెలిపారు. ఇన్వెస్టర్లకు మంచి లాభదాయకంగా ఉండగలదని ఆయన అన్నారు. కంపెనీ వాటాదారులు ప్రస్తుత బిజినెస్‌ను నిశితంగా పరిశీలిస్తున్నారని, కంపెనీసంపద విలువలపై వారికి అవగాహనఉందని చెపుతున్నారు. కంపెనీ మూడు నుంచి నాలుగుబిలియన్ల విలువల మదింపు ఉన్నట్లయితే మరింతగా ఇన్వెస్టర్లు వచ్చే అవకాశం ఉంది. అంతేకాకుండా రైట్స్‌ఇష్యూకు కూడా మరింత స్పందనవస్తుందని చెపుతున్నారు. ఇటీవలే బ్లాక్‌రాక్ సంస్థ ఈ ఎడ్‌టెక్ కంపెనీ మార్కెట్ విలువలు వందకోట్లడాలర్లుగా అంచనా వేసింది. ఒకప్పుడు 22 బిలియన్ డాలర్లుగా ఉన్న కంపెనీ విలువలు ఒక్కసారిగా పడిపోయాయి. డచ్‌వెంచర్ కేపిటల్‌ప్రోసస్ బైజూస్‌విలువలను మూడు బిలియన్లకంటే ఎక్కువఉండవని అంచనా వేసింది.




## వ్యూహాత్మకంగా కొనసాగుతున్న పోర్టుఫోలియో ఇన్వెస్టర్లు

**ముంబై, జనవరి 29:** విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు క్రమంగా భారతీయ మార్కెట్లకు దూరమవుతున్నారు. మార్కెట్ల గందరగోళం కొనసాగుతున్న వేళ విదేశీ ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను విక్రయించి లాభాలను స్వీకరిస్తున్నారు. ముఖ్యంగా యుఎస్ బాండ్ ఈల్డ్ పెరగడం వల్ల జనవరి నెలలో ఇప్పటి వరకు రూ.24,700 కోట్ల విలువైన భారతీయ ఈక్విటీలను విత్‌డ్రా చేశారు. అయితే వారు ప్రస్తుతం డెట్ మార్కెట్‌పై బుల్లిష్‌గా ఉన్నారు. సమీక్షలో ఉన్న కాలంలో డెట్ మార్కెట్లో రూ.17,120 కోట్లను నింపారని డిపాజిటరీలతో డేటా వెల్లడించింది. జనవరి 25 వరకు ఉన్న డేటాప్రకారం భారతీయ ఈక్విటీలలో రూ.24,734 కోట్ల నికర పెట్టుబడి పెట్టారు. దీనికి ముందు ఎఫ్‌పిఐలు మొత్తం డిసెంబరులో రూ.66,134 కోట్లు, నవంబర్‌లో రూ.9వేల కోట్ల నికర పెట్టుబడులు పెట్టారు. విపరీతంగా పెరుగు తున్న యుఎస్ బాండ్ రాబడులు క్యాష్ మార్కెట్లో ఇటీవల అమ్మకాలను ప్రేరేపించిందని కూడా ఈ నివేదిక వెల్లడించింది. గతంలో 5శాతం నుంచి 3.8 శాతానికి పడిపోవడం వచ్చిన ర్యాలీకి తాజాగా 4.18 శాతానికి పెరిగిన రాబడులు అవరోధంగా మారింది. భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో పెట్టుబడులు పెట్టడానికి ముందు విదేశీ ఇన్వెస్టర్లు వడ్డీ రేట్ల దృష్టాంతంపై అనిశ్చితిపై క్లారిటీ కోసం వేచిచూసే ధోరణిని కొనసాగిస్తున్నారు. 2024 ప్రారంభం నుంచి ఎఫ్‌పిఐలు భారతీయ ఈక్విటీ మార్కెట్లు ఆల్‌టైమ్ హై లెవెల్స్‌ను తాకినందున లాభాలను బుక్ చేసుకుంటూ జాగ్రత్తగా ముందుకు సాగుతున్నారు. డిసెంబర్‌లో డెట్ మార్కెట్‌లో రూ.18,302 కోట్లు, నవంబర్‌లో రూ.14,860 కోట్లు, అక్టోబర్‌లో రూ.6,381 కోట్ల నికర పెట్టుబడులను ఎఫ్‌పిఐలు చేశాయని గణాంకాలు వెల్లడించాయి.



# వాణిజ్యం

## చైనా స్టాక్ మార్కెట్ నిబంధనలు మరింత కఠినం

**షాంఘై, జనవరి 29:** స్టాక్ మార్కెట్ నిబంధనలను చైనా మరింత కఠినతరం చేసింది. వరుస అమ్మకాల ఒత్తిడికి చెక్ పెట్టేందుకు సిద్ధమైంది. మూడేళ్ల క్రితం నమోదైన జీవనకాల గరిష్టాల నుంచి చైనా, హాంకాంగ్ మార్కెట్లలో ఆరు లక్షల కోట్ల డాలర్ల సంపద ఆవిరైన నేపథ్యంలో దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించింది. కొత్త నిబంధనల్లో భాగంగా షార్ట్ సెల్లింగ్‌పై 'చైనా సెక్యూరిటీస్ రెగ్యులేటరీ కమిషన్ (సిఎస్ఆర్‌సి)' పరిమితులు విధించింది. ఇవి సోమవారం నుంచే అమల్లోకి వచ్చాయి. 'రెస్ట్రిక్టెడ్ స్టాక్స్'ను అప్పుగా ఇవ్వడాన్ని పూర్తిగా నిలిపివేస్తున్నట్లు సిఎస్ఆర్‌పి ప్రకటించింది. దీనిపై మరిన్ని పరిమితులను మార్చి 18న వెల్లడిస్తామని తెలిపింది. షేర్ల ధరల్లో స్థిరత్వం కోసం పటిష్ట చర్యలు తీసుకోవాలని గతవారం ప్రీమియర్ లీ కియాంగ్ ఆదేశించిన నేపథ్యంలోనే తాజా ప్రకటన వెలువడింది. చైనా ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం తీవ్ర ఒడుదుడుకులు




ఎదుర్కొంటోంది. వృద్ధి రేటు దీర్ఘకాలం పాటు నెమ్మదించే అవకాశం ఉందన్న అంచనాలు వెలువడుతున్నాయి. గత రెండు దశాబ్దాలుగా ఆ దేశ ఆర్థిక వృద్ధిలో కీలక పాత్ర పోషించిన స్థిరాస్తి రంగంలో ఇప్పుడు తీవ్రగడ్డు పరిస్థితుల్లో ఉంది. ఇదే ఇప్పుడు అక్కడి ఆర్థిక వ్యవస్థను తీవ్రంగా కలవరపరుస్తోంది. దీంతో ఆందోళనకు గురవుతున్న స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్లు పెద్ద ఎత్తున అమ్మకాలకు దిగుతున్నారు. ఇటీవల వెలువడ్డ పలు గణాంకాలు చైనా ఆర్థిక వ్యవస్థ నెమ్మదించినట్లు సూచిస్తున్నాయి. 2023లోవృద్ధిరేటు ఐదు శాతంగా నమోదైంది. ఇతర దేశాలతో పోలిస్తే ఇదిఎక్కువే. అయితే కరోనా మహమ్మారి మునుపటితో పోలిస్తే మాత్రం బాగా నెమ్మదించింది. మరోవైపు ఆ దేశ వృద్ధిలో కీలక పాత్ర పోషించే ఎగుమతులు గత యేడాది భారీగా కుంగాయి. నిరుద్యోగం రికార్డు గరిష్టాలకు చేరింది. స్థానిక ప్రభుత్వాల అప్పులు భారీగా పెరిగాయి. ఎలక్ట్రానిక్ పరికరాల దిగుమతి బిల్లు 24.4 బిలియన్ డాలర్ల నుంచి 30.7 బిలియన్ డాలర్లకు చేరినట్లు జిటిఆర్ఐ తెలిపింది. దేశీయతయారీ కేంద్రాల్లో దిగుమతి చేసుకున్న పరికరాలను అధికంగా ఉపయోగించడమే దీనికి కారణమని పేర్కొంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.